




శ్రీ

తిలోత్తమ

అను నామాంతరముగల

సుందోపసుందులవధ.





గ్రంథకర్త.

ఆయుర్వేద భిషగ్వర పండిత.

దిగవల్లి సూర్యనారాయణ శర్మ.

ఎ. ఎ. ఎ. వి. హెచ్. ఎల్. ఎమ్. & ఎస్.

ఉగడి.

1927.

CT

శ్రీబాలాత్రిపురసుందరీ దేవ్యైనమః

శ్రీభీమేశ్వరాయనమః

శ్రీ

తిలోత్తమ

అను నామాంతరముగల

సుందోపసుందులవధ.

(అయిదంకముల నాటకము)

ఇయ్యది

భీమవరపుర వాస్తవ్యులును దర్భా జగన్నాథశాస్త్రులవారి ప్రియశిష్యులగు దిగవల్లిసూర్యనారాయణ శర్మగారిచే రచియింపఁబడి ప్రకటింపఁబడియె

"మొదటి కూర్పు 100" ప్రతులు

భీమవరం.

ధనలక్ష్మీ విలాస ము...

B

ముఖ్యమైన అచ్చుతప్పులు.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
4	2	వనాంతమంగు	వనంబునందు
6	10	నీరజగర్భుని	నీరజలోచను
31	16	పార్గ్ధించితిమిబో	ప్రార్థించితిమిపో
33	2	పజ్వరిలుచు	ప్రజ్వరిలుచు
40	3	పాకశాశన	పాకశాసన
44	16	గాచు	కాచు
50	25	మూయుచు	మూయును
56	14	యుద్యభయమునకు	యభ్యుదయమునకు
	17	ము·దిల	తుందిల
59	4	లారా	లాన
62	24	ఎవరైన పారవేసితి రాలేక మరచిపోతి రా?	ఎవరైనం బారవేసిరా లేక మఱచిపోయి రా?
83	13	జాలకనిటు	జాలకయిటు
90	21	కాంతదలంచిన	కాంత! తలంచిన
91	7	గనవేలా	కనవేలా
95	3	విభుధారులు	విబుధారులు
	7	నేలందగు	నేల? తగు
97	5	నీవెగావె	నీవె! కావె

యింకను గొ[illegible] ను సాధురేఫములకు శకటరేఫము గను శ
కటరేఫము[illegible] కొన్ని చోట్ల వ్యస్తముగా సద్ధాన స్వ
[illegible]బను [illegible] సద్ధాను స్వరముల తఱువాతి
[illegible] న మూవ[illegible]నం గలిగినది.
[illegible] త్న మగుటచే

అభిమానులు.

కూనపరాజు పెదరామరాజుగారు.	ఉండి
పెన్మెత్స బంగారురాజుగారు	,,
పెన్మెత్స నరశింహరాజుగారు.	,,
పెన్మెత్స కొండ్రాజుగారు.	,,
తోటకూర లక్ష్మీపతిరాజుగారు.	,,
పోడూరి గోపాలం పొట్టావఝలయ్యగార్లు.	,,
కలిదిండి నారాయణరాజుగారి కు॥ సుబ్బరాజుగారు.	పెదపుల్లేరు
గొట్టెముక్కల వెంకటపతిరాజుగారు.	ఉండి.
పెన్మెత్సనారాయణరాజుగారు.	,,
ముదునూరి పెద్దిరాజుగారు.	,,
ముదునూరి మహంకాళిరాజుగారు.	,,
ఇందుకూరి నారాయణరాజుగారు.	,,
గోరింట వెంకట్రాజుగారు.	,,
కొమ్మన గోవిందరాజుగారు	,,
చెన్నంశెట్టి బుల్లిమల్లయ్యగారు.	,,
ముదునూరి చినరామరాజుగారు.	ఉండి
పెన్మెత్స సోమరాజుగారు.	,,
అయినం వెంకన్నగారు.	,,
కొల్లి బాలస్వామిగారు.	,,
తమ్మినాన రామన్నగారు.	,,
నెల్లి లచ్చన్నగారు.	ఉండి శివారు నిమ్మలపేట
నిమ్మల పాపన్నగారు.	,,
కరిమెరక కృష్ణమ్మగారు.	,,
కరిమెరక చినఅప్పన్నగారు.	,,

ఈనాటకపుష్పమునకు ధనసహాయ మొనర్చిన మహాశయులు.

ప్రధాన రాజపోషకులు.

కలిదిండి తమ్మిరాజుగారి కుమాళ్లు నారాయణరాజ సోదరులు

పెదపుల్లేరు.

రాజపోషకులు.

ముగునూరి వెంకట నరసింహరాజుగారు ఉండి

పోషకులు.

ముదునూరి రామరాజుగారు తండ్రి కృష్ణంరాజుగారు ,,

ముదునూరి చిన్నలచ్చిరాజుగారి కుమాళ్లు వెంకటరాజుగారు. ,,

కలిదిండి చిన్నబంగార్రాజుగారు పెదపుల్లేరు

చినమిల్లి వెంకన్నగారు ఉండి

సహాయులు.

చెన్నంశెట్టి జగపతిరావుగారు. ఉండి

ఉద్దరాజు సూర్యనారాయణరాజుగారు. ,,

గొట్టిముక్కల చంద్రరాజుగారు. ,,

కలిదిండి సీతారామరాజుగారి కు॥ రామచంద్రరాజుగారు పెదపుల్లేరు

పోతురెడ్డి వెంకట్రామయ్యగారు. మొగలతుర్రు

మారెళ్ల సూర్యప్రకాశరావుగారు ఉండి

మారెళ్ల శేషాచలంగారి కు॥ కృష్ణమూర్తిగారు ,,

మారెళ్ల సింహాచలంగారి కు॥ కృష్ణమూర్తిగారు. ,,

మారెళ్ల ,, నాగరాజుగారు ,,

కలిదిండి బలరామరాజుగారి కు॥ సుబ్బరాజుగారు పెదపుల్లేరు

చందాదారులు

నడింపల్లి అప్పలరాజుగారు.	ఉండి
నడింపల్లి సీతారామరాజుగారు.	,,
పులవర్తి వెంకటచలంగారు.	,,
రుద్రరాజు సత్యనారాయణరాజుగారు.	,,
మంతెన జగన్నాథరాజుగారు.	,,
ముదునూరి చిట్టివెంకటరాజుగారు.	,,
ముదునూరి కృష్ణంరాజుగారు.	,,
ముదునూరి రామరాజుగారు.	,,
ముదునూరి నరసింహరాజుగా	,,
ముదునూరి శింగరాజుగారు	,,
గొట్టిముక్కల పద్మరాజుగారు.	,,
గొట్టిముక్కల వెంకటరాజుగారు.	,,
నడింపల్లి మారాజుగారి కు॥ వెంకటరాజుగారు.	,,
నడింపల్లి వెంకటరాజుగారు.	,,
కూనపరాజు భద్రిరాజుగారు.	,,
కూనపరాజు అప్పలరాజుగారు.	,,
కూనపరాజు నారాయణరాజుగారు.	,,
యిందుకూరి జోగిరాజుగారు.	,,
కందుల వీరయ్యగారు.	అర్తమూరు
కందుల నారాయణస్వామిగారు.	,,
దాసరి వెంకటరెడ్డిగారు గ్రామమునసబు.	,,
దాసరి వెంకన్నగారు.	,,
చదరబోయిన బలరామస్వామిగారు.	,,
తోటకూర రామరాజుగారు.	ఉండి.

చందాదారులు (శేషము)

కారుమూరి వెంకయ్యగారు. ఉండి

శేషాద్రి నారాయుడుగారు. ,,

కారుమూరి శేషయ్యగారు. ,,

పెంట బ్రహ్మంగారు. ,,

పెంట వీరభద్రరావుగారు. ,,

చల్లా సుబ్రహ్మణ్యంగారు. ,,

కూనపరాజు వెంకట్రాజుగారు. ,,

దీ[illegible]సరాజు కేశవరాజుగారు. ,,

గొట్టెముక్కల వెంకట్రామరాజుగారు. ,,

కొనకళ్ల క్రిష్టమ్మగారు. ,,

లంక జగ్గారావుగారు. ,,

పొత్తూరి పాపయ్యరాజుగారు. ,,

అల్లూరి నరసయ్యగారు. ,,

వేగేశ్న సూరపరాజుగారు. ,,

ఇంకను ధనసహాయమొనర్చుచున్న మహాశయులను నేను ముందు నాచే ప్రకటింపబడు "శిలావిగ్రహము" అను నవరసభరిత మగు నవలలో బ్రచురింతును.

ఇట్లు విధేయుడు,

గ్రంథకర్త.

విజ్ఞాపనము.

చదువరులారా!

నేను స్కూలుఫైనలు పరీక్షాంతమందు సెలవులలో ధుండీపురమువచ్చి స్నేహితులతోఁ గాలముఁ బుచ్చుచుండ గురుసమానులును గణితములును విష్ణుభక్తాగ్రేసరులును సుప్రసిద్ధ గాయకులునగు శ్రీమాన్ మొలుగు కృష్ణమూర్తి కవివరులు ననుఁ జేరఁ బిలచి మహాభారతమందలి సుందోపసుందోపాఖ్యానమును రూపకముగా రచియింపుమని యాజ్ఞనిచ్చుటయు నేనందులకు సంతసించి ఆ 1912 సం॥ జూలై నెలలో నీనాటకరచనకుఁ బ్రారంభించి మూడుమాసములలో ముగించితిని కాని "కవయః దరిద్రాః" అను నార్యసూక్తిననుసరించి ధనలోపముచే నచ్చొత్తింపఁ జాలనైతిని. ఈశ్వరానుగ్రహమున నేఁడు "ఉండీ పెదపుల్లేళ" మొదలగు గ్రామములలోని భాషాభిమానులు ధనసహాయము చేయుటచే దీని నచ్చొత్తించు భాగ్యము నాకు చేకూరినది. కాని యీనాటకము ముద్రించు నంతకాలము నాకుకొన్ని చిక్కులు తటస్థించుటచే సరి చూచుకొనఁ జాలకపోతిని అందుచే నచ్చుతప్పులక్కడక్కడ పడినవి కావున పండితులగువారు నన్ను మన్నించి వ్యాకరణయుక్తమగు దోషములున్నయెడల నాకుఁ దెల్పినచో ద్వితీయ ముద్రణంబున సవరణఁ జేసికొందును.

ఇట్లు
నటబుధ కవిజన విధేయుఁడు
గ్రంథకర్త.

ఈనాటకమందు వచ్చు పాత్రలు

పురుషులు.

1. సుందుఁడు. } రాక్షస సోదరులు కథానాయకులు.
2. ఉపసుందుఁడు. }
3. శుక్రాచార్యులు—రాక్షసగురువు
4. విశ్వామిత్రుఁడు—ఒకఋషి బ్రహ్మలోకమున రాక్షసప్రతినిధి
5. నీలకంఠుఁడు—విశ్వామిత్రునిబంటు.

6. దీర్ఘబాహుఁడు-క్రొత్తయముఁడు
7 కుంభోదరుఁడు-చిత్రగుప్తుని పదవి నాక్రమించిన రాక్షసుఁడు
8. శ్రీమహావిష్ణువు-వైకుంఠపురాధిపతి దేవదేవుఁడు
9, బ్రహ్మ-సత్యలోకాధీశుఁడు సృష్టికర్త.
10. మన్మథుఁడు-విష్ణుదేవుని కుమారుఁడు

11. దేవేంద్రుఁడు	అష్టదిక్పాలకులు
12. యముఁడు	
13. నిరృతి.	
14. అగ్ని	
15. కుబేరుఁడు	
16. వరుణుఁడు	
17. వాయువు	
18. ఈశానుఁడు	

19. జయంతుఁడు-దేవేంద్రుని కుమారుఁడు
20 బృహస్పతి-దేవగురువు
21. వీరఁడు-చమారివాఁడు

22. వెంకఁడు	పాములవాండ్రు
23. కోటఁడు	

24. వస్తాదు వెంకన్న-మధ్యయముఁడు

25. రామసోమయాజులు	భూలోకమందలి బ్రాహ్మణులు
26 కృష్ణావధానులు	

ఇంకను కథాసంగ్రహమునఁగొందఱు రాక్షసులు దేవతలు ఋషులు యమకింకరులు మొదలగువారు వత్తురు

స్త్రీలు.

1. తిలోత్తమ	కథానాయిక
2. రంభ	అప్సరసలు తిలోత్తమ చెలికత్తెలు
3. ఊర్వశి	
4. సరస్వతి	బ్రహ్మ భార్య.
5. పార్వతి	ఈశానుని భార్య.
6. వెంకి	పాములవాని భార్య.







తిలోత్తమ.

(నాంది.)



శా. శ్రీవాణీ గిరిజాధినాథసురసం • సేవ్య ప్రసన్నాంచునా ।
గ్యావాతీతుఁడు పవిత్రగాత్రుఁడు మహా • భాగుండు శ్రీనాథుఁడా
శ్రీవత్సాంకుఁడు విష్ణుదేవుఁడుతుల • శ్రీరాయురారోగ్యముల్
భావాతీతముగా సభాసదులకా • పాలించి కాపాడుతన్ ‖ 1

(నాంద్యంతమున సూత్రధారుండు పుష్పాంజలింజల్లి సభవంకఁజూచి యానందముతో) ఆహా ! ఏమి యీసభామనోహరము ! శ్రీమద్రమారమణ పాదారవింద ధ్యాన నిష్ఠాగరిష్ఠులగు నాచార్య శ్రేష్ఠులును, తర్క-వ్యాకరణ వేదాంతాదిశాస్త్ర పరిజ్ఞానులగు విద్వజ్జనులును, కావ్యనాటకాలంకార సాహిత్య రచనాప్రవీణులగు సత్కవి వర్యులును, సరసమ్ముల సంగీత విశారద స్వరాజతి. నారదతుంబురాది మునినాయకులగు గాయకులును, సుముఖులై పరివేష్టించియుండ నెల్లరు నీసభాసదులనే నవీననాటక ఖేలనంబున సంతోషసాగరమున ముంపగలను ! (అని తెరవంకఁజూచుచు నభినయించుచు)

ఉత్సాహవృత్తము.

సూ—రమణి ! జాగుసేయక యిటు ♦ రావదేలకో ! నటీ !

నటి—(ప్రవేశించి)

వినుమువాస్యసుధానిధి ! ననుఁ ♦ బిల్వనిటకు నేటికిన్ ॥

సూ—కమలనయన ! బుధకవిజ ♦ గాయకాన్వితంబునై

ప్రముదమొసఁగుసభను జన్మ ♦ పావనంబగున్గనన్ ॥

కావున నేనిదియేనియొక నూతన నాటకాఖేలనంబున నీసభాసదులను పరమానందకందలితహృదయారవిందులఁజేయవలయు.

నటి—చ. నరసపూరితంబులగు ♦ నాటకరాజములెన్నియేనిసు !
త్కవివరులెందరోమును ! జ ♦ గంబునుధాసమానయూక్తులన్
శ్రవణరసాయనంబుగ నొ ♦ సర్పిరి ! నూతనద్యక్ప్రబంధములే
చవిఁగలుగంగఁజేయునె ! ప్ర ♦ జావళికారయపాత్రిణనాయకా ॥

సూ—చెలీ ! ఎంత వెఱ్ఱిదానవు !

చ. ఒకటెజూచి నాటకము ♦ నుల్లసమొప్పగఁజూచువారి ! యిం
కాకపరి ఖేలనంబమర ♦ నూరకనూతననాటకంబులన్
వెకలిని నేదలంపఁగను ♦ వింతనవీనము ప్రాతగోతయున్
ప్రకటితవాక్యమున్ వినవె ♦ పంకజపత్రవిశాలలోచనా ॥ 4

నటి—దేవా ! అట్లైన నేనవీననాటకాఖేలనంబుఁగావింతురు?

(తెరలో కలకలము)

సూ—(ఆలకించుట నభినయించుచు) దేవీ ! ఆధ్వనియేమి ?

నటి—ఆర్యపుత్రా ! ఒకకులటకై యిరువురు విట్లు కలహించుచున్నారు.

సూ—సెబాస్ బాగుగ జ్ఞప్తికిఁదెచ్చితివి. తిలోత్తమయను నామాంతరముగల సుందోపసుందలననను నేఁడుప్రదర్శింపెము

నటి—నాథ [illegible] న కవిశ్వా [illegible] ? [illegible] నవరసములైనటనున్నయవి ?

సూ—చెలీ ! ఏమినీసందియము ?

సీ. సుందోపసుందులు ♦ సురలోకమునదండు

విజయమునుంకించువాని ♦ వీరరసము

దైత్యరూపముఁ గాంచి ♦ తచ్చిత్రమాలిక వాణి
యక్కజమందఁ గటో ♦ యద్భుతంబు
పాములవాండ్ర సం ♦ భాషణమాలింప
నానందమైతోచు ♦ హాస్యరసము
సురలోకమునఁ జేరి ♦ సుత్రాముని సేయ
తక్కటుల్ తెల్పుచో ♦ రౌద్రరసము
దేవవిభుండాడి ♦ దిక్పాలురను గొట్టి
పారదోలఁ జెన భీ ♦ భత్సరసము
సతిబానిసలునతా ♦ సత్యలోకముచేడి
పారపిల్లుచో నొప్పు ♦ దుఃఖరసము
తరుణి తిలోత్తమన్ ♦ దైత్యులు కామించి
కలయ యత్నింప శృం ♦ గారరసము
అతివకై పగఁబూని ♦ యసురులొండొరులతో
ననిసేయు తఱిని భ ♦ యానకంబు
సకలలోకంబులు ♦ సంక్రమించుదుఁడు కడు
సంతసమందునో ♦ శాంతరసము

తే.గీ. వఱలు సుందోపసుందుల ♦ వధయనంగ
నవరసంబుల కిరవగు ♦ నాటకంబు
వీరరచియించెఁగదశ్రీను ♦ పాకమమర
రమణి! దిగవల్లి సూర్యనా ♦ రాయణుండు॥ 6

కావున నేటిరాత్రి దీనినే ప్రయోగింతము.

నటి — చిత్తము ఇప్పుడు దాసురాలికేమియాజ్ఞ!

సూ — ప్రేయసీ ఋతురాజమగంబగు వసంతంబు నొక్కింత వర్ణించి నీగానంబుచే ఈసభాసదులను సంతోష కలితులఁ జేయుము.

నటి — (సంతోషమునటించుచు)

కర్ణాటక ప్రస్తేమా.

శ్రీశారదారాధన ♦ కేకికోకిలల్ | వనాంతమందు, గానమునన్ ♦ సర్వలోకమున్

చాతుర్యాకృతిన్ నడిచె ♦ చంచరీకముల్ | ముదంబున స్మరించుచునా ♦ మోహ
మిచ్చెదున్

భూరుహంబులన్ మతి ♦ పూలతావులన్ | చిగుర్చుచుండె నెంతో నాకిన్ ♦
జెల్వొదవగన్

మారుతంబులున్నను ♦ మందగాములై | సుఖంబుగూర్చ దంపతులకు ♦
శోభగా పెడునే॥ 6

సూ—ఆహాహా! ఏమిసీ గానమాధుర్యము!


(తెరలో)

సోదరా!

సీ॥ మునిసతి మానంబు ♦ ముచ్చిలించినపాపి
విక్కపేనల జక్కి ♦ సెక్కుకుంత
వేయికన్నులుగల ♦ వేలుపు టెకిమీడు
కొండరెక్కల ద్రుంచు ♦ కోడెకాడు
అచ్చరపాటల ♦ నాలకించుగిరాసు
పదునాల్గుజగముల ♦ ప్రభువునాడు
వెలిమేనుపై నెక్కి ♦ విహరించు పట్టెన్న
అంచులవాలుకై ♦ మించుతులువ
తే. గీ. వైజయంతిని వసించు ♦ వాలసుండు
నందనంబున విహరించు ♦ ననపుకాడు
నగుచు చీకవు నెదిరించి ♦ యాలమందు
నొంపగాదె జగములు ♦ కంపమొందు॥

సూ— అల్లదె. సుందోపసుందులు ప్రవేశించుచున్నారు. సోదరమూర్తి.

(అరియిరుపురు నిష్క్రమింతురు.)








తిలోత్తమ.

ప్రథమాంకము.



ప్రథమరంగము — అసురావతి యందలి [illegible]

[ప్ర॥ సుందోపసుందులు.]

సుందుఁడు — సోదరా!

సీ॥ మునిసంఘ మాంసంబు ◆ [illegible]
సప్త[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ విహారించుచుపలుచు! [illegible]
అందు[illegible] ◆ [illegible]

తే॥ గీ॥ [illegible] ◆ [illegible]
[illegible] విహారింప ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]॥

మంత్రియు

చ॥ అమరులఁ బారఁదోలి విబు ♦ ధాగులు సంతసమందగ నైజయం
తమునిలఁ గూలఁద్రోసి సుర ♦ తాణవనంబుఁ గలంచి కల్పకం
బున్నత ఘటంబు భూమికిన ♦ బాగ నతేహ్వఁ దెల్పి యచ్చటన్
ప్రమదముఁ దక్కఁ గొల్లగ ♦ [illegible] నుండఁ గావలెన్.

ఓక్షీ. ఇంకను నా ప్రతిజ్ఞ వినుము.

ఉ. వచ్చెద దేవలోకపుని ♦ వాసుల గుండెలు బ్రహ్మలోకమున్
జెన్నగ ముట్టడించెదను ♦ చేరఁదలిర్పఁగ ముద్గరంబునన్
వచ్చెద సర్వలోకములు ♦ దారలతో నతిస్త్రీవచ్చినన్
మెచ్చఁగ దైత్యసంఘములు ♦ నీతజగద్ఘ్నుని తూపుమావదన్.

ఉ॥ సుం— (క్రోధముతో) ఇదిగో నా ప్రతిన వినుము.

చ॥ అనలుని పట్టిమంద మల ♦ యానిలుఁ బట్టి కుబేరనుష్ట్రక
లునిఁ బడఁగొట్టి మద్భుజబ ♦ లోద్ధతి వారధినాథుఁ జుట్టి యీ
శునిఁ గని తిట్టి కొట్టి కడు ♦ ప్రసక్తిఁ గ దైత్యునిఁ గట్టి పాకశా
సనునగచా [illegible] పట్టెదడి ♦ సర్వసు [illegible] హరింపగ [illegible]॥

సుం— తమ్ముడా! శుష్కప్రియములు శూన్యహస్తములతో నేమి ప్రయోజనము! నీవు సరగఁ జని మన సేనానియగు దీర్ఘరోముని చతురంగబలంబుల నాయిత్తముఁ జేసి శీఘ్రముగా సమరావతిని ముట్టడింపుమని యాజ్ఞాపింపుము. కతిపయ దినంబులలో మనముగూడ వారినిఁ గలసికొందము.

ఉ॥ సు— (రహస్యముగా) ఆహా! ఎంతకాలమునకు దేవతలఁ బరాభవించి పగఁదీర్చుకొను భాగ్యము [illegible] చేకూరినది. (ప్రకాశముగా) మహాప్రసాదము (అని నాలుగడుగులు [illegible] యిం[illegible] పరికించి వెనుదిరిగి) సోదరా! అల్లదే [illegible] గురువులగు శుక్రాచార్యులవారిటు వచ్చుచున్నారు-

సుం— (ఆతురతతో సింహాసనము దిగ్గి యెదురుగాఁ జనుట నభినయించుచున్నాడు)

(తెరలో)

పాట.

1. హరాత్మజా [illegible]। వరాస్త్రజాత్మజా। ధరాధరాలయ శ్రీకరా
మురారి [illegible]జా। [illegible]॥ సురాసురా [illegible]॥ హ॥

2\. భుజంగరాజమో నిసర్గపితృమో స్వర్గాధిపత్యాసురాధిపా
గజాననాదులో [illegible] మయూరులో [illegible] గణా[illegible]హా॥
(అని పాడుచు ప్రకారి వాద్యంబుల ప్రవేశించుచున్నాడు)

సుం—సుకవర్యా! నమస్కారము.

ఉ॥సుం-- దేవా. దాసుడు మ్రొక్కుచున్నాడు-

శు-- విజయోస్తు. విజయోస్తు. (తనలో) వీరి ముఖశ్రీ నవలోకింప క్షాత్రదయాన్వితులై యున్నట్లు తోచుచున్నది- సుందోపసుందులు దేవేంద్రాదుల జయించి త్రిదివంబు నాక్రమింపదగు ప్రయత్నములలో నున్నారని కర్ణాకర్ణిగ వినియున్నాను.

గీ॥ [illegible] ల [illegible] ♦ [illegible]
[illegible] బల మెంత [illegible] ♦ [illegible]
[illegible] జలము [illegible] గానియు ♦ [illegible] లను
[illegible] ♦ బాలరీతి॥

కావున వీరల నిరువుర సవ్యాజ్యము [illegible] తపంబు [illegible]
బల కనిపెద. (ప్రకాశముగా) వత్సలారా! విశేషంబు లేమి?

సుం-- విశేషంబు లేమియు లవు!

ఉ॥ చండతర ప్రతాప భుజ ♦ దండుల [illegible] ఉగ్రప్రయాణ నన్
నిండిన [illegible] చంద్రికలు ♦ నిర్భర [illegible] కన్
దండిఘనున్ ప్రశంసించుని ♦ దానవ ప్రసన్నుని [illegible] నిన్
గండడంగించి స్వర్గము [illegible] ♦ [illegible] కొన [illegible] కాన్నా॥

ఉ. సుం—ఉ. గొల్లన నేడ్వ వెల్వడర ♦ కోణపు [illegible] సమి [illegible] లో
దల్లడమంద శైలపేల ♦ దంష్ట్రకరాల యాదసాంపతుల్
[illegible] జేయ రోదసము ♦ పీరికి హార మొనర్ప [illegible]
యుల్లమునంద నారితము ♦ [illegible] గుచు [illegible] ॥ 7

శుక్రా— కుమారులారా! మీ [illegible] వచ్చి [illegible] !
అహా కాకనిబో కార్ప మీ పూన్పుల నేకులు ప్రయత్నించి ఫలము నొందనున్నారి.
ఏలయన నా [illegible] రహితుండును, [illegible] లయు [illegible] ను,

దుష్టశిక్షణ శిష్టరక్షణ బద్ధ కంకణుండగు శ్రీమన్నారాయణుండు దానవులచే సం
జేని విజృంభించిన వానినేవి యోయవతారమెత్తి నిర్జించి నిక్కమలను, నిరంతరముగం
టికి ఱెప్పవలెఁగాచుచున్నాఁడు.

సుం — ఓహోహో! శ్రీమన్నారాయణుండా మమ్ము నిర్జించుట!

చ॥ ఎఱుఁగఁడో! మత్పరాక్రమము ♦ నేర్పడ మాయుపసుందకాళులం!
తెలుఁగఁడో! మాగదాహతుల ♦ నెంచగలేవా మసంబునందు మా!
యమపురి దోర్బలంబు జగ ♦ తీశ్వరులంబరి మాస్పపట్టునం!
దెలుఁగఁగఁజేతుమింక విను ♦ డీశ్వరసాక్షిగ సత్వరంబుగన్॥

శుక్రా — వత్సా! నీవెంత వెఱ్ఱివాఁడవు! ఆశ్రీమన్నారాయణుని చెయ్దములు నీవెఱుం
గక రాతులఁబల్కుచున్నాఁడవు!

సీ॥ తొలిమీనమూర్తియై ♦ జలధిసోమకుఁబట్టి!
తునిమలు జేసిన ♦ దోర్బలుండు!
కచ్ఛపాకృతిఁదాల్చి ♦ కవ్వంపుఁ గొండ వేఁ!
గలశాబ్ధిఁదరిచ్చిన ♦ ఘనబలుండు!
క్షితినుద్ధరింపంగ ♦ శ్వేతవరాహమై!
స్వర్ణాక్షుఁగూల్చిన ♦ భవ్యబలుఁడు!
స్తంభంబునన్పుట్టి ♦ స్వర్ణకశ్యపుఁబట్టి!
హరియించినుతిఁ గొన్న ♦ యధికబలుఁడు!

తే॥గీ॥ దానమడిగియు బలినిపా ♦ తాళమునను!
నణఁగఁ ద్రొక్కి వెలసినమ ♦ హాబలుండు!
వరుస ముయ్యేడుమారులు ♦ నరపతులను!
నాశనంబొనరించిన ♦ నవ్యబలుఁడు॥

ఊ- సుం- ఓహోహో! ఆశ్రీమన్నారాయణుని చెయ్దములు నే నెఱుంగనివి కావు!

సీ॥ సిగ్గి, ఎ కయులేక ♦ చెపళ్యసోమకు!
దొంగ ద్రోటునఁజంప ♦ దోర్బలంబె!

చిల్చి మందరమెత్తి ♦ క్షీరాబ్ధిమథియింపఁ!
గడఁగిన నదియొక్క ♦ ఘనబలంబె!
మేటిహేమాక్షుని ♦ ధాటినోర్వఁగలేక!
పందిరూపముఁదాల్ప ♦ నర్వబలమె!
స్తంభంబుననుద్భవించి ♦ స్వర్ణకశిపుఁ బట్టి!
హరియించెనదివాని ♦ యధికబలమె!

ఆ.వె. దానమడిగి బలిని ♦ ధరణివంచించిన!
అంతమాత్రమున మ ♦ హాబలంబె!
యిరువదియొకమారు ♦ హీనులౌ క్షత్రియుల!
నాశన మొనరింప ♦ నవ్యబలమె! 10

వెయ్యేల, చేపయో, జెల్లయో, కూర్మమో, చర్మమో, పందియో, నందియో, కుక్కయో, నక్కయో, యేదియో, రూపములందాల్చి మర్మముగా బ్రతుకవలయును గాని చతుర్దశ భువనైక కంటకుండును వాసవాది దిక్పాలక కంఠలుంఠనోద్యుక్తుండును త్రిమూర్తులకజేయుండునగు నుపసుంద మహారాజు కనులంబడడేని.

కవిరాజ:— నిలచునె! బొందినిఁ బ్రాణము వానికి ♦ నీచుఁడు తానెటు గ్రిమ్మరినన్
కలకలయాడఁగ నేర్చునె! యింకను ♦ గానలఁ గుందక యిందిరయున్!
జలజభవుండును శంకరుఁడాదిగ ♦ సర్వసుపర్వులఁ గూడినన్!
తలపడినన్ హరినియుపసుందఁడు ♦ దర్పము మీఱఁగఁ ద్రుంపఁడొకో!

శుక్రా:- వత్సా:- నీవింకను మూఢత్వమును విడువకుంటివి.

తే. గీ. అమరులే దిక్కుఁ నీవని ♦ హరినిఁగొలువ!
మర్త్యులా! వానిబారికి ♦ మసడువారు!
గడ్డిపోచలెత్తయుగయుంగ ♦ గాలివలన!
పుల్లమాకులగతియేమి! ♦ పుడమియందు!

ఆదియునుంగాక తొల్లి ప్రతాపశాలియుఁ దానశీలియునగు బలిచక్రవర్తి త్రిదివంబునాక్రమించి యమరులఁ బారఁదోలిన వారు దీనాననులై హరినాశ్రయింప నక్కమలనాభుండు అదితిగర్భంబున గుజ్జురూపున నుదయించి దినదినాభివృద్ధింగాంచి బలిచక్రవర్తి కడకే

తెంచి మూడడుగుల భూమిఁ దనకుఁ గానుకగా నిమ్మని కోరినబలివానింగని సంతసించి గురుండనగు వాదుపల్కులు విశ్వసింపక సలిలముఁగొని తెచ్చివానికి ధారవోయఁ సాగిన నేనది సహింపఁజాలక సూక్ష్మరూపంబున సలిలధారకడ్డు నిలచితిని పుట్టుబుద్ధులుగల యా పొట్టివడుగు నాగుట్టు బయల్పడఁజేయుసమకట్టి కరమునంగల కుశతో కలశద్వార మునఁబొడిచెను. అది నాకంత్రము నందగులుటచే చావుదప్పి కన్నుపోట్టపోయె న న్నటుల నీరీతి నేకాక్షినైయున్నవాఁడ కావున వెతవెడబింకముల గట్టిపెట్టి నేఁజెప్పిన చొప్పున వర్తింపుడు.

సుం:— తమ్ముఁడా! గురువాజ్ఞమీఱిన కతంబునఁగదా బలిచక్రవర్తికిఁ బాతాళలోకవాసంబు సంభవించెను! కావున నాచార్యాను మతంబవశ్యమాచరణీయము.

శు:- సుం:-(తనలో) "తంతకు తనిదురద బచ్చలికేల" (ప్రకాశముగా) చిత్తము

శుక్రా— వత్సలారా!

తే. గీ. అర్థబలమెంత తాండవం ♦ బాడుచున్న।
అంగబలమెంతగల్గిన ♦ యసురవరులు।
దైవబలమునఁగానియ ♦ దేవతలను।
సంగరంబున నిర్జింపఁ ♦ జాలరరయ॥

కావున మీరు కాననంబుల కేగియక్షమాలా సమంగూర్చి తపంబు సల్పి వాని మెప్పించి వరంబులం బడసిరండు మీకుజయమగుగాక.

సుం— తాతా! మేమీవస్త్రాలంకారములతోఁదపంబునకేగవచ్చునా!

శు— వెర్రివాండ్రా! సావధానులరై వినుడు.

సీ॥ కనకమణిప్రభా ♦ ఘనకిరీటంబుల।
విడిచి జడలఁ దాల్చి ♦ వెడలవలయు।
మాల్యాంబరంబుల ♦ ముడుపొప్ప వీడి కా।
షాయంబులనుగట్టి ♦ చనగవలయు।
అలరుచు నవరత్న ♦ హారంబుల నుడిసి।
జపమాలలను మెడఁ ♦ దాల్పవలయు

తతహంస తూలికా ♦ తల్పంబులయమాని।
పచ్చికపట్టుల ♦ బండవలయు।
తే. గీ. మహితకస్తూరి తిలకంబు ♦ మానిమీరు
భూతి రేఖల ముఖమునఁ ♦ బూయవలయు
సంతతము వాహనంబుల ♦ భ్రాంతి విడిచి
పాదచారులుగా మహిఁ ♦ జరగవలయు ॥ 18

అదియుంగాక

తే.గీ. క్రోధ మోహాది గుణములు ♦ గూడబోక్రసి
స్వస్థచిత్తంబుతో డుత ♦ సరగమీరు
దివసమండల మరవింద ♦ భవునిఁగూర్చి
తపముగావింపవలయువిం ♦ ధ్యాద్రియందు ॥

ఎల్లియేకాదశి దివసంబతి శ్రేష్ఠంబుగానొప్పుచున్నది. కావున మీరు సత్వరంబుగ వింధ్యాటవికేగి తపంబుసల్పి వారిజాసనుని మెప్పించి వరంబులంబడసిరండు

ఉ. సుం — గురువర్యా! మాతపంబునకు మెచ్చి విధాత మాయెడఁ బ్రసన్నుండైన మేము కోరవలసిన యంశము లెయ్యవి?

శుక్రా — సెబాస్! వత్సా! బహుయుక్తియుక్తముగా నడిగితివి. మీతపంబునకు మెచ్చి ధాతమీయెడఁబ్రసన్నుండయిన «నరగరుడా దిత్యనభశ్చరాసుర మరుద్గంధర్వ సిద్ధర్షి భాస్వరవిద్యాధరయక్ష కిన్నర పిశాచ క్షేతరక్షః ఫణాకర భూతగ్రహవిశ్వ సాధ్యవసురుద్రాదులచే మాయిరువురకు మరణము లేకుండునటుల వరమ్ముంబ్రసాదింపు» మనిప్రార్థింపుడు.

సుం — (సంతోషముతో) ఆహా! గురువర్యా! మాకుసెలవొసంగుడు.

ఉ. సుం — దేవా! దాసుఁడు బ్రమొక్కుచున్నాఁడు. ఇంకననుజ్ఞనొసంగుడు.

శుక్రా — కుమారులారా! జయమగుగాక! పోయిరండు.

(సుందోపసుందులు నిష్క్రమించుచున్నారు.)

శుక్రా — వీరుతపోబలంబున వాణీమనోహరుని మెప్పించి వరంబులంబడసిననిర్జరకోటికంటకులగుట నప్పుండగీకల్పించు సహితము వీరిఁ నిర్జింపఁజాలఁడు. అందువలన

మనకీర్తి దిగంత విశ్రాంతముగాఁగలదు. ఇంక నేనేగి కాల్యకృత్యములఁదీర్చి కొందును
అని నిష్క్రమించుచున్నాఁడు.

శ్రీ

తిలోత్తమ.

ప్రథమాంకము.

ద్వితీయరంగము—వింధ్యపర్వత మందలి తపోవనము

[ప్ర॥ సుందోపసుందులు.]

దండకము.

శ్రీ శారదా మంజుగానానులోలా సదాలోకపాలా సరోజాసనా పావనా విశ్వాకారా శుభాకార వేధాశతానంద ధాతా అభీష్టప్రదాతా విధాతా చతుర్వేద నిశ్వాస హేరిహేకృత్యా నిరీహా నిరాకార ఓంకారగమ్యా అనంతా మహేంద్రాది దిక్పాలకా నీకస్తోత్రా హిరణ్యోదరా అవ్యయా ఆది మధ్యాంత శూన్యాయ దిగ్దేశకాలవ్యవచ్ఛేదనయా జగన్నాథ నిన్ భక్తి స్తోత్రింబుగా వింతు మహాప్రీతముప్పుమ్ము విర్జింమజీవుల్ జడాదుల్ పడిన్ లేకయుండంగ నీ రేడులోకంబులంజేయవే మాయశంబున్ దిగంతంబుగా నేమజేవేరిడే వాంఛ నాయన్వహింబింపఁజేయంగ నుత్సాహమున్నాంచవే వేదనాదంబులంజేయు నీనాల్గువేదాముల్ స్వరంపొప్ప మాకుఁబ్రసన్నంబుగావించవే ఓపరాయంచపై నెక్కి సాక్షీపమేతుండవై వేగ మాచెంతవే నిల్చిమమ్ముంగ్రద్దుం జూచి రక్షింపవే ఈశ సర్వేశ వాణీశ సృష్టీశ మాయాశ లందీర్చి మాశప్వంబుగావి ముక్తిన్ నొసంగవ దేవా కృపాపూర్ణ భావా నమస్తే నమస్తే నమః॥

(అని పద్మాసనమునుకు నిశ్చలత్వము నటింతురు)

(అంతట హంసవాహనారూఢుండై వాణీసమేతముగ
బ్రహ్మ ప్రవేశించుచున్నాడు)

బ్రహ్మ— ప్రేయసీ! ఎవరితపోవహ్నికిం బదునాల్గు భువనంబులల్లలనాడం దాళంజాలమని దేవతలు మొఱవెట్టుచుండిరో ఎవ్వారి కర్ణరంధ్రములం గపోతంబులు సహితము నివాస యోగ్యములని తలంచెనో ఏవారి యాపాద మస్తక పర్యంతము నానా విధలతలల్లిబిల్లిగ నల్లుకొని చూపఱకు భయంబాడం గూర్చుచుండెనో యట్టి సుందోపసుందులను దానవవీరుల నల్లదె చూచితివా!

(అని చూపుచున్నాడు)

వాణి— (విలోకించి యచ్చెరువుతో) ఆహా! ధన్యోస్మి, ధన్యోస్మి, మీయపుణ్యా జనులు సుడీ!

బ్రహ్మ— సక్కముగాం బుణ్యజనులే!

వాణి— వీరెన్ని వత్సరంబులనుండి యిటులం దపం బొనరించుచుండిరో గదా!

బ్రహ్మ— దేవి నీవెంత వెఱ్ఱిదానవు! దివసమండలమునుండి వీరిటుల స్వర్గార్థతపంబు సల్పుచుండిరి.

వాణి— అదికల్ల కాకున్న నీకతిపయ దివసంబులలో వారిలపై గపోతంబులు గూండ్లు గట్టుటయు, పాములు పుట్టలు బెట్టుటయు, లతలల్లిబిల్లిగ నల్లుకొనుటయు నా!

బ్రహ్మ— వారిలతపోబలంబెఱుంగక నీవిటులం బల్కుచుంటివి. మనరాయంచ ఱెక్కలవలన జనించు గాలిచే నెట్టిమహావృక్షములైన నేలం గూలును గదా! చూడుము (అని వాహనంబును వారియందు పైపునకు నడుపును) చూచితివా! వారెంత నిశ్చలముగా నున్నవారో! వీరేకార్యమునైన నీవిధంబుననే నిర్వహింతురు.

తే॥గీ॥ పత్రములైనను మహాదుఘ ♦ క్రతువులైన|
జపములైనను భక్తితోం ♦ దపములైన|
చలనమొక్కింత లేకుండ ♦ సల్పుటయును|
దానవులుగాక యన్యుల ♦ తరముగాదు॥

మఱియు.

తే॥గీ॥ అడితప్పరు మాటల ♦ నసురవరులు!
జంకరొక్కింత రిపులసంగ ♦ సంగరమున!
దానశీలత కడు మెండు ♦ దనుజులకును!
గనము! మును బలియౌదార్య ♦ గరిమ మహిమ॥

ఇంక

గీ॥ దారుణంబుల నొనరించు ♦ తరుణమందు!
వారలను జెప్పి చెప్పంగ ♦ వలయు పరుల!
పుణ్యపాపంబు లొనరింప ♦ పాలసుండు!
లించుకంతయు వెఱువరో ♦ యిందువదన॥

వాణి—నాధా! వారల స్థితి నేను మూడఁజాలను. వైళలిబ సమాధినుండి లేపి వారు కోరిన వరంబు లొసంగి సాగనంపుడు!

బ్రహ్మ— చెలీ! ఎంతపిచ్చిదానవు! వీరలకు వరంబు లొసంగిన పదునాల్గు భువనంబులం జీకాకు పెట్టకుందురా! తుదకు మనకుం గూడ హానిరాకుండునా!

తే॥గీ॥ కుండిరక్కసు లిపుర ♦ మూర్ఖులగుదు!
పరగ స్వజయించె నాపాడు ♦ బ్రహ్మయనుచు!
బ్రువ్వఁగ పెట్టరె పదునాల్గు ♦ భువనములను!
కానిపని యిమ్మి! మనకది ♦ కవలమయున॥

అదియును గాక.

తే॥గీ॥ శంకరుఁడు మున్ను మెచ్చి భ ♦ స్మాసురునకు!
వరములొసంగియు సిలుగులం ♦ బడయలేదె!
వీరికి వరంబు లొసంగుట ♦ పెలందిమిన్న!
కొరివితో దను దలగోకి ♦ కొనుటగాదె॥

(తెఱలో పెద్దకలకలము)

వాణి— దేవా! ఏమది? (అనిర్వచనాశ్చర్యములు నటించును.)

బ్రహ్మ— (ససంభ్రమముగా నిటునటుఁజూచుచున్నాఁడు)

(తెరలో)

ఓ సత్యలోకాధీశా, ఓ స్రష్టీశా, ఈ దానవతపోబల జనిత వహ్నికి మేమింకఁ దాళఁజాలము, రక్షింపుము! రక్షింపుము! హా!

(అని హాహా కారములు వినఁబడును)

వాణి— పాపమీదీను లెవరు!

బ్రహ్మ— సుర, భూసుర, ముని, సిద్ధ, సాధ్య, విద్యాధర, గంధర్వ, యక్ష, కిన్నర, ఖేచరాది మహాజనులు. ఈ సుందోపసుందులొనర్చు తపోవహ్నికిఁ దాళఁజాలక మనల శరణుజొచ్చుచున్నారు.

(మరల తెరలో)

ఓ కమలాసనా!

కం॥ దితిసంతు తపోవహ్నికి।
నతితప్తుల మైతిమయ్య ♦ యహలు చునమురా!
ఎటునుండగలమె! యేమిది!
గతి మాకిఁక లోకపాల ♦ కావవె మమ్మున్॥

బ్రహ్మ— (తొట్రుపడుచు) తత్క్షణము తపోభంగముఁ గావింపవలయు లేకున్న లోకంబులు తల్లడిల్లు.

(అని మంత్రోదకము రక్కసులపైఁ బ్రోక్షించును)

సుందోపసుందులు— (కన్నులు విచ్చి పరమేష్ఠిం గని చేతులు జోడించి)

సుంద— సీ॥ జయ చతురానన ♦ జయ హంసవాహన
జయ భారతీనాథ ♦ శరణు శరణు।
జయ సరోజాసన ♦ జయ లోకపాలన।
జయ భక్తమందార ♦ శరణు శరణు।
జయ కృపాపరిపూర్ణ ♦ జయ సృష్టినిర్మాణ।
జయ కమండలధర ♦ శరణు శరణు।
జయ నిగమాధీశ ♦ జయ సత్యలోకేశ।
జయ రజోగుణధామ ♦ శరణు శరణు।

గీ॥ జయనిరీహ నిరాకార ♦ శరణు శరణు।
జయశతానందశాశ్వత ♦ శరణుశరణు।
జయసనాతన అవ్యయ ♦ శరణుశరణు।
జయసనత్కుమారజనక ♦ శరణుశరణు॥

(అని ప్రణమిల్లుచున్నాఁడు)

ఉ॥ సుం— (ముకుళితహస్తుఁడై వాణి నుద్దేశించి)

తే॥గీ॥ అమ్మ పద్మసంభవుముద్దు ♦ గుమ్మ శరణు।
తల్లి కవిజనకల్పక ♦ వల్లి శరణు।
మాత సద్భక్త జనపారి ♦ జాతశరణు
వాణి యలివేణి వినుత గీ ♦ ర్వాణి శరణు॥

(అని మొక్కుచున్నాఁడు)

బ్రహ్మ— (ప్రసన్నవదనుఁడై) వత్సలారా!

మత్తకోకిల

ఏల చెందగ నీప్రయాసము ♦ నిచ్చెదన్వరము మెచ్చితిన్।
కాలయాపనఁ జేయ నేటికిఁ ♦ గామ్యముల్ వేఁడఁదల్పుడీ।

సుం— (లేచి) మూలకారణ సర్వపాపవి ♦ మోచనా జగదీశ్వరా।
కాళిజీవుల చేనవధ్యత ♦ నందమమ్ములఁ గావవే॥

ఉ॥ సు— (లేచి) సామగానవిలోలధీవర ♦ సంతసంబున మమ్ములన్।
కామరూపులఁ గామగాములఁ ♦ గా వరోదర చేయవే॥

బ్రహ్మ— కామరూపము నిచ్చితిన్మిముఁ ♦ గామగాములఁ జేసితిన్।
భూమినన్యులచేనవధ్యతఁ ♦ బొందుఁడీ సుఖమందుఁడీ॥

(అని బ్రహ్మ యదృశ్యుఁడగును)

సుం— (వాణి నుద్దేశించి) తల్లీ కవిజన కల్పకవల్లీ. నీవుగూడ మాకొక వరంబు దయసేయవే!

వాణీ— మీయభీష్ట మెయ్యది?

సుంద — అమ్మా మాకు సకల మాయా విశ్వాంబునమరత్వంబుఁ బ్రసాదింపుము.

వాణి — కుమారులారా! మీకు సకలమాయా విశ్వాంబు సిద్ధించుగాక.

(అనియంతర్ధానమగును)

సుం — (సంతోషముతో) తమ్ముఁడా:

సీ॥ సుమనిచేఁగదమన • కోరిక లీడేరఁ
దప మొనర్చఁగ భక్తి • తగ లభించె
భక్తిచేఁగద పద్మ • భవునివాణీసమే
తంబుగ దర్శింపఁ • దగలభించె
దర్శనంబునఁగదా • తమ్మిచూలియు వాణి
దయనిచ్చు వరములు • తగలభించె
వరమహిమను గదా • సురకంటకు లటంచఁ
దనరు సద్యశము స • త్వరలభించె

తే॥గీ॥ నిన్నిలభియింపహేతువై • యొసఁగుగురుఁడు।
శుక్రునకు మ్రొక్కి వేవేగ • శుభదినమున।
నానరఁజేయంగవలయు మ • హోత్సవంబు।
ముదము మీఱ జనకాళికా • ముదియవంగ॥

కావున మనమను రాపతికింజని సరగనమ్మహోత్సవంబు నెఱపి జగద్విజయముఁ గావిం పఁదలయు. పోదమా రమ్ము.

(అనినిష్క్రమించుచున్నారు)

శ్రీ

తిలోత్తమ.

ప్రథమాంకము.

తృతీయరంగము—అసురావతియందలి వీధి.

[డప్పువాయించుచు చమూరివాఁడు ప్రవేశించుచున్నాఁడు]

పాట

1 దూరముగ నుండండి । దొడ్డబాపనోరు।
పేరిగాడికొడుకు । వీరణ్ణి నేనండి ॥దూ॥

2 మాలోణ్ణి తాకితె । మైలమడిపోతారు।
గోల గోలసేత్తారు । కొట్టుకొట్టుమంతారు ॥దూ॥

3 దుమ్మెత్తిపోతారు । దుంపతెగ అంతారు।
అమ్మసత్తెవాగ । అది రదిరి మర్యాద ॥దూ॥

4 తప్పుతాగవంతారు । తంటాలుపెడ్తారు।
గొప్పదొరలుమీరు । చెప్పుతినమంతారు ॥దూ॥

(అనిపాడుచుగంతులువేయుచుండును)

(తెరలో)

అరె వీరా ఏమిటిరా దండోరా?

వీర— ఈ యేల చందయ్యభాగోతు అక్కలముద్దుచ్చుము సేత్తారంట బాపనోళ్లు, రసోళ్లు, కోమటోళ్లు, మాదోర్లిళ్లు, అంతారావాలంటోహోయ్.

(అనిడప్పువాయించుచు నిష్క్రమించును)

శ్రీ

తిలోత్తమ.

ప్రథమాంకము.

చతుర్థరంగము.

[మోటారుదిగి పాడుచు పాములవాఁడు ప్రవేశించుచున్నాఁడు]

పాట

1 అడ్డరూపాయిడబ్బులకు మోటారుకారా।
నీ। వగ్గినాగొచ్చినావె మోటార్కారా।
2 గణపారంరోడ్డుమీద మోటార్కారా।
నీవు । గంటసేపాగినావె మోటార్కారా।
3 సరిపల్లెగ్రామాన మోటార్కారా।
నీవు । సాగిసాగి నడిసినావె మోటార్కారా।
4 ఆరేటిపాటిమీద మోటార్కారా।
నీ । వాగివిగులూదినావె మోటార్కారా।
5 కోలమూరుకాల్లోను మోటార్కారా।
పెద్ద । కూతకూసిసాగినావె మోటార్కారా।
6 పాములపర్రి పొలము వద్ద మోటార్కారా।
నీవు । పావుగంటనిలసినావె మోటార్కారా।
7 ఉండిసత్రిముకాడ మోటార్కారా।
నీవు । ఒక్కగంటకున్కినావె మోటార్కారా।
8 కుక్కయుద్రకుర్రదాన్ని మోటార్కారా।
నీవు । కూపదీసివెళ్లావె మోటార్కారా।

ఆహా! ఏమియా చిన్నదాని సోకు.

కం॥ కన్నులు పెడిసమీలే!
సన్నుబిగువలు పంగి కొంప • సరియా లెమాహా!
వున్నమనసుండించదే యా!
కన్నె విటుండన్న నెట్టి • ఘనవృద్ధుండో॥

దాన్ని సూసినదిమొదలు నామనసు మనసులోలేదు ఆభోగసు కత్తినాలాటివా ములోడ్కిలబెత్తుంది! మాయదేముడునన్నొక్క సొపనోణ్ణి సెయ్యరాదూ (అటునిటుజూచి) అయిగో! గమల్లసెల్లమ్మ కల్లుపాకలు (అటునిటుజూచి) ఏమానూడ్డం లేదు గందా! ఏమనుకుంతాసాం

బిలహరిరాగం ఆదితాళం

ఎవరునిందించిన నేమి! మనల | నెవరుగుదించిన నేమి!
కలివులనెడబాపి గాచేర | బ్రోచేర మనగౌడసెల్లమ్మ
మనల నేలుచునుండ! ఎవ॥

ఉన్నోలు సుండిన నేమి! మంచియుద్యోగముండిన నేమి!
కల్లుబాపనిజన్మ | కొటిక! కూటికా! మదిరాదిదేవత
మనల నేలుచునుండ ॥ఎవరు॥

స్థలములు పొలముల వేల | హర్మ్య! తలములు భవనము లేల!
బుద్ధిదావనిజన్మ | ఖ్యాతిక | గోతిక | ఘనమైన సారాయి!
కనుల కగపడుచుండ ॥ఎవరు॥

(కల్లుపాకలకడకేగి గంతులువైచుచు)

పాట

మదరంబుగొనిరాగదే! సెల్లమ్మా! మదిరంబుగొనిరాగదే!
మదిరంబుగొనితెచ్చి! మమతదీరగనిచ్చి | మమ్మేలుమో
త్తల్లీ! మాపాలిసెల్లమ్మ ॥మది॥

పోటారు దిగినేను। మొగముదిరిగివస్తి। మదముమీ
రగనాకు మంత్రపో। లాటైపో ॥మది॥
ఆయిప్పు సుంతయులేదు। అమ్మ సైకమె దస్తి। అనుమాన
మందక యతశీఘ్రముగినిపు ॥మది॥

(కల్లుపాకలో దూరి కడుపునిండగ కల్లుదాగి త్రేన్పుచు బయటకువచ్చి)

(ఈటి కిలుస్తైచుచు)


పాట

తాగమోకంతారు కల్లునీళ్లు ।దాని। బాగోగు లెఱుగరు
బాపనోళ్లు ।పైగ। ఛీఛీఛీయంతారు బోడిగుళ్లు
కడుపునిండగ దాగి కల్లునీళ్లు ।సాని। గడపను విడుతురు
కాలిజోళ్లు ।చేతి। సొమ్మంతబోగొట్టి మిండగాళ్లు।
కాని। డబ్బుకుజేయింత్రు బోడిగుళ్లు ॥తాగ॥
భూములమ్మియు త్రావి కల్లునీళ్లు। బెదరి। పోలీసు
వారికి సేటకోళ్లు। బెట్టి। సొమ్మంత పోగొట్టి
జూదగాళ్లు' ఒక్కదమ్మిడీకి జేయింత్రుబోడిగుళ్లు ॥తాగ॥

(ఇటునటుజూచి) ఏరోవస్తుండారు (లేడిజూచి) హాయ్ హాయ్! యెంకిపిల్ల పెంకేరుకుంటూ యీదారినొస్తుండాది. (గంతులువేయుచు)

పాట

ఓలో యెంకిపిల్ల। ఒయ్యారమునకల్ల।
1 కంచికేగినేనునీకు। కామాక్షి చీరదెస్తి।
పంచబాణుడేపసాగ। బాధకింక నోర్వజాల ॥ఓ॥
2 మదరాసునుంచినీకు। మంచి ముత్తెంసరులు దెస్తి।
మదనుడు దరియేయసాగ। మామకార్తి డింపరావె ॥ఓ॥



3 పట్టుబట్టినేల మెల్లి। పట్టుసీరఁగట్టి వస్తి।

గట్టిగానుకౌఁగిలించి। కాముబాధఁదీర్పరాయె ॥ఓ॥

4 కాకినాడనుంచినీకు। కాసుపేర్లు తెచ్చినాను।

కాకినన్నెలొల్లు కట్టి। ఘల్లుఘల్లుమంటరాయె ॥ఓ॥

వెంకి— (ప్రవేశించి చంకనున్నతట్ట నేలపైఁబెట్టి)

పాట

పసుసుపనినిన్ను। నెఱనమ్మినేనుంటె।

పరదేశమునకేగ దగునె। ఓమగఁడా। పరదేశమునకేగదగునె॥

వెంకడు— పసిని పగిదినన్ను। నిరసింపనేలవే।

కరుణించి నను బ్రోవఁగదవె। ఓ వెంకీ। కరుణించినను బ్రోవఁగదవె॥

(అనికౌఁగిలించుకొనఁబోవును)

వెంకి— (తప్పించుకొని)

ఒరులకు సరికొట్టు। బరువైతి నేనీకు

సరసంబు లిఁక చాలుపోరా। ఓమగఁడా। సరసంబులిఁకచాలుపోరా॥

(అని గెంటి వెళ్ళఁబోవును.)

వెంకడు— సరసిజముఖి యిట్టు। పరితాపమొందింప

మరుబారికిఁక తాళగలనా। ఓ వెంకీ। మరుబారికిఁక తాళగలనా॥

(అని కౌఁగిలింపఁబోవును.)

వెంకి— (తప్పించుకొని పోఁగమకించును)

పాట

వెంక—

"ఓలో వెంకి పిల్ల। ఒయ్యారమున కెల్ల।"

(అనునదిపాడుచు వెంబడించును)

(వెంకి — నవ్వుచు నిలచి) ఎకిమీదా ఏయిసీరలు రైకలు ఏయిసుత్తెపుసత్తులు ఏయికాసులు.

(అనిభుజముమీదచేయివైచును)

వెంక — (పట్టరానిసంతోషముతో) అహ్హాహ్హా! నిసంగా నీవ్వుసంతసిస్తే నా పంచప్రానాలు సల్లంగనుండాయి అయితే యెంకిపిల్లా నీవుపుట్టింటికెంద కొచ్చా.

వెంకి — నీవులేని సంసారము సంద్రుడు లేనిరాత్రిగామా; సాకమాపుకోలేక మాయమ్మింటికొచ్చా!

వెంక — ఇక్కడేరినీయుంటుకో లేసుంగదా!

వెంకి — ఛీఛీ ఏమినీసందేగం! మావూల్లోపత్తింత్తంటే నన్నేసెప్తారు. ఆనాటి పాడుగోనంమాయింటానొంటా లేదు.

వెంక — (నవ్వుచు) ఓలబ్బా' అదిగాదె ఆనోడు రాములోరుచీతమ్మనుపక్కిచ్చిం చలే! వూరికె అడిగాను కోపంసెయ్యకు రాపోదాము (అని యిద్దరునిష్క్రమింతురు)

వెంక — (మరలప్రవేశించి) మాపెద్దభావదే సాలంబట బోయిసచ్చాడంట! ఈ యోలమాసక మ్మెట్టాలంట మాసెల్లైసూర్గ్రట్టమ్మండాది (అనియిట్టునటుజూచి) అద్గో మాభావగామోసు నోస్తుండాడు మాసెల్లెయీమాటయింటే యేడుకొండలమీద యెంక లేసంతవుతాది.

(ప్ర॥ కోటడు)

పాట

1 నేనొచ్చెతోట్లోవలోన నిచ్చెనున్నదీ|
ఆనిచ్చెనమీద నున్ననంజ గచ్చుసూశావా|
దానిగచ్చునూశావా॥

2 మీనాచ్చికోవ్వమీద కుచ్చెయున్నది|
ఆకుచ్చున నున్న కోడియీక మచ్చుసూశావా|
దానిమచ్చునూశావా| దానిగచ్చునూశావా॥

3 ఏనాచ్చిచెంపమీద ముద్దియున్నది!
అమచ్చను జేరి పెట్టియున్న బొమ్మసూశావా!
దానిబొమ్మసూశావా దానిమచ్చసూశావా!

4 రానిచ్చిపంజనాను కిచ్చియన్నది!
ఆపిచ్చను తప్పతాగినాడు హెచ్చసూశావా!
వానిహెచ్చుసూశావా! దానిబొమ్మసూశావా!
దానిమచ్చ సూశావా దానిగచ్చుసూశావా!

(సారాయిత్రేనుపులు తెచ్చుకొని కన్నులు మూయునట్లభినయించుచు) ఆహాఏమి! ఈసారాయికైపు! తాగినాయీనాటసారాతాగాల మొక్కినాగమల్లఅక్కమ్మకు మొక్కాల (గంతులువైచుచుచిటికలువైచుచు)

పాట

ఏమండోయీసార! ఎంతకైపుగున్నాది ||ఏ||

1 భూమినేలేవారు! ముంచినేలేవారు!
కామించిరితాగేటి! ఘనమైనయీసార ||ఏమం||

2 నీమంబులోమీరు! సోముండున్నందాక!
ఝూమకొక్కడామైన! సర్దాగతాగవలె ||ఏమం||

3 పొద్దుపుచ్చకమీరు! బుద్ధితక్కువవారి!
సుద్దులనమ్మొకి! గోడించితాగండి ||ఏమం||

4 ఇల్లాలివంచించి! పిల్లాలమాపించి
పెల్లాగధనమిచ్చి! కొల్లాగదాగండి ||ఏమం||

వెంక—(సంతోషముతో) అరే! భాయి! ఎన్నాళ్లకుగాబడ్డావురా! (అనికౌగిలించుకొని) ఆదినంమాతో దొబ్బులాడిపోయిన తరోత నాకునిన్ను సూడాలని కుతలం మావుండాది అయిన సమయం సిక్కలేదురా!

కోట— బావా! వుల్లో యిసేసాలు సెప్పవూ!

వెంక — మరంతే, నీపిల్లం తనబత్తమాసకి మిర్యాలని యీవేల నన్ను బజారుకో [illegible]

కోటను — (ఏడ్చుచు) బత్తే పోడమే. అయ్యో! అయ్యో! (కన్నులనీరు తుడుచుకొని చీదుచు) పాపమన్నాళ్లిందిరా.

వెంక — సుమారు మూడుమాసాలు దాట్నాది.

కోట — [illegible])

పాట

బోటీ! నాబోటి! టాటోటుమాట పాటిసేసి!

లాటుకల్తి నిన్నుయీడి ॥బోటీ॥

1. ఝూటమాట నమ్మికాని ! మాటలాడి నిన్ను నేను
సాటివారిలోన నవ్వ ! బాటుసేసి పోతినయ్యో ॥బో॥

2. పావనాసు డీగ్గెనెంచి ! సానవాను యిన్నదాది!
లోన దుక్కమాపలేక ! గానవస్తి పాపమయ్యో ॥బో॥

3. కన్నవారలింట నేడు ! వన్నెవాసియుండనోపు !
నన్నుమిన్న మోముసెట్టు ! కన్నులారగాంచవానా ॥బో॥

4. ముట్టుమూడు రోజులంట ! నెన్నైలేకయుంటి నేసి !
పుట్టినింటికైనబోక ! గుట్టుమీరనుండునయ్యో ॥బో॥

ఓరబ్బో ! నాకు మొన్నచాయంకాలము సూశాయగా తెలిసి సాలాదుక్కించానురా! అబ్బా! (అని కన్నులనీరు తుడుచుకొని చీదుచు) ఇపుడు నేనామెను పరామర్శించబోతుండాను. పాపం ! ఇంత సిన్నతన్నంలో బత్తపోటం సాలాకట్టమే! ఈచమయాన్కి నేనొద్దలేకపోటంసే సాలావాదూలుతుండాది గామోసు. పోతాను (అని నడచుచున్నాడు).

వెంక — (ఆపి) ఇన్నాళ్లు దెపాలమ్మట బోతివిగందా ! ఏమేంయి నేర్నావు !

కోట — (ఓరబ్బో! కలగో కలగ ! సెప్పతాను.

సీ॥ నగపోతి బేతాళ • భైరవ బూతప్పి
చాచ మహాకాళి • సారణంబు
సాంబోతిబాలికా • చండికా మాతాంగి
నాలిపి కూష్మాండ • సైందవంబు
సాకిని డాకిని • సాగ్దైమనోరద
పుష్కరారాచ్చస • బుగ్రగ్రహంబు
కర్ణాకిని ఝురీ • కరుణాతికమ్మను
మోహిని వాహిని • మోచ్ఛదంబు

తే॥గీ. మొదలుగాఁగల మంత్రాలు • ముదముమీర
నేర్చియుండాడ నింపుగా • నిత్రమున్న
దేసదేశాలు తిర్గినే • తెగువదోప
విమలకీర్తిన సద్భావ • పెద్దబావ॥

వెంక — ఓరబ్బా! ఈమంత్రాలేడ చిద్దినాండంచినావురా!

కోట — కొండరంటి! సెప్తాయిను.

సీ॥ కొండేడూనల్లూస్వా • కోటప్ప కొండ
సింగిడీమూడేవ • సిద్ధపల్లి
సెంటోమ వేదూరు • సీమకుత్తిగుంట
తిర్పతికోరాంకొండ • తిన్నలూరు
పాలకొండ బెజవాడి • గోల్కొండ పెన్గొండ
నాగలాపురంతూర్పు నల్లగొండ
నారాయణపురి • నాపట్టితన్నులి
బసవాడియారప్ప • పడుగుబయిల

తే॥ గీ॥ కొండలాడిగతిరిగినే • కోర్కెమీర
క్రియలుబదని కలనుకేర్చి • కీర్తిదోప
చిద్దినాండటి మంత్రాలు • సెల్వుమీర
విమలవిత్తన సద్భావ • పెద్దబావ॥

అరే ఇంక అనేక వృచ్చాలు నేరిశానురా యిను పురుసవృచ్చ, కల్పవృచ్చ, మూగవృచ్చ, వృచ్చ వృచ్చ, లతావృచ్చ, తుణవృచ్చ చర్మవృచ్చ, సరోతవృచ్చ, భూవృచ్చ, జలవృచ్చ, భూతవృచ్చ, రాచ్చసవృచ్చ, యచ్చవృచ్చ, సత్తివృచ్చ, సాద్దెవృచ్చ, సరభవృచ్చ యింకా కలగోలగ.

వెంక — ఒరే ఎన్ని నేరిసియుండావురా! ఇంక యేయే యిద్దెలు నేరిశావురా!

కోట — ఇందిసాల, మంహేంద్రసాల, గసకన్నం, గోకన్నం, టక్కుటామ్రు జలస్తోంబన యగ్గిస్తోంబన, వాయుస్తోంబన, భూస్తోంబన, ఆకాసస్తోంబన, వాక్కట్టు, కన్కట్టు, కల్కట్టు, భూతకట్టు, రాచ్చసకట్టు, సత్తికట్టు' అస్టదిగ్బంధన్ కర్లాఘువ పాద్లాఘువ, యింకాకలగోకలగ

వెంక — అబ్బో ఎంత గండుమానిసవిరా! ఇంక యేయే దేసాలు సూశావురా!

కోట — మాళ్వదేసం, సుంజయదెసం, మగ్గదేశం, నేపాలదేశం, భూపాలదేశం. సాలదేశం, కలదేశం, పాండ్యదేశం, సూరసేనదేశం, మచ్చదేశం, యాంగవంగకళింగ బర్బర లాటమ రాటపులియాల సేదిదెశాలు యింకాకలగోకలగ.

(తెరలో)

ఎవరురా అక్కడ

కోట — (చూచుటనభినయించుచు) ఒరబ్బో రక్కసులురా (అని గడగడవడంకుచున్నాడు.

వెంక — (ధైర్యముతోడను భయముతోడను) మంత్రాలు నేరిశినోడవునివుండ అకనిస్తారురా!

(ధ్వని)

(అప్పుడు పక్కతాళాలు ను ఖడ్గాల హస్తులునగు రక్కసులిరువురు ప్రవేశించుచున్నారు)

వారలువాంతులి— (గడగడవడకుచున్నారు)

వెంక! రా! ఆరేమీ కేవరురా!

వెం— (వడకుచు) పా— ము— లో— క్లి— ము— బ— ట— య్యా

(అనిసాగిలబడుచున్నాడు)

రం—ర—ఆ రేఖయుతులేను స్థైర్యముగానుండుటకు మీచే మాచక్రవర్తి లోకకార్యము గలదు. అనితకాలంబు నెలసేర్చినలయు శేసన్న మీశిరంబులను మాకరంబుల జొంపులాడెదము జాగ్రత్త.

వెం—కో— బా—బూ—మీ—సి—త్త—ము (అని వడకుచున్నారు)

మొ—ర— లంజలకొడకా మాచిత్తమా (అని వెంకటడిని పిక్కమీద తన్నుచున్నాడు)

రం॥ర— ముండకొడకా క్రొవ్వితివా (అనిడొక్కమీదతన్నుచున్నాడు).

వెం—ఏడ్చుచు (తనలో)

పాట

అయ్యయ్యోయిదియేమి? । యాగడమయ్యయ్యో।

1 రక్కసినాకొడుకు నన్ను। పిక్కమీద తన్నినాడు।
దిక్కునీవె నన్ను। గావ। మొక్కుచుంటి కక్కులమ్మ ॥అ॥

కోట— ఏడ్చుచు (తనలో)

2 కుక్కమూతిసంజ కొడుకు। డొక్కమీద తన్నినాడు।
దిక్కునీవె నన్ను గావ। మొక్కుచుంటి కక్కులమ్మ ॥అ॥

వెంక— (ప్రకాశముగా) మీరుసెప్పినట్టుసేత్తాము బాబయ్య

కోట— మీదాసులము తండ్రుల్లాలా

మొ॥ర— అటులయిన మారాజుగారి యాజ్ఞవినుడు.

తే॥గీ॥ సురలక్షై దాడవెడలన ♦ సురబలంబు।
వేచియున్నదికావున ♦ వేగమీరు
కూర్రసత్వంబులను ♦ బెట్టికుతుకమునను
గరళమును పంపియంపుడు ♦ కాన్కగాగ॥

ఇందుకువిరుద్ధముగా సంచరింతురేని

తే॥గీ॥ ముందుమీగండపెండెరవద ♦ ముట్టడించి।
పలువిధంబుల హింసించి ♦ ప్రీమద మెసగ।

విందుగా విందుమిమ్ము నాకంద మొంద

కాపులను ప్రజలను కాబులు గ్రొద్దిలను||

కాపురమును సత్వరమేగగ శిబిరము నేకరించి యుంద్రు.

వెంక: — సిత్తము పోలయ్యా! మాకిక్కడ యుండ పడికపోయె గొరల ముఖిగ్గము గానున్నారు. త
ప్పనమ సురోవతికింపు లేము ఇంక మాకు సెలవు (అని నమస్కరించుచున్నారు)

రక్కసులు:— పోండు (అని నిష్క్రమించుచున్నారు)

వెంక — హమ్మ ఇప్పటికి ఘుంపం గడిచె పిండము బయలుబడ్డాదిరా ఇంతద్దన్నుకేను
గుండెలు నొక్కిపట్టుకొని యున్నాడరా ఇంక పోదాము పదు.

కో— అరే! నీకోలె నానుపిరికి పందను గాను రాభాయి నాను పోటు మానిసిని.

వెంక — అందుసేతనే రాచ్చసవచ్చ కడుపులోన దుగంటి తన్నులు తన్నావు నను
పోదాము.

(ఇరువురు సలసిగంతులు వైచుచు)

పాట

పదలేమిరా రక్కసుల బాధ! అయ్యో! పదలేమిరా రక్కసుల బాధ
అబ్బా పదలేమిరా రక్కసుల బాధ! మాస్వాతంత్ర్య ముక్తికి వారు
నంటుత లెక్కించు ||పదలేమిరా||

1 పాపాత్ములెప్పుడు! పాదంబులొత్తిన! పచ్చగడ్డియు మొల్వదంట
వారి! ముఖము జూడ దోసమంట! వారికగులబడిన గొప్పతంట
పాపాలతో వారు మమ్ము పోకిరంట ||పద||

2 కష్టబడ్డ స్త్రీలను కరుణ సుంతయు లేక! కావరంబున బట్టుతారు
వారు పట్టి మానంబెర్పుతారు! వారి! కష్టముల్ చెప్పిన నవ్వుతారు
తల్లిసిగ తరగ దాక్షిణ్య మెఱుగరు ||పదలేమిరా||

3 పదునాల్గు లోకాలు! పాలించె ప్రభువుల! ఖండనంబున కూల్చరంట
వారి దుండగములు మెచ్చలంట! వారి సేన కూము యాల్యలంట
ముండలా గొప్పలెక్కు సుండిపోయినా బాబు! ||పదలేమిరా||

4 బల్లాపడక్కేసెల। ఎట్టి గిర్ణముపండి। వారితో సికమియ్యాలంట।
యియ్యకున్న గండపంతురంట। ముందుమమ్ము ముట్టడింతురంట।
దుర్మార్గులౌ వారి। దుంపతెగిపోను ॥పదలేమి॥

5 మాడిమాపులబట్టి। వాడికత్తులబూని। జాలిలేకనుకోసుతారు।
కోసిపొట్టనిండ మెక్కుతారు। వారు మెక్కితప్పతాగుత్తారు।
క్రూరాత్ములౌ వారి। కొంపకూలిపోను ॥పదలేమి॥


6 శిష్టులమాపించి। దుష్టులపోషించి। లోకమంతయు జెరచినారు।
వారులోభులమను జేసినారు। వారుధర్మముదిగదోసినారు।
హీనులౌ వారల ఇల్లుకాలిపోను ॥పదలేమి॥

గద్య

శ్రీభీమేశ్వర వరప్రసాదలబ్ధ కవితావిచిత్ర దిగవల్లివంశపయః
పారావార రాకాసుధాకర కౌండిన్యసగోత్ర పవిత్ర
చతుర్విధకవితా ధురంధర రాజనామాత్యపౌత్ర శి
వరామమంత్రిపుత్ర సహజ పాండిత్య సూర్య
నారాయణ నామధేయ ప్రణీతంబగు శ్రీ
తిలోత్తమ యను నాటకపుష్పంబున
ప్రహసనాంక దశము
సంపూర్ణము









శ్రీ

తిలోత్తమ.

ద్వితీయాంకము.

ప్రథమరంగము.

అమరావతియందలి కొల్వుకూటము.

ప్రవేశము.

బృహస్పతి, దేవేంద్రుడు, జయంతుడు.

దేవేం:దుం — (విచారముతో) గురువర్యా!

సీ॥ సురకంటకులుగాఁగ ♦ సుందోపసుందుల
సృష్టియింపనేలనా ♦ సృష్టికర్త
సృజియించెబో ♦ భక్తిస్రష్టకాపనగనేర్చు
తపమొనర్పగనేల ♦ దనుజులకట!
తపమొనరించెబో ♦ ధ్వంసంబుగావింప!
ప్రార్థింపనేలనా ♦ పద్మభవుని!
ప్రార్థించితిమిబో! సు ♦ రారులదయఁజూచి!
వరములీయఁగనేల ♦ వనజభవుఁడు!

తే॥ గీ॥ సర్వులంబులు దెలకెను ♦ వారలింక!
క్షయులసిన పనులెల్లఁ ♦ జేయఁ గోరి!
అకట! యీ వేళంగు విడంచి ♦ యసురపతుల!
పాలమూరిన మనమింక ♦ బ్రతుకఁగలమె!

బృహ— పాకశాసనా! క్రొత్తగాఁ దలపోయుచుంటివా!

తే॥ గీ॥ అసుర నాశకుని స్మరియించి ♦ యప్పుడపుడు
వరబలంబున వానిని ♦ నఱలఁ జేసి
విబుధలోకంబుపై దాడి ♦ వెడలఁ జేయు
నాదినుండియు నిదె రీతి ♦ యన్ని వుఁడు॥

ఇంద్రు— ఇంకఁ గర్తవ్యమేమి?

బృహ— మేరుభూధర గహ్వరంబులో మానససరోవర తీరంబులో నివాసయోగ్యంబులుగా నాశ్రయించుకొనుటయే యావశ్యకర్తవ్యము.

జయం— దేవా! ఆ మొండిరక్కసులు మనపై దండు విడియుదురా?

బృహ— అందుకు సందేహమా. వారు తపమునరించినదెందులకు?

జయం— వారు మర్త్యులుగదా. అమరుల జయింపఁగలరా?

బృహ— వారికి లభించిన దైవబలమే జయింపఁగలదు.

జయం— వారలకంత నెప్పటికు.

బృహ— శివుఁడో కేశవుఁడో తెలచుకపుడు.

(లోపలో పెద్దకలకలము)

ఇంద్రు— ఆచార్యా! ఆధ్వనియేమి?

బృహ— (నిర్వోదించబడుచున్నాఁడు)

జయం— (నాలుగడుగులు వైచి యిటునటుఁ జూచి భయవిహ్వలుఁడై) జనకా! వసువొకఁడు సుఁపల్లద రక్తసిక్త వస్త్రధారుఁడై యిటువచ్చుచున్నాఁడు.

ఇంద్రు— (ఆతురతతో) ఏడీ! ఏడీ!

(అప్పుడు రాజాచు యముఁడు ప్రవేశించుచున్నాఁడు)

యము — దేవా! రక్షింపుము. రక్షింపుము.

తే.గీ. ప్రళయకాల రుద్రులఁ బోలె ♦ ప్రవ్వరిలుచు
సంయమనిఁ జొచ్చి వైశ్యులు ♦ సరిగ నాదు
శిరము వ్రక్కలు జేసిరి ♦ చేటులగుచు
కల్ల వాయసకాఁడని ♦ కాలులఱచి ॥

(అని విచారముతో నింద్రుని గౌఁగిలించుకొనుచున్నాఁడు)

ఇంద్రుడు — శమనా! నీయాయాసమొక్కింత నపనయించుకొని దానవుల వృత్తాంతము సాంతముగా నెఱింగింపుము.

యము — దేవా! ఏమని చెప్పువాఁడ! సుందోపసుందులను దానవవీరులు తపంబున వారిజాసనుని మెప్పించి వరంబులం బడసి యమరావతిని ముట్టడింపవచ్చుచు మార్గమందు మత్పురంబునఁ బ్రవేశించి ప్రజలయెడ క్రౌర్యముఁ జూపి నగరంబంతయు ధ్వంసంబుగావించి యంతఃపురంబు ననున్న నన్నుఁ బట్టిబంధించి కొలువుకూటముఁ జక్కఁ దుచ్చుకొనిపోయి చిత్రగుప్తునిఁ గూడఁ దోడ్కొనివచ్చి పాపపుణ్యంబుల వివరించు పత్రంబులఁ జదివించి విలోకించి "ఓరీ! యమపశువా! మహోన్నతుండవై పుణ్యజనులమగు మాకుఁ గూడ పాపంబు శిక్షించితివా! నీచా" అని కరంబున గలుగినయచే నాశిరంబు డుల్లసేసిరి. హా! పాకశాసనా! పదునాల్గుభువనంబులం గల ప్రాణికోటి పుణ్యపాపంబులు విచారించి శిక్షసేయు న్యాయమూర్తికి నాకు నింతటి యవమానసంభవించినదన వేఱువారలమాటలేటికి? హా!

(అని విచారించుచున్నాఁడు)

ఇంద్రుడు — మిత్రమా! విచారింపకుము. తరువాతనేమి జరిగినది!

యము — (కన్నీరు దుడుచుకొని) తరువాతనో దేవా! మఱచిత్రగుప్తుని బ్రక్కఁబడి "తులువా? శంకరుఁడు యమునియాజ్ఞానుసరియై మాకిట్టుపాపంబు శిక్షించెదవా?" (అనివారిని ప్రాణావశిష్టుం జేసిరి.)

ఇంద్రుడు — అకటా! ఎంతదారుణము! పిదపనేమిజరిగినది!

యము — పిదప వారో యింద్రా! శిక్షితులను శిక్షార్హులను స్వర్గమునకుఁ బొమ్మని విడుదల

జేసి పాపపుణ్యంబులు లిఖింపఁబడు గ్రంథముల నాశనము గావించి భీకరాకా రులగు రక్కసుల ముగ్గురం బిలిచి ‹‹దానవులారా! మీరేగి శమను నిభార్యయగు శ్యామల నిటకు జాగుసేయక యీడ్చుకొనిరండ''ని యానతిచ్చెను. అసలుకులు నావీనులకు ములుకులవలె నాటమూర్ఛఁబోయితిని.

ఇంద్ర— హా! క్రూరా! పరకాంతను బల్మింబట్టెదవా! తరువాత! తరువాత!

యము— తరువాత నేను సేవ దేఱి చూచుచుండ నొక రక్కసుండు సుందోపసుందులకడ కరుదెంచి ‹‹ దైత్యేంద్రులారా! నిర్‌ృతి చెలరేఁగి వానిపైకరిగిన మనదానవబలంబుల నెల్ల నవమదము జేసెనట'' అనివిన్నవించెను. అంతసుందోపసుందులునిర్నిద్రకృధాచలితులై సంయమని నగరంబున దీర్ఘబాహుండను దనుజపతిని ప్రతినిధిగా నేర్పఱచి కృష్ణాంగనా పురంబును ముట్టడింపఁబోయిరి. నేను పాదములకు బుద్ధిఁజెప్పి బ్రతుకుజీవుఁడాయని మీపాలఁబడితిని. హా! శ్యామలా దానవులచేఁ జిక్కితివా! (అని విచారించుచున్నాఁడు)

ఇంద్రు —దండధరా విచారింపకుము (అనికన్నీరు తుడిచి) ఇటుగూర్చుండుము (అనియాసనమును జూపుచున్నాఁడు.)

యము— గీ॥ దండధరుఁడంచు మన్నింగ • తాళిఁజేయు
నట్టి నరకాది ధర్మమే • యమరనాథ
కాంతవశుఁడనైనాను • కరుణతోడ
దండధరుఁడయ్యె నేఁడొక • దైత్యుఁడధిప॥

ఇంద్రు—సఖా! ఎల్లియో నేఁడో నేను గూడ వృద్ధినందనుండని స్వర్గతాళిఁజేయుదునా.

గీ॥ ఉదయమందిన సూర్యుండు • విదితముగద
యస్తమయమును గాంచుట • యవనియందు
నసురులిఁక మీఁద చెలరేగి • యాపఁగఁగవచ్చె
కాల మొక్క విధంబునఁ • గడచునొక్కొ॥

(అంతట విచారించుచు నిర్‌ృతి ప్రవేశించుచున్నాఁడు)

నిర్‌ృ— గీ॥ సాటివాఁడనటంచును • స్వాంతమందు
చింతసేయక దైత్యులు • చెడుగులగుచు

ముక్కు తెగఁగోసిన సంభ్రాన ♦ మోసికట
దిక్కు నీవిఁకఁ గావవే ♦ దివిజనాథ ॥

(అని యింద్రుని గౌఁగిలించుకొని విచారించుచున్నాఁడు)

ఇంద్రుడు—మిత్రమా! నరవాహనా! దుఃఖము నపనయించుకొని రక్కసుల జాడ జాగుసేయక వెల్లడింపుము.

నిర్ఋ—పాకశాసనా! మొదట సుందోపసుందులు చతురంగబల సమన్వితంబుగ దీర్ఘరోషుని నన్నుఁ దాఁకనంపిరి వానిని ససైన్యముగా గెలుపొందితిని.

ఇంద్రుడు—సెబాస్ మూలవీరుఁడా! నీపరాక్రమ మగణితము తిరువాత నేమిజరిగినది?

నిర్ఋ—తరువాత నీవృత్తాంతము దెలిసి సుందోపసుందులు రోషకషాయితాత్ములై చతురంగబలంబులతోఁ గృష్ణాంగనాపురంబున దండు విడిసిరి.

ఇంద్రు—పిదప నేమిజరిగినది?

నిర్ఋ—పిదప నా దానవవీరులు చెలరేగి నగరంబంతయు ధ్వంసంబు గావించి కుముదగజమును పదమదము చేసి యమపురమంతము గావించి నరవాహనమును పట్టిసము కొని నన్ను బల్మిం బట్టుకొని మదాయుతంబగు కుంతంబును మత్కరంబున నుండి యూడఁబెఱికి నా ముక్కుఁగోసి చావమోది మన్నగరమునుండి నన్ను బారఁదోల నీ వీడి యిటఁ జేరితిని హా! దీర్ఘప్రాణినైనాముకో. నిన్నుఁ జూచి నేనెటు లజ్జింతును.

(అని విచారించుచు నొకచోఁ గూర్చుండును)

(అంత అగ్నిదేవుఁడు, కుబేరుఁడు, వరుణుఁడు, వాయువు విచారించుచు నొకరి వెంబడి నొకరు ప్రవేశింతురు)

అగ్ని—(విచారముతో)

సీ॥ పుండరీకముఁ గాల్చి ♦ కొండిరక్కసులార
గింపుమండఁగఁ గడుఁ ♦ గినిసి కినిసి
కపిలగజముఁ బట్టి ♦ కండకండలు గాఁగ
గోయుచుండఁగ మునిఁ ♦ గనకుండి

మేషముంగని దాని ♦ మెడనుత్తరించియు
భుజియించుటత్తిన్నను ♦ పొగిలిపొగిలి
శోకోపతింజొచ్చి ♦ దితిసంతతియొనర్చు
సంపార్జ్యములకునేc ♦ మాలితూలి
తే॥ గీ॥ శక్తినీకేలయుడిగెన్నc ♦ జావమోది
మంటc ద్రోయంగమున్మారు ♦ మండిమండి
బ్రతికియున్నాడc ♦ జీవచ్ఛవంబనగుచు
గావcగదవయ్యసురనాథ ♦ కరుణతోడ॥

హా! స్వాహా! నేనింకెన్నcజూడగలనా;

(అనివిచారించుచున్నాcడు)

ఇంద్రు— అగ్నిదేవా! విచారింపకుము (అనికన్నీరుదుడుచుచు గూర్చుండcజేయును)

కుబే— (ఖేదముతో)

తే॥ గీ॥ సార్వభౌమమసురులచేc ♦ జంపcబడియె
సకల నిశాచరులచేత ♦ సంతసించె
సర్వమును భోజ్యమయ్యెను ♦ హంతకులకు
గ్రద్దలకుకాపురంబుల ♦ కాపురంబు॥

ఆదరమునంగాక

తే॥ గీ॥ ఖలుcడు వీనికినింకేల ♦ ఖడ్గమనుచు
దానిగ్రహియించి క్రూరులై ♦ దనుజులకట
కర్ణములు గోసి నారయ్య ♦ కరుణలేక
పొందులంజలకొడుకులు ♦ పాకవైరి॥

హా చిత్రరేఖా నీవును నాకును దూరమయ్యెనా!

(అనివిచారించుచు నింద్రుని గౌcగిలించుకొనుచున్నాcడు)

ఇంద్రు— కుబేరా! ఖేదమునొందకుము.

(అని కన్నీరుదుడుచుచు గూర్చుండcజేయును)

వాయు— (విచారముతో)

తే॥ గీ॥ పుష్పపంజరము మదదంతి ♦ పాడఁబడఁగ
పసిడి జింకయు దైత్యుల ♦ పాలఁబడెను
ధ్వజముతో గంధవతిదాన ♦ వాధములకు
వశ్యమయ్యెను బ్రోవవే ♦ వజ్రపాణి ॥

హా! అంజనా! శిరీష పుష్ప కోమల గాత్రి! పద్మగంధి! ఎంతలోనిన్ను పిశాచా దపలపైవచ్చెనే!

(అని విచారించుచు దేవేంద్రుని గాఁగిలించుకొనును)

ఇంద్రుఁడు— వాయుదేవా! కూర్చుండుము.

(అని కన్నీరు విడుచుచు కూర్చుండఁ జేయును)

వసు— (విచారముతో) మహేంద్రా దానవులొనర్చిన క్రూరకార్యంబుల నేమని వివరింతును

తే॥ గీ॥ అంజనము తామ్రకర్రయు ♦ చెరగొనఁబడె
మొసలిచేఁ జిక్కినక్కటా ♦ ముష్కరులకు
తేజమెడలెను శ్రీధాన ♦ శ్రీపతికిని
హా! మొకవైల్యచే సుపరి ♦ కాలము ॥

అదియునుఁగాక నన్ను మున్నట ముమ్మారు ముంచి ముంచి లేవనెత్తిరి హా! శ్యామలాదేవీ! నిన్నే నెట్లు తాళఁగలను.

(అని విచారించుచు ఇంద్రుని గాఁగిలించుకొనును)

ఇంద్రుఁడు— వరుణదేవా! విడువుము (అని యొకచోఁ గూర్చుండఁ జేయును)

(అప్పుడు పార్వతీసమేతుఁడై శూలపాణియగు ఈశానుఁడు ప్రవేశించుచున్నాఁడు)

(దిక్పాలయుతముగా నింద్రుఁడును బృహస్పతియు జయజయధ్వానములఁ జేసి ప్రశంసించుచున్నారు)

ఈశా— (విచారముతో) విజయోస్తు విజయోస్తు

ఇంద్రు— పార్వతీ పరమేశ్వరులారా! ఆసనంబులు స్వీకరింపుఁడు.

(అందఱు కూర్చుండుట నియమింతురు)

ఈశా— మహేంద్రా

తే॥గీ॥ సుప్రతీకముఖదైత్యుల ♦ సొమ్ముసేసి
యంజనాపతి యంతము ♦ నందఁ గాంచి
వృషభముఁ జంపి యొనరించు ♦ విందుఁ జూచి
వచ్చియున్నారమిటు మేము ♦ వంతఁ దూలి ॥

(తెరలో పెద్దకలకలము)

ఇంద్రు—(భయాతురుఁడై) ఆచార్యా దనుజులిటువచ్చుచున్నారు మనముచేయునదేమి

ఈశా— చేయునదేమున్నది!

తే॥ గీ॥ రాజ్యసర్వస్వమునువీడి ♦ రక్కసులకు
సత్యలోకంబునకు నేగి ♦ జలజభవుని
దైత్యవిభులను దెగటార్చు ♦ తరుణమరసి
మెరుగుపాల వసించుటే ♦ మేలు దలప ॥

(తెరలో)

సీ॥ పర్వతంబులఁ బట్టి ♦ పక్షంబులఁ గొట్టి
మిట్టిపడుజగ ♦ జ్జెట్టియెవఁడొ
కొక్కొరోకోయని ♦ కోడికూతను గూసి
కన్నులువేదాల్చు ♦ ఘనుఁడెవండొ
పాకసుతునిఁ జీల్చి ♦ ఖండనంబునఁ గూల్చి
పాకశాసనుఁడన ♦ బరగెనెవఁడొ
కులకాంతమదిగుందఁ ♦ వెలకాంతలను బొందు
జగములనేలెడు ♦ సరసుఁడెవఁడొ
తే॥ గీ॥ యాసురేశ్వరుతో వేగ ♦ నరయనోర్వ
వచ్చియున్నారమిటు మేము ♦ వజ్రపాణి
కొం[illegible]నసియుంచిరియున్నాఁడొ ♦ యెఱుఁగఁ జెపుఁడ
యక్షగంధర్వవిద్యాధ ♦ రాదులార ॥

ఇంద్ర — (అతురితతో నిటునటుజూచి) హా! దానవాధములిట్లదే వచ్చుచున్నారు. ఆచార్యా శంకరా! కర్తవ్యము! కర్తవ్యము! ఇయుంతా విజృంభితులుచున్నారు.

జయం — (నడచుచు వచ్చి యుద్ధమిచ్చి) జనకా! ఈనాటికి పరిపాలన నొనరించుట కన్నము నివృత్తింబూని కానలంబున గాలంబు గడుపుట్ల జేయుచున్నారము నేనింక సత్వరమేగి కాంతాజనంబుల మేరుగుహాలం జేర్చెద సెలవొసంగుడు.

ఈశా — సెబాస్ వత్సా! (పార్వతి నవలోకించి!) దేవీ మనజయంతకుమారునితో నీవు గూడబొమ్ము!

పార్వ — నాథా మిమ్ములవీడి యొక్క క్షణమైన గడుపజాలను

ఈశా — దేవీ ఎంతపిచ్చిదానవు రక్కసులు నిన్నుజూచిన నూరకుందురా! మహిషాసురునివంటి వారేకారు వారు పరబలులలోకంబుల నెల్లనొక్కపెట్టున మ్రింగగలరు నాపూటజవదాటక శీఘ్రముగా నీజయంతకుమారునితో మేరుగుహాలకేగుము

(తెరలో పెద్దకలకలము)

జయం — (భయాతురుడై) అమ్మా! రమ్ము! జనకా ఆచార్యా శంకరా సెలవొసంగుడు

ఇంద్ర — కుమారా! భాగ్యలక్ష్మితో వెలుంగుము.

ఆచా — ఆశీస్సులు

శంక — వత్సా అప్రమత్తుడవై యుండుము

(జయంతుడు పార్వతి నిష్క్రమింతురు)

(తెరలో పెద్దకలకలము)

దిక్పాలకులు — (భయాతురులై యాయుధముల నెత్తుదురు)

బృహ — (పద్మాసనము జుట్టి శంకనూదుచున్నాడు)

(ప్ర॥ సుందోపసుందులు)

ఇంద్ర — దానవమిత్రులకు స్వాగతము

బృహ — దైత్యేంద్రులకు విజయమగుగాక

ఉప — సుం — (కోపముతో) సోదరా మనము రణమొనర్ప రా నీ లోకమూకలగొంగ స్వాగతమిచ్చుచున్నాడు కీని టక్కులకు వశ్యమగ్యాదవుసుమీ!

సుంద — (ఇంద్రుని పైదృష్టి సారించి)

మత్త కోకిల

పాకశాసన! జంకదేటికి! ♦ ఖండనంబొనరింపగన్!
సోమమూకల గొంగనానిను! ♦ శంతపావనమేదిరా ॥

ఉ-సుం — మూకమూకలుగాఁగ వేల్పుల ♦ ముద్గరంబునఁ జంపెదన్!
నాఁకపాలన! కాచుకొమ్మిఁక ♦ నాదుబింకము జూడరా ॥

(అని ముద్గరంబును ద్రిప్పుచు యమునిఁ జూచి)

మ॥ తులువా!.సంయమనీపురంబున నినున్ ♦ దుర్వారదర్పోన్నతిన్
కలగంజేసి మదీయముద్గరము ను ♦ గ్గాడంగ మూర్ధంబుశా
మలకోఁబుల బట్టియీడ్చుచు గడున్ ♦ మాయాన దైత్యోత్తముల్
సిలుగుల్ బెట్టఁగఁ జూచి చావకిటురా ♦ సిగ్గేలలేదయ్యొరా ॥

(అని యమునిపైఁబడి మోదుచున్నాఁడు)

యము — హా! హతోస్మి హతోస్మి.

(అని పారిపోవును)

సుంద — ఓరీ నిరృతా!

తే.గీ. ముక్కు లెగఁగోసి నిను చావ ♦ మోది మోది
దానవబలంబు వెన్నంటి ♦ తెలుపుచుండె.
పదములను బుద్ధిగఁ జెప్పిన ♦ పాఱుబోత
మదిలనచ్చితె చూపంగ ♦ మగతనంబు ॥

(అని కరవాలంబునఁ బొడుచుచున్నాఁడు)

నిరృ — హా! పుండరీకాక్షా (అని తప్పించుకొని పోవును)

ఉ-సుం — ఓరోరి అనిలా! ఓరోరి అనలా! మీరింకను మాయెదట బతుకుదుమని నిలచితి
రా!

(అని అన్నుచున్నాఁడు)

వాయు — హా! ముకుందా! (అని యదృశ్యుఁడగును.)

అగ్ని:— హా! జనార్ధనా! రక్షఁక్షము రక్షింపుము!

(అనిపైకెగసి మాయమగును)

సుం:— తే. గీ. మూఢముమ్మారు మున్నీట ♦ ముంచిముంచి
లేవనెత్తిన యించుక ♦ లేక సిగ్గు
దర్పమును జూపనీ దెస ♦ తగుదుననుచు
వచ్చినాడవు కాబోలు ♦ వరుణ నీవు॥

(అనిగుద్దుచున్నాఁడు)

వరుణ:— హా! దేవేంద్రా! చూచుచుంటివా!

(అనితప్పించుకొని పారుచున్నాఁడు)

ఉ-సుం:— నీచా! కుబేరా! ఇంద్రుఁడా నిన్ను రక్షించువాఁడు?

(అనివక్షంబునఁగొట్టుచున్నాఁడు)

కుబేర:— హా దైవమా (అనిపాఱిపోవును)

ఇంద్ర:— (అభిమానముతోడను రోషముతోడను సుందోపసుందుల నుద్దేశించి) ఛీ! దుర్మార్గులారా!

తే. గీ. చుట్టరికముదలంచి నేఁ ♦ జూచుచుండ
నాయుధ విహీనులనుఁ బట్టి ♦ యడలఁ జేయఁ
జెల్లునే! మీకుఁ దలపంగ ♦ సిగ్గుకాదె!
సగముఁ జచ్చిన త్రాచును ♦ జంపఘనమె॥

ఉ. సుం.— ఏమీ! మాకా సిగ్గు! మేమా దుర్మార్గులము?

సీ॥ అనిమిషాధమ! నీదు ♦ యాత్మసంశుద్ధికిఁ
బాఱు తపసియింటి ♦ పంచసాక్షి
నిర్జరపాంసన! ♦ నీవిక్రమమునకు
పులుఁగులదొరయాక ♦ పోకసాక్షి
అదితినందన! నీ య ♦ హంకారమునకును
కీలైన నిషధ భూ ♦ ధరముసాక్షి
అసుర విరోధి! నీ ♦ యౌచిత్యమునకు నా
సంయమి చేతిప్రా ♦ సరముసాక్షి

తే. గీ. యిట్టి నీవేష నీతిచే • ధించు వేడ
పౌరుష విహీన నీవిట్టి • ప్రల్లదములఁ
బలుక నోరటులాడరా • వజ్రమే•
చే ధరించెద వింకను • సిగ్గులేక॥

అదియునుంగాక చుట్టరికము దలంచి మమ్ము పేక్షజేసితివా! ఓహో! అటులయిన నీ పరాక్రమ మెక్కింత జవిచూడవలసినదే! ఏదీ! రమ్ము.

(అని ముద్గరంబును ద్రిప్పుచున్నాఁడు)

కుం—ఓరోరి యింద్రా! దుశ్శీలా! ఏమినీశ్రీరంగనీతులు!

తే. గీ. ఆయుధ విహీనులనుబట్టి • యడలఁజేయఁ
జెల్లునే! యని నీతులు • జెప్పచూకు
సాహసంబెటులబ్బెరా • జంకులేక
ముని సతినిఁగూడఁజెల్లునే • మూర్ఖనీకు॥

ఇంద్రు—(కోపముతో)

ఆ.వె. హితవుగానిచోట•రతినిఁగోరినఁగదా
పాతకంబుగల్గు•పాపులార!
కోరిలేనురాఁగ•కోరికదీర్పంగ
నపయశంబుగలదె•యఘముగలదె॥

కుం:— ఓహోహో! అహల్యయెవ్వాటనుదగువిటు నింగానక పదునాల్గుభువనంబుల నీకన్న నెక్కుడురసికుండు లేడని నిన్ను మోహించినదిగాబోలు. పాపము! నీవుగూడ ప్రయపరియాసంబులకోర్చి కుక్కుటావతారంబుఁదాల్చి యామెకోరిక దీర్చితివి. నీయుపకారంబు మఱువంజాలకగా నోటుగౌతముండు సహస్రాక్షుండవు గమ్మని నీకు వరంబిచ్చె. నిన్ను నీతిదూరుఁడనుట మాదేలోపము.

తే. గీ. శతమఖంబులనొనరించి•జగములేలు
సకలసద్గుణయుతునిన్ను•సరకుఁగొనక
నిందగావించినారము•మందబుద్ధి
దండనము సేయుమిఁక మమ్ము• ఖండనమున॥

సుం.— సోదరా! నూరునోముల ఫలంబొకరోజుని త్రోబోవునట్టుల పడియర్చన నతి ముఖంబులఫలము సహల్యాగమనంబున నడుగంటినది. ఇంక మనవలన జగములన్నే లుపదవిగూడ నశింపగలదు. మీరీరీతి బ్రతిమాలుటకు వీనియందేమిఘనతయున్న ది (కోపముతో నింద్రునుద్దేశించి) ఓరీ! మహేంద్రపశువా!

ఉ. వేయననేటికిన్ని నుము • వీరరణంబుననిన్ను నొంప మే
మాయతవిక్రమక్రమ సమగ్రబలంబులఁగూడి వేద్వ్యా వ
హ్వాయనిదానవోత్తములు • హర్షముఁజూపగవచ్చినాము వ
జ్రాయుధపాణి వైరణము • సల్పెదవో దివినప్పగించెదో॥

శీఘ్రముగాఁ బ్రత్యుత్తరమిమ్ము.

సుం.— ఓరీ! బిడౌజ! ఊడదారియింటికోడీ!

సీ. ఖండనంబుననీవు • బాహుబలస్ఫూర్తి
బలుని వధించిన • బంట వగుట
రణరంగమున నీవు • రాక్షసోత్తముఁడగు
పాకాసురునిఁగూల్చు • బంటవగుట
సంగరంబున నీవు • శౌర్యమంధాద్రివై
జంభాసురునిఁద్రుంచు • జాణవగుట
సాహసక్రీడనీ • వతిచతురతబల
దర్పితనముచిఁ జూ • దనుఁడవగుట

తే. గీ. దలచినీతోడననిసేయ • వలయునంచు
వచ్చినారముకొండంత • వాంఛతోడ
శౌర్యమానియు మమ్మిట్టు • దలపడియెదో!
పదములకు బుద్ధిగ అపెదో • పలుకువేగ॥

అదియునుంగాక

తే. గీ. ఎగిరిపడితి నిన్నాళ్లుమ • హేంద్ర! నీవు
జగములీరేడు పాలించి • సాగదింక
దివిజులకు వంతుచెల్లెను • దితిసుతులకు
వంతుచెల్లంగ వలెజుమీ • వజ్రపాణి॥

ఈశా:— (రహస్యముగా) అయ్యా! దేవగురూ! తొండముదిరి యూసరవెల్లియయినది. ఈరక్కసిముండకొడుకులు మనలగౌరవింపరు. మెల్లనతప్పించుకొనుట శ్రేయస్కరము. (అనిచల్లగాజారుచున్నాఁడు)

బృహ.— (విచారముతోఁ దనలో) హా! దేవేంద్రా! నీవసహాయుండవై దానవులచేఁ జిక్కితివా! కమలనాభుఁడు నిన్నురక్షించుగాక.

(అని దర్భాసనహస్తుఁడై తప్పించుకొనుచున్నాఁడు)

ఉ సుం.— (వెంబడించి) ఓరీ బ్రాహ్మణాధమా! మాసెలవుగైకొనక చోరునివలెబరువెత్తుచుంటివా! నీచా! (అనితన్నుచున్నాఁడు)

బృహ.— హా! దైవమా! (అని రోఁజుచుఁబరువెత్తును)

ఉ. సుం (వెంబడింపగమకించును)

సుం.— (ఆపి) అనుజా! వానినిఁబోనిమ్ము (ఇంద్రునివైపుఁదిరిగి) ఇంద్రా! మారుబలుకవేమి?

ఉ సుం.— హరియో! గిరియో! తోఁచదువలుకుబ్రత్యుత్తర మీయఁడు.

సుందు.— అహో! మఱచితిని సురనాథా!

చ. హరియట! మిమ్మువార్ధిశయు నన్నము నిద్రయు మానిజాగిలం
బరపరలేక తావిభు గృహంబెటు హర్తలమండి గాచునా
కరణిసరాతులందునిమికంటికి ఱెప్పతెఱంగు బ్రోచునం
చరయగ నిందుమేటికి సహాయమొనర్పగ నెంచఁడిత్తరిన్॥

ఉ సుం.— అగ్రజా ఒక్కరిద్దరి బక్కరక్కసుల నుక్కడంచి దానవాంతకుఁడనుదొంగపేరు బెట్టుకొని నిలుచుటకు నీడలేక వటపత్రంబున వసియించుచు నీరేడుభువనంబులంగల శూరాగ్రేసరులంగట్టుకొని నిరంతరముఁబొట్టఁబోసికొను పరదు దౌర్భాగ్యుడా వీనికినిత్తఱిసహాయుండగుట. పాప మీదేవవిభుండు కుక్కతోక బట్టుకొని గోదావరి నీదనుంకించు నటుల హరిని నమ్మి నిష్కారణమ్ముగ విపదబ్ధిని మున్గుచున్నాఁడు.

ఇంద్రు.— (కోపముతో) ఔరా! దురాత్ములారా!

ఉ. సోదరులందు నెంచిమదిఁ • జూచుచునుండ నుపేక్షఁ జేసియా
మాదిరి ప్రేలుచుంటిగాక • మద్భుజ మన్ననవీడి భీ ప్యధా
వాదము దేలనిల్చి కర • వాలము గైకొని పోరుడింక సం
చ్ఛాదితదుర్మ దంబడఁతు • చండతరోగ్రపు వజ్రధారచేన్
(అని వజ్రాయుధము ద్రిప్పుచున్నాడు)

సు:— ఓరీ! పశువా నీవ జ్రాయుధ మహిమంబంటిటివా!

తే॥ గీ॥ జననిదాస్యము నాపంగ • వినతకొడుకు
స్వర్గమునుజొచ్చి దివిజుల • చావగొట్టి
సగుచు సుధను ముగ్గొనిపోవు • నాడు నీదు
వజ్ర మేమయ్యెరా! యోరి • పాకశాసి
(అని ముద్గరంబును ద్రిప్పుచున్నాడు)

సుం — ఏమేమీ నీనిశాతవజ్రమున మా దుర్మద మడంచెదవా

సీ. అలపులోమునిపట్టి • యప్సరమానటగాదు
నందనోద్యాన • యానంబుగాదు
హారచందనము మేన • నలదుకొనుటగాదు
యప్సరాంగనల స • య్యాటగాదు
గౌతము సతిఁ జేరి • కౌఁగిలించుటగాదు
కొండ రెక్కలను జె • క్కుటయుఁగాదు
తపము నొనర్చు దుమునిని • తలగొట్టుటయుఁగాదు
కుండలంబుల వేడి • కొనుటగాదు

తే.గీ. మేటిబలిదైత్యునకునోడి • మేరుగుహల
దాగియుండిన దిట్టవు । దలపనీవు
మాదు దుర్మదమడఁచెదే ! మత్త్రసిహార
రమ్ము చవిఁజూపు నొక్కింత । రణము నేఁగ॥
(అని గదఁద్రిప్పుచుఁగదియఁబోవును)

ఇంద్రుడు — (వజ్రాయుధము ద్రిప్పి మిఁగిలియఁబడుచున్నాడు)
(పూంకారము)

సుంద — దురాత్మా! ఇంద్రా! చచ్చితివిరా!

(అని గదతోఁగొట్టుచున్నాఁడు)

ఉప, సుం — నీచా! కూలితివిరా!

(అని ముద్గరంబునఁబొడుచుచున్నాఁడు)

ఇంద్రు — హా! హతోస్మి హతోస్మి!


(అని పాఱిపోవును)

సుం — ఉప సుం — (వెంబడింతురు)

(తెఱపడును)

గద్య.

శ్రీ భీమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర దిగవల్లివంశపయః
పారావార రాకాసుధాకర కౌండిన్యసగోత్ర పవిత్ర
చతుర్విధకవితా ధురంధర రాజనామాత్యపౌత్ర శి
వరామమంత్రి పుత్ర సహజ పాండిత్యసూర్య
నారాయణ నామధేయ ప్రణీతంబగు శ్రీ
తిలోత్తమ యను నాటకపుష్పంబున
ద్వితీయాంకదళము
సంపూర్ణము









శ్రీ

తిలోత్తమ.

తృతీయాంకము.

ప్రథమరంగము — సత్యలోకము — బ్రహ్మసభ

ప్ర॥ బ్రహ్మ, సరస్వతి.

బ్రహ్మ — దేవీ అలనాడు వింధ్యాద్రి దపమొనరించిన సుందోపసుందులు నేను నిర్జరులను నిర్జించి త్రిభువనంబు నాక్రమించిరిసుమీ!

సర — నాథా! వారందులకేగదా తపమొనరించినది!

బ్రహ్మ — అంతటితో విడచిరా!

సర — (ఆశ్చర్యముతో) ఇంక నేమిచేయుచుండిరి!

బ్రహ్మ —

గీ. స్తన్యపానముజేసియు ♦ జనని యురము
మోదనట్టులమనచేత ♦ మోహనాంగి
వరములందియు నేడిటు ♦ నకృతబుద్ధు
దండు విడియగనున్నారు ♦ దైత్యులాల॥

(బ్రహ్మ కనులంబడకుండ ఘోరుఁడను రక్కసుండు ప్రవేశించుచున్నాఁడు)

ఘోరు:— (తనలో) ఆహా! సత్యలోక మెంత మనోహరముగనున్నది! (ఇటునటుఁ బరికించి) అల్లదిగో! మహేంద్రుని కుమారుండగు జయంతుఁడటు వచ్చుచున్నాఁడు వీనికిని హంసవాహనునకును జరుగు సంభాషణ మునిటడాగి సాంతముగా నాలించెదగాక.

(అని యొకచోఁ గూర్చుండును)

(తెరలో)

సృష్టికాసనా! కమలాసనా! రక్షింపుము రక్షింపుము.

సర:— (భయాశ్చర్యములతో) నాథా! పాపమూ దీనులెవరు?

బ్రహ్మ. — (ఆశ్చర్యములతో నిటునటుఁ బరికించి) ఏలకో జయంతకుమారుండిటు రోజుచుఁ బరువెత్తుకొనివచ్చుచున్నాఁడు.

సర—(విచారముతో) పాపము శమించుగాక. పాపము శమించుగాక. దేవతలకట్టి యవస్థ ప్రాపించినదో!

ప్ర॥ జయంతుఁడు.

జయం—(దూరముననుండి యాశ్చర్యముతో)

ఉ॥ అల్లదె! సత్యలోకము మ ♦ హా మహుఁడంబురు హాసనుండు వి
ద్యుల్లలితాంగి శారదయు ♦ నోలిఁ జరించెడు తోటలల్ల వే
యల్లవె! రచ్చకొట్టములు ♦ హార్మ్య తలంబులవే! కనంగనా
యుల్లము చల్లనయ్యె విధ ♦ పోజ్వలు దర్శన మెట్టులబ్బునో॥

(కొంతదూరము నడచి, ఆహా!

మ॥ అల వైకుంఠపురంబు దీనికనయే ♦ యా స్వర్గమున్నాసటే
అలకాపట్టణముద్దియే భళిర సౌ ♦ భాగ్యప్రదేశంబులౌ
తిలకింపన్ హృదయాంబుజాతి మిగులౌ ♦ త్రైకా నేత్రప్రసన్నంబుగన
జలజాతాసను రాణివాస మిక నే ♦ చందంబునన్జూతునో॥

(యిటునటుఁ బరికించి) ఆహా! ధన్యోస్మి! ధన్యోస్మి! ,, అడఁబోయిన లక్ష్మి

దురాత్ము" నన్నటుల శతానందుఁడిటనే వాణీసమేతుఁడై కొలువున్నవాఁడు (సమీపించి విచారముతో)

ఉ॥ ఓచతురాననా! సగసి ♦ జోద్యపుమాటఁక నేఁడిదిక్క నీ
వే చలమూని యద్దనుజ ♦ వీరుల నిర్వరసృష్టిఁజేసి సం
కోచములేక వారలకుఁ ♦ గోరినవెల్ల నొసంగి నిర్దయన్
జూచినమమ్ము! నీకుఁగడుఁ ♦ జోద్యమెయయ్యది సృష్టిశాసనా॥

(అని బ్రహ్మపాదంబులంబడుచున్నాఁడు]

బ్రహ్మ:— (లేవనెత్తి) కుమారా! జయంతా!

కం॥ కుశలమె! యమరేశ్వరునకు
కుశలమె! దిక్పాల తతికిఁ ♦ గుశలమె! శచికిన్
కుశలమె! వేల్పులకెల్లను
కుశలమె! యయ్యదితిదేవి ♦ గురు ఋషిగణముల్॥

సర:— వత్సా

కం॥ సేమమె! మాయాంబశచీ
భామామణి, యదితిదేవి. ♦ బ్రహ్మర్షి సతుల్
సేమమె! యప్సరభామలు
క్షేమంబుననున్నవారె ♦ చెప్పుమాతండ్రీ॥

జయం:— [విచారముతో] హా! సరస్వతీ కమలాసనులారా! నిర్భాగ్యుండనగు నీకుఱుంతుఁడు దివౌకసుల కుశలముఁజెప్పుటకు నోచుకొనలేదు.

సీ॥— పదునాల్గుభువనముల్ ♦ పాలించుసుత్రాముఁ
డల మేరుగుహలఁ దా ♦ నడఁగియుండె
వింతహర్మ్యములందు ♦ విహరించుపౌలోమి
ఘోరాటవుల నేఁడు ♦ గుందుచుండె
నబ్జనాభునిఁగన్న ♦ యదితి దేవియుఁగూడ
నచలగహ్వరముల ♦ నడలుచుండె
నఖిల జగద్గురుం ♦ డాంగిరసుఁడునేఁడు
భూవరంబులఁజేరి ♦ పొగలుచుండె

గీ॥ నృత్తగీతవాద్యాదుల ♦ నేర్పుజూపి
నాకవిభునకునిరతమా ♦ నందమొసగు
నప్సరోంగనలచటికో ♦ యరిగివార
లకట వెట్టుకొకరుపట్ట ♦ కొకరునగుఁగు॥

సీ॥— అమరసంఘముఁ గను ♦ నాహుతిఁగొను నాఁడు
శుక్తిజలనిధిఁ ♦ జొచ్చియుండె
నాపపుణ్యంబు లే ♦ దృఢమునఁగయము నీపుఁ
దడవుల నిడుమలఁ ♦ బడుచునుండె
ప్రత్యవాయములచే ♦ బ్రతుకురాక్షసరాజు
ప్రత్యవాయములచే ♦ బ్రతుకుచుండె
వర్షించు పర్జన్య ♦ పవనదేవుఁడకట
కన్నీరు మున్నీరుఁ ♦ గాగనుండె

తే॥ గీ॥ నవనిధుల నేలునాయత్త ♦ నాయకుండు
నాసదాశివుఁడీశానుఁ ♦ డక్కటగరిమ
చక్రవాళంబులను జూయు ♦ శ్వసనమూర్తి
యడలుచున్న వారయ్యోహో ♦ మాద్రిశేం॥

మఱియు దనుజసోదరులలో ప్రముక్కడియగు వాయుపసుండుఁడు

సీ. ఒక్కమానీశ్వరు ♦ నాడిసిపట్టియు వేడ్కఁ
బెల్లగిలఁగఁదీయుఁ ♦ బిల్లసికను
ఒకయమీశ్వరుఁబట్టి ♦ యూర్ధ్వ పుండ్రము నాకి
మోమున నుమిసీచు ♦ ముక్కుఁజదుము
ఒకనిగడ్డముఁ బట్టి ♦ యొకని మీసముఁబట్టి
యుంకించి యుయ్యాల ♦ లూగువేక్క
ఒక్కతాపసవర్యు ♦ నాలయందన్నియునోరు
నొక్కిమూయుచు వెక్కి ♦ వెక్కియేడ్వ

గీ॥ ఒక్కసంయమి మూపున ♦ నెక్కిమావ
టీని కైవడి నంకుశ ♦ మూనిపాడుచు.

పాహి పాహి యటన్నను ♦ పాపబుద్ధిఁ
జాలిపలుకఁ డోకింతేని ♦ జలజగర్భ॥

గీ॥ జహ్నుజా బాలిశాండిల్య ♦ సంయములును
గాల్వగాలవ కౌండిన్య ♦ కణ్వమంద
పాల మైత్రేయ మాండవ్య ♦ పరమమునులు
హాయములకు మారుగానుండి ♦ రయ్యెనేడు॥

వైద్యేల,

ఉ॥ కానలచెట్ల నీడలను ♦ కాలముబుచ్చుచు చర్మధారులై
యానుచునిప్పు గాజులను ♦ లాకటఁదీరుచు కాయగూరలన్
మానసమందు నిచ్చలును ♦ మానముబూని విరించి! యీశ్వర
ధ్యానము సేయుచుండుజడ ♦ దారులబన్నములెన్న శక్యమె॥

బ్రహ్మ— కటకటా! ఎంతకష్టమెంతకష్టము!

సర— కుమారా! నిక్కముగా మనదివిజనీకులు దనుజవీరులచే పరాజితులయిరా

జయం— అమ్మా! కల్లలాడుటకుమనసా?

సీ॥ పాకశాసనుచేతి ♦ వజ్రాయుధము నేడు
పాలసుదిండులపైన ♦ మొద్దువోయె
అతితీక్ష్ణమైయొప్పు ♦ నాశుశుక్షణిశక్తి
మాంసాశనులపైన ♦ మంటఁగలసె
చండభీకరమైన ♦ శమనునిదండంబు
పిసితాశనులపైన ♦ చెండువడియె
అతిభయంకరమైన ♦ యంబుధీశునిపాశ
మసురసేనలపైన ♦ సడ్డఁగిలసె॥

తే. గీ. అక్కటా! శంకరుండు సగ ♦ మబలయయ్యె
భీరుఁడై కుబేరుండు కు ♦ చేరుఁడయ్యె
వెలిది రాత్రించరుఁడు రాత్రి ♦ చరుఁడునయ్యె
గాలిమాలెను గ్రహములు ♦ గతి దొలంగ!

(తెరలో కలకలము)

శచి— నాథా! రక్కసులల్లదే మనదెసను వచ్చుచున్నారు. ఇఁక చేయునదేమి?

(అని భయవిహ్వలయై బ్రహ్మను గౌఁగిలించుకొనుచున్నది)

బ్రహ్మ— దేవీ! భయపడకుము. వారివలన మనకిప్పుడే విధమైన హానియు లేదు. (అని యంకమునఁ జేర్చుచున్నాఁడు]

జయం— (విచారముతో) కమలసంభవా! నేనిట్టి దానవుల కన్నులబడితినేని వారు నన్ను బ్రతుకనివ్వరు. శంబర రాక్షసవధా విధానంబు సవిస్తరంబుగా నెఱింగించి నన్ను సాగనంపుము.

బ్రహ్మ— కుమారా! జయంతా!

క. సుర గరుడోరగ విద్యా
ధర చారణ సిద్ధ సాధ్య ♦ దర్వీకర కి
న్నర గంధర్వాదులచే
మరణము వారలకు లేదు ♦ మద్వర శక్తిన్॥

చతుర్దశ భువన నాయకుండును శతక్రతుండును నాకలోక సార్వభౌముఁడునగు మీ జనకునితో నీవరిగి యిట్లని నాపలుకులుగా విన్నవింపుము.

సీ. దనుజుల సృజియించి ♦ తగని వరములిచ్చి
కొఱవిచేఁ దలగోకి ♦ కొంటిననుము
సత్యలోకముఁగూడ ♦ దైత్యుల పాల్జేసి
కమలభవుఁడు మిమ్ముఁ ♦ గలయుననుము
దానవుల వధింపఁ ♦ దగు ప్రయత్నములందు
మీయాజ్ఞ వెన్నడు ♦ మీఱననుము
దుష్టుల హరియింపఁ ♦ దోయజాక్షుఁడె కాని
యొరుల కేరికి నది ♦ యొప్పదనుము

తే.గీ. అబ్జనాభుని పురమున ♦ కరుగుమనము
శుక్ర శిష్యులఁ బెగటార్పఁ ♦ జూడుమనుము
మదిని ఖేదంబు నిఁక ♦ మీద మానుమనుము
మేరు భూధరంబుల నింకఁ ♦ జేరఁజనుము॥

ఘోర— (లేచితనలో] ఔరా! సరసిజాసనుఁడుగూడ సురలంగలపి కుతంత్రములను బన్నుచున్నాఁడు. వీనికిఁక సత్యలోకముపాలించుపదవిసున్న. పూర్వము సత్యవతీపరిణయ కాలంబున పాపము పంచముఖుండగు నీవిఁజించి మృత్యుంజయునిచేనొక శిరంబుఁగోల్పోయి చతుర్ముఖుండయ్యె. ఇప్పుడు వీఁడు పన్నుతంత్రములను సుందోపసుందులకు సాంతముగా నెఱింగించి తరువాత వీనిగతిఁబరికించెదగాక.

(అని బ్రహ్మ కనులంబడకుండ దాఁగుచున్నాఁడు)

జయం— (విచారముతో) కట కటా! కాల మెంతలో మారుచున్నది.

తే. గీ. జగముపీడేడు సృజయించి ♦ జలజభవుఁడు
బక్కరక్కసులిరువుర ♦ నుక్కడింపఁ
జాలకయె సత్యలోకంబు ♦ సరగవీడి
మేరుశైలాంతరస్థలి ♦ మెలఁగనుండె॥

(తెరలో పెద్దకలకలము)

జయం— (ఆతురతతో కన్నులనీరునించుచు] శతానందా! అల్లదె ముక్కిడులగు రక్కసులు కృష్ణాచరిత రోషకషాయితాక్షులై యిటువచ్చుచున్నారు. యింక నాకు సెలవొసంగుము.

బ్రహ్మ— వత్సా! శీఘ్రముగా నేగుము.

సర— కుమారా! మార్గమందప్రమత్తుండవై యుండుము.

జయం— మహాప్రసాదము (అని నిష్క్రమించును).

(తెరలో)

ఉ॥ ఓరి! సరోజ సంభవ! మ ♦ దోద్ధతి మమ్ములనూపు మాపె బృ
దారకభద్రమారయుచు ♦ తంత్రములన్ గనుఁబన్నుచుండు ని
న్నూరక పోవనిత్తుమె మ ♦ హోజ్జ్వల శాతశిలీముఖంబులన్
దూరగ నేసి మేన నిదు ♦ దూలఁగఁ జేయమె జాలిసెంతుమే॥

సర— (భయాశ్చర్యములతో) నాథా! కర్ణకఠోరమగు నాధ్వనియెవ్వరిది?.

బ్రహ్మ— (భయ విచారములతో నిటునటుఁబరికించి) దేవి! అల్లదె! విశ్వాస శూన్యులగు సుందోపసుందులిటువచ్చుచున్నారు.

తే. గీ. పదవాక్తిలకంబుల • మానములను
చూఱఁగొనఁ నుత్సహించెడు • శుంఠలకట
విన్నఁబొందుర నినుఁజూచి • మీననేత్ర
కావ్యగతి నెట్టులింకను • గాననగునొ॥

(అని సరస్వతిని గాఁగిలించుకొని విచారించుచున్నాఁడు)

సర— మనోహరా! నాకై మీరు చింతింపవలదు మొన్న భూలోకంబున వాణీనందనుఁడను కవివరుండు చంద్రసేనుఁడను నృపపుంగవుని సందర్శింపనేగి వానిపై ఛందోనియమంబుల మఱచి విచిత్రముగా కవనముచెప్పెనట. అంత నాభూకాంతుని చెంతనుండు విద్వాంసులు పక్కున నగి వాణీనందనుని గేలిసేయ లజ్జావనత వదనుండై రాజసరిమ్ముఖంబుననుండి మఱలి కోపశోకాకులిత స్వాంతుండై నన్నుమిగుల దూషించి బుద్ధిమాంద్యముఁ దొలగించునిమిత్తము భూలోకంబున మాండూక బ్రహ్మయను పేర భూరుహంబుగాఁబుట్టుమని శపించె.

బ్రహ్మ— (కోపాశ్చర్యములతో) ఆహా! ఎంతపనిజరిగినది?

క. కోపము దూషణసేయుట
శాపంబొసగుటయు వాని • సాహసమౌరా
పాపింజంపక యుందునె
దాపంగానేల! యింతి • దనుకన్ తరుణీ

(అని పండ్లు గొఱుకుచు) తరువాత, తరువాత,

సర— పిమ్మట నేనువానిని ప్రసన్నవదనుం గావించి శాపవిముక్తియెన్నడని యడిగిన వాఁడు

క. ఎన్నఁడు నాభూరుహములు
పన్నగ భూజములకందు • బాటగునపుడున్
క్రన్నన నీనిజరూపం
బన్నలమిన్నా! మదంబ • యందెదవరయన్

అని చెప్పి ప్రాణంబులు విడిచె కావున నాశాపంబనుభవించి తీరవలయు. నాకు సెలవొసంగుడు. (అని యంతర్థానమగును.)

బ్రహ్మ—(విచారముతో) హా! హతోస్మి! హతోస్మి! (అని మూర్ఛఁజెంది మఱుఁడఁ దెలివంది) హా! శారదా! నీకెట్టి యిక్కట్టు తటస్థించెను. హా! (అని కన్నుల నీరునించుచు)

సీ. ముద్దుల రాచిల్క • ముంజేత వసియింపఁ
బ్రౌఢిమన్కులఁ గఱంచు • పల్లవోష్ఠి
యుపనిషద్వర్గంబు • లూడిగంబులు సేయఁ
దెలిదమ్మిఁ గొలువుండు • నలిననేత్ర
కవిరాజ మానస • గగన వీథికలరా
యంచతేజీదు వా • ళించు తరుణి
గబ్బి గుబ్బలమీద • గదియించి కిన్నెర
మహితగానము సల్పు • మంజువాణి
తే.గీ. వాణియలివేణి నాముద్దు • రాణియకట
విప్రశాపోప హతినేడు • విబ్బపమగుచు
భూతలంబున నొంటిమై • పొగులవలసె
కాలగతి నేరికైనను • గడువ వశమె॥

("ఓరి! సరోజ సంభవ!" అను పద్యమును జదువుచు సుందోపసుందులు ప్రవేశించుచున్నారు.)

బ్రహ్మ—(ధైర్యమునటించి) కుమారులారా! జయమగుగాక.

ఉ-సుం—ఓరివాచాటా! మాకు జయమీవరకేర్పైనది.

సుం—ఓరినలువా! పయోముఖవిషకుంభ సంభవుఁడవు కాని నీవు పద్మసంభవుఁడవు కావుగా! శుంఠలగు సురలంజేరఁదీసి మమ్ములఁదెగటార్చ వెరవూహించుచు నిప్పుడు జయమగుఁగాకయని మమ్ముల నాశీర్వదించుచుంటివా! ఏమిరా! నీ నక్కవినయములు.

బ్రహ్మ— (కోపమునపనయించుకొని సవినయముగా] వత్సలారా! వృథా నన్నేలతూలనాడెదరు?

తే. గీ. వజ్రపాణిని నిర్జింప ♦ వసుధయందు
వరుసమిమ్ముల సృజియించి ♦ వరములొసఁగి
జగము లీరెడు నేలింప ♦ సంతసమున
దలచితినిగాని ద్రోహుండ ♦ దలఁచియెఱుఁగ॥

ఉ. సుం— ఔరా! పిడుగా! ఎంతదనుక వస్తివిరా!

సుంద— (తనలో) ఆహా! ఘోరునికల్లపల్కులు నిజంబని యెంచి పద్మగర్భుని యసూయా భావంబునఁదూలనాడితినిగదా! (కొంచెమాలోచించి) కాదు. కాదు. ఘోరుఁడు కల్లలు పలుకవాఁడు కాదు,

తే. గీ. తిలలు తైలము నొక్కటే ♦ తలచిచూడ
తెలుకులమ్మయె వేఱు వే ♦ పలుకులేల
సురలకల్లను జ్యేష్ఠుండీ ♦ శుక్రదళప
వీనికినిమాకు సఖ్యంబు ♦ వెలయుటెట్లు॥

గాన వీనిని వైళంబ సత్యలోకమునుండి పారఁదోలవలయు. (ప్రకాశముగా) ఓరీ! పరమేష్ఠీ! నీవు మా యుద్ధసమయమునఁ గొంతసహాయకారివి గనుక ప్రాణంబులతో విడిచిపెట్టితిమి. పొమ్ము. ఇఁక ముందెన్నడైన మాకనులం బడితివేని జాలివలచి విడుచువారము కాము. జాగ్రత్త.

ఉ. సుం— ఓరీ! పితామహా! మనుజులలో పలిన, దుర్బల, మాంసల, మందిల, నతినాశిక, గతనాశిక, సంహతజానుక, ప్రగతజానుక, కుకర, కేకర, బధిర, శ్రోణ, కుబ్జ, ఖోడాది వికారాంగుల సృజించుటకు గతంబేమి?

బ్రహ్మ— [గుటకలు మ్రింగుచున్నాడు]

సుందు— తమ్ముఁడా! ముదుసలియగుటచే వీఁడు మతిలేక సృజియించుటయందు పొరఁబడుచున్నాఁడు. వీనిని వెంటనే సత్యలోకమునుండి పారఁదోలుము

ఉ. సుం— అరే! కమలసంభవా! నీవుమాయెదుట నుండుటకుఁదగవు. సత్వరంబుగ సత్యలోకము విడిచి పొమ్ము. ఎన్నడైన మాకనులంబడితివేని నీగుండెలు పిండి జేసెదము. జాగ్రత.

బ్రహ్మ— (కన్నులనీరు నించుచు]

సీ॥ సెలవొసంగదె! నాకు ♦ శ్రీ సత్యలోకంబ
యెడబాసి నిన్నిఁక ♦ యేగుచుంటి
సెలవొసంగదె పద్మ ♦ సింహాసనమ! నాకు
యెడబాసి నిన్నిఁక ♦ యేగుచుంటి
సెలవొసంగదవె! యో ♦ చిన్నారి రాయంచ
యెడబాసి నిన్నిఁక ♦ యేగుచుంటి
సెలవొసంగదరె! యో ♦ చిన్ని వేదములార
యెడబాసి మిమ్మిఁక ♦ యేగుచుంటి

తే.గీ. వాణి యలివేణి నాముద్దు ♦ రాణి నిన్ను
దలచినంతనె గుండియ ♦ ల్లల్లడిల్లు
చేతులారంగ నేనింతఁ ♦ జేసికొంటి
ననుభవింపక తీరునే ♦ యక్కటకట॥

(అని విచారించుచు నిష్క్రమించుచున్నాఁడు)

సుం—(విచారముతో) తమ్ముఁడా! అన్యాయముగా పద్మగర్భుని సత్యలోకము నుండి పారఁదోలితిమి గదా! ఇఁక సృష్టిసేయువారెవరు? లోకంబులు క్షీణించుచున్నవే!

ఉప—అగ్రజా! మఱచితిరా! అలనాడు మీరు విశ్వామిత్ర మహర్షికి సత్యలోక పట్టాభిషేకముఁజేయుదుమని చెప్పిన ప్రతిన!

సుం—సెబాస్! తమ్ముఁడా! బాగుగ జ్ఞప్తికిఁదెచ్చితివి.

(ప్ర॥ విశ్వామిత్రమహర్షి)

జయతు జయతు దానవేశ్వరులారా!

సుం—ఉప సుం—(ఆశ్చర్యముతో నాసనములుడిగ్గి నమస్కరించుచున్నారు)

విశ్వా—జగద్విజయ ప్రాప్తిరస్తు.

సుం—దేవా! "ఇచ్ఛంబో మునిచంద్ర మెదురాయె" నన్నటుల మీకు వర్తమానము సేయ నూహించు తరుణముననే మీరటకు విచ్చేసితిరి.

(బ్రహ్మదేవుని సువర్ణమకుటము చేతనంది)

చ॥ భళి భళి! సత్యలోక పతి ♦ పాలన భారము మీకుఁ గూర్పఁగాఁ
బలికితి కత్తిముట్టి మును ♦ పావనమూర్తి దయామతిన్ విడిన్
పలుపుము సృష్టి చిత్రముగ ♦ స్రష్టను మించి నుతింప లోకముల్
తలఁకక సృష్టిశాసన ప ♦ దంబిద్ది కైకొను గాధినందనా॥

[అని శిరంబున నుంచుచున్నాఁడు)

విశ్వా—(సంతోషముతో) ధన్యోస్మి! ధన్యోస్మి! దైత్యనాయకులారా!

సీ. నరులకుఁ బ్రతిగ వా ♦ నరముల సృజియింతు
మహి గోవుల కొనర్తు ♦ మహిషములను
బెబ్బులులకుఁ బ్రతి ♦ పిల్లులఁ బుట్టింతు
నక్కల నొనరింతు ♦ కుక్కలకును
వరహయంబుల కిల ♦ ఖర జాతిఁ గలిగింతు
గాకులను నొనర్తు ♦ గోకిలలకు
గరుడ పక్షులకును ♦ గ్రద్దల నొడఁ గూర్తు
కలువల నిల్పుదు ♦ కమలములకు

తే.గీ. జంతుజాతికి సరియగు ♦ జంతుజాతి
పక్షి జాతికి నీడగు ♦ పక్షిజాతి
వృక్షజాతికి సమమగు ♦ వృక్ష జాతి
అలరఁ గనరే! నా చాకచ ♦ క్యంబు మీరు.

అదియునుంగాక,

సీ॥ దాతల నుంచెద ♦ దారిద్ర్య దశయందు
భాగ్యవంతునిఁ జేతుఁ ♦ బరమలుబ్ధు
పుణ్యాత్ములను వేగఁ ♦ బొలియింతు పాపులఁ
జేయుదు చిరకాల ♦ జీవులగను
ధర్మాత్ములకు మన ♦ స్తాపంబుఁ గలిగింతు
[illegible]తులలేని జయమిత్తు ♦ దుష్టులకును
భక్తి విశ్వాసము ♦ లభ్యస్థంబుఁ గావింతు
[illegible] ద్రోహులనుంతు నా ♦ ద్రోహికముల

తే.గీ. వ్యసన సప్తక మొసఁగూర్తు • పౌరవులకు
జారచోరులఁ గల్పింతు • జగతియందు
వ్యాధి బాధితుల నొనర్తు • ప్రజల నెల్లఁ
జూడుఁడీ నేర్పు సుందోప • సుందులారా॥

సుం—సెబాస్! విశ్వామిత్ర బ్రహ్మ! సెబాస్! మీకీ సత్యలోకపరిపాలన మా చం
ద్రార్కము నిలుచుగాక. [ఉపసుందుని వైపుఁదిరిగి]

తే. గీ. కూర్చి చతురంగ బలము నై • కుంభమునకు
తమ్ముఁడా! నీవు దండెత్తు • తక్షణంబ
కష్టసాధ్యమునకు నేని • కార్యమరయ
వార్త నంపుము నాకు నే • వచ్చువాఁడ॥

ఉ-సుం—(ఖడ్గము గిరచి)

తే. గీ. హరుని దిక్పాలయుతముగా • నడలఁ జేసి
సత్యలోకంబుపై దండు • సరగ విడిసి
తమ్మి చూలినిఁ దోలు మీ • తమ్ముఁ డెపుడు
కష్టసాధ్యమై యాస్వల్ప • కార్యమునకు॥

[కోపముతో పండ్లు పటపటఁ గొఱుకుచు] సోదరా! ఇదిగో! నా ప్రతిన వినుము.

మ. కులశైలంబులు గూల దిగ్గజములన్ • ఘోషిల్ల తారాగణం
బిలపై వ్రాల వధింబు ప్రేల్ల సతతిం • బీకేదు లోకంబులన్
చలనోద్వేల భయంకరారవములన్ • సంపూర్ణమై గాలిల మ
ద్బల దర్పంబునఁ జక్రి గిక్రి నిటకున్ • బంధించి నేదెచ్చెదన్॥

అగ్రజా! ఇఁక సెలవొసంగుము. మునిపుంగవా! నమస్కారము.

విశ్వా—విజయోస్తు, విజయోస్తు,

సుం—తమ్ముఁడా! జయము గాక. పో మురమ్ము.

ఉ-సుం—మహాప్రసాదము.

[అని నిష్క్రమించుచున్నాఁడు]

సుం—మునీంద్రా! [ఖడ్గము గిరచి] కాదు, కాదు, విశ్వామిత్ర బ్రహ్మ! జగద్వి

జయ మహోత్సవాచరణ నిమగ్న మానసుండనగు నాకు సెలవొసంగుము.

(అని నిష్క్రమించుచున్నాఁడు.)

విశ్వా— శుభమస్తు. (కొంతదూరము సాగనంపి వెనుదిరిగి కూర్చుండి కామార్త చిత్తుండై)

మ. మును నే జేసిన సత్తపః ఫలమునో ♦ పుణ్య ప్రభావంబునో
కనదన్యాంగద బ్రహ్మగేవు పదవిన్ ♦ కల్యాణ మేపారఁగా
వనజాతేక్షణ మేనకన్ గలసి స ♦ త్పర్యంకమున్ జేరి క్రొ
న్ననవిల్తున్ భజియించు భాగ్య మెలమిన్ ♦ నాకబ్బు నెన్నండొకో॥

మ. ఎలప్రన్న ప్రపుదీవి వారమణి నా ♦ భాస్వత్సరోజాక్షి నా
యలి నీలాలక నా సుధాంశుముఖి నా ♦ యందంపు రాచిల్క నా
విలసచ్చంపక నాసనా సుదతి నా ♦ బింబాధరన్ గల్గ నా
పాలతిన్ మేనక ముగ్ధ గైకొనని యీ ♦ భోగంబు నాకేటికిన్

తే. గీ. తేఁటి బారుచు నిరసించు ♦ బోటి నారు
చక్రవాకంబుల హసించు ♦ చన్నుదోయి
యతివ గమనంబు లరయ రా ♦ యంచ నడలు
మిన్ను చెన్నుఁ దనరు నన్ను ♦ మిన్న నడుము॥

ఉ. దాని ముఖంపు సోయగము ♦ దాని యొయారపు వాలుచూపులున్
దాని మదేభ యానము ను ♦ దాని చొకారపు మందహాసమున్
దాని పిఱుందు సుంపగము ! దాని మిటారపు గబ్బిగుబ్బలున్
గానగలేని యీ పదవి ! గంగను గల్పవె నాకు నేటికిన్

(యిటునటుఁ బరికించి) ఆదిగో! నీలకంఠుఁడిటు వచ్చుచున్నాఁడు. నా బహిఃప్రాణమగు మేనక వీనికనులం బడెనో లేదో!

(ప్ర॥ నీలకంఠుఁడు)

నీల— జయము! జయము! సత్యలోకాధీశా.

విశ్వా— ఓరీ! నీలకంఠా. ఏదీ మేనక! ఏదీ నా బహిఃప్రాణము.

నీల— మహాప్రభో! మీ మేడలో విడిచివచ్చితిని.

విశ్వా—(సుభాలున సింహాసనము డిగ్గి)

మ. భళిరే. నన్యూఁడనైతి నాతపము సాఫల్యంబుఁ జెందెన్ మహో
జ్జ్వలసంతాపము దీఱె కాలమునకెన్ సంతోషమే పారఁగా
వలపుంబంగరుబొమ్మ చెంతవసియిం పన్ నాకుఁ జేకూరెఁ బె
న్నలరన్ మేనక పిల్చు కొల్లఁగొన నా కబ్బెంగదా నేటికిన్॥

నీలకంఠా! ఈ రత్నాలహారముం గైకొనుము. (అని హారము నీలకంఠుని చేతికిచ్చి వడివడిం బోవుచున్నాఁడు)

నీల—(ఆశ్చర్యముతో విశ్వామిత్రుని వైపుఁ జూచుచు) ఆహా. కామమెంత తీవ్రమయినది! "కామాతురాణాం నభయన్న లజ్జా" యను నార్యోక్తి ననుసరించి లజ్జాభయంబులు వీడి పాపమీ జడదారిరాయఁడు తొందరగా మలవిసర్జనము సేయబోవువానివలె గోచిబిగిపికొని పరుగెత్తుచున్నాఁడు చిఱకాలమునుండి యడవిలో ముక్కుమూసికొని బకధ్యానము సేయుటవలన స్త్రీముఖమెట్టిదో యెఱుఁగఁడు. నన్ను వీనికి బాసటగానుండుమని సుందోపసుందుల యాజ్ఞ. శీఘ్రముగాఁబోయి మేనకా విశ్వామిత్రుల సంభాషణ మాలించెదఁగాక. (నిష్క్రమించుచున్నాఁడు)

తృతీయాంకము.

ద్వితీయరంగము.

సత్యలోకమందలి బయలు.

(తెరకిరుప్రక్కలనుండి యిరువురు రక్కసులు ప్రవేశింతురు)

మొ-ర—కుంభోదరా! ఎక్కడనుండి వచ్చుచున్నావు?

కుంభో—(కౌఁగిలించుకొని) నీలకంఠా! వైకుంఠపురమునుండి వచ్చుచున్నాను.

నీల—వైకుంఠపురము జూచుటకుఁగన్నుల పండువుగానుండునని దేవతలు చెప్పుకొనుచుండఁ బలుమారులు వినియుంటిని. నిజమేనా?

కుంభో—నిజముగాకేమి! దానికంటె మనకొల్లేటిలంక నయము. ఎటుఁజూచినను నీరే! మధ్యదిమ్మ. ఆదిమ్మమీఁద నొక మఱ్ఱిచెట్టుగలదు. ఆచెట్టు చివర నొక పెద్దవటపత్రమున్నది. అదియే విష్ణుమూర్తి సింహాసనమట. దాని నధివసించి వాఁడు చతుర్దశభువనంబులఁ బాలించునట.

నీల—అక్కడికి నీవెందుకుఁబోతివి?

కుంభో—ఓరీ! నీతల్లిసిగ తెఱుగ! మఱల మొదటికి వచ్చుచున్నాఁడవా?

నీల—కాదునాయనా! నేనెఱుఁగక యడిగితిని. కోపింపకుము.

కుంభో—ఉపసుంద మహారాజుగారు వైకుంఠముపై దండెత్తినారు.

నీల—అలాగునా బాబూ! విష్ణుమూర్తి మీకనులంబడెనా?

కుంభో—వాని పొట్టపాడిచివేయ! మేము వైకుంఠము బ్రవేశింపకముందే తొక్కలు గట్టుకొని యెక్కడికో యెగిరిపోయినాడు.

నీల—అక్కడేమి చిత్రములు గలవు?

కుం—వెఱ్ఱిమొగమా! పాడుపడినదీవియందేమి విచిత్రములుండును? నీవిప్పుడెక్కడికిఁబోవుచున్నావు!

నీల—ఎవ్వరితోఁ జెప్పవుగదా?

కుం—నిన్నుచంపుదున్నట్టు. చెప్పను.

నీల—నిన్నరాత్రి మన విశ్వామిత్రులవారు మేనకతో సరస సల్లాపములాడుచుండఁ జూచితిని. ఆతరుణమునుండియు మారపిశాచగ్రస్తుఁడనై యిటుఁదిరుగులాడుచున్నాను.

కుం—ఎందుకు?

నీల—ఎక్కడనైన నొకపడుచు దొరకునని.

కుం—ఎవరైన పారవేసితిరా లేక మఱచిపోతిరా?

నీల—కాదు తండ్రీ! ఎగతాళిఁజేయకు. ప్రతిపల్లెయందును పడుపుఁగత్తియ లుందురుగదా!

కుం—వెఱ్ఱిముండకొడకా! మనకుఁజిక్క పదునాలుగు భువనంబులంగల పసుపుఁగత్తియలందరు పాఁపాలేదటరా! వారిఁక మనకుఁదక్కరు. నీవా ప్రయత్నము మానుకొనుము.

నీల—అయ్యా కుంభోదరా! నీయుదరమంతయు నుపాయముల పుట్ట. నాకుఁదగు వెఱవాలోచించి చెప్పుము. నీమేలును మఱచువాడను కాను.

కుం—అరచేత వెన్నబెట్టుకొని నేతికి విచారించెద వెందులకు? సృష్టికిఁ బ్రతిసృష్టి సేయు విశ్వామిత్రుని బంటవైయుండి ఏవింత తామసపడ నేల? వానికడకేగి మనవిఁజేసికొమ్ము, నీకొక చక్కని యువతిని సృజించియీయఁగలఁడు.

నీల—బాబో! విశ్వామిత్రునితో నేనే మనవిఁజేసికొనుట. ముక్కోపినన్ను శపింపక విడిచిపెట్టునా! నాయనా. కుశాగ్రబుద్ధివి నీవే నాకేదోమార్గముఁజూపి పుణ్యముఁగట్టుకొమ్ము.

కుం—(ఆలోచన సూచించుచు) నేజెప్పినచొప్పున వర్తింపుము. నీకొక్క స్త్రీ లభింపగలదు.

నీల—చెప్పు! బాబూ! చెప్పు! నీయింట దాసినైపుట్టి నీ ఋణముఁ దీర్చుకొందును.

కుం—తొల్లి సురాసురులు క్షీరసాగరము మథించిన తెఱంగు నీవెఱుఁగుదువు కదా! అప్పుడు లక్ష్మియు సూర్యచంద్రాదులును కామధేనువు కల్పవృక్షము మొదలగునవియు నచ్చరలును పారావార గర్భమునుండి బయటకువచ్చిరి. కాన నీవొక నిడుపైన త్రాటిని సంపాదించి యొకకొనను నీకంఠమునకు బిగించుకొని రెండవకొనను వైకుంఠపురమున విష్ణుదేవుఁడు నివసించియుండు మఱ్ఱిచెట్టునకు గట్టిగాఁగట్టి యంత గుభాలున పాలకడలియందుఱికి సముద్రగర్భమున వెదకుచుండుము. అంతట నీతలకో, మొలకో, ముక్కుకో, అక్కుకో, మూతికో చేతికో, మెడకో, తొడకో, ప్రక్కకో, పిక్కకో, కాలికో, వ్రేలికో యొక యచ్చర తగులఁగలదు. దానింబట్టితెచ్చి తనివిదీర నీకోరికఁ దీర్చుకొమ్ము. పొమ్ము.

నీల—(గుండె మోదుకొనుచు) బాబో! విష్ణుమూర్తి మత్స్యమో, కూర్మమో యై గుటుక్కున నన్ను మ్రింగడా!

కుం— నీలకంఠా! అమితైన నీ అదృష్టవంతుఁడవే! విష్ణుమూర్తి నీకనులంబడిన తోడనే యీశూలంబున వానిం బొడిచి యీపాశంబునఁగట్టి సుందోపసుందుల కడ కీడ్చుకొనిరమ్ము మనదనుజనాయకులు నీశౌర్యంబునకు మెచ్చినీ యిచ్చవచ్చిన యచ్చరను నీకుఁబెండ్లిసేయుదురు

(అని శూలమును పాశమునిచ్చుచున్నాఁడు)

నీల— బలె బలె! (అని చంకలు గొట్టుకొనుచుఁగొంచె మాలోచించి) నాయనా! ఒక సందేహము

కుం— నీ కెప్పుడు సందేహమే! చెప్పు.

నీల— నేను నాతల్లిదండ్రుల కొక్కఁడనే కొమరుఁడను. నాభార్య కొక్కఁడనే మగఁడను. నాకొడుకున కొక్కఁడనే తండ్రిని. నేను చచ్చిన వారందరి యుసురు నీవు పోసికొనవలసివచ్చునుసుమా! మంచియుపాయమాలోచించి చెప్పుబాబూ నిక్కముగా నీయింట కుక్కనై పుట్టి నీఋణముఁదీర్చుకొనఁగలను!

కుం— వెఱ్ఱిమొగమా! నీవుచచ్చిన నాకేమిలాభమురా!
క్షీరసాగర గర్భమున వేలకువేలచ్చరలున్నవారని నాతండ్రి నాతల్లితోఁబలుమాఱులు చెప్పుచుండ వినియుంటిని తప్పక నీకట నొక స్త్రీ లభింపఁగలదు. పొమ్ము

నీల— తండ్రీ తాడు తెగినచో నాగతియేమి!

కుం— ఛీ! నోరుమూయుము. ఆపదల విలంఘ్యములు. ఆత్యకాలము ప్రాపించిన నెంతజాగరూకతతో నున్నను నిష్ఫలము అమంగళములు చదువక సరగునపొమ్ము.

నీల— మంచిది. నేమగిడివచ్చు సమయమునకు నీవెటనుందువు?

కుం— నేనిప్పుడు చిత్రగుప్తుని బదులుగా పనిఁజూచుచున్నాను. క్రొత్తయమునికడ సంయమనినుందును.

నీల— ఓహోహో! అభినవచిత్రగుప్తుఁడవానీవు! నన్నుక్షమించి నాతప్పులుమాత్రము డైరీలో వ్రాయకుబాబూ! నీకనేకవేల నమస్కారములు.

సుం— మంచిది పొమ్ము.

(అని యిరువురు నిష్క్రమింతురు)

గద్య

శ్రీభీమేశ్వర వరప్రసాదలబ్ధ కవితావిచిత్ర దిగవల్లి వంశపయః
పారావార రాకాసుధాకర కౌండిన్యసగోత్ర పవిత్ర
చతుర్విధ కవితా ధురంధర రాజనామాత్య పౌత్ర
శివరామమంత్రి పుత్ర సహజపాండిత్య సూర్య
నారాయణ నామధేయ ప్రణీతంబగు శ్రీ
తిలోత్తమయను నాటకపుష్పం
బున తృతీయాంక దళము
సంపూర్ణము

—೦೦:೦೦—







శ్రీ

తిలోత్తమ.

చతుర్థాంకము.

ప్రథమరంగము.

మేరువు సమీపమందలి బయలు

ప్ర॥ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, ఇంద్రుడు మొదలగు దిక్పాలురు, బృహస్పతి, దేవతలు, ఋషులు.

విష్ణు— (బ్రహ్మనుద్దేశించి) కుమారా! సరోజాసనా! ఎంతపనిఁజేసితివి.

తే. గీ. క్రూరదనుజుల నిరువురఁ ♦ గుతుకమునను
సృష్టిఁజేసియు వారికిఁ ♦ జెందరాని
వరము లొసఁగితి గద! త ♦ త్ఫలమె! సుమ్ము
యనుభవింపక తీరునే ♦ యపుడ నేల

తే. గీ. చేసినాఁడవుగద తప్పు ♦ చేతులార
అనుభవింపంగ వలసెమా ♦ కందఱమును
కాని కార్యంబు లొనరింపఁ ♦ గడఁగినావు
కడుపుచెడఁ బుట్టినాఁడవు ♦ గదరనీవు

బ్రహ్మ—(విచారముతో చేతులుజోడించి)

మ. చేసినాఁడను క్రూరదైత్యుల ♦ సృష్టిఁజేసియు తప్పులన్
చేసినాఁడను హీనబుద్ధిని ♦ చింతనొందఁగ మిమ్ములన్
చేసికొంటి మహాపరాధము ♦ చేతులారగ నాకు నే
చేసియున్నన దోసమెంచక ♦ శ్రీకరా ననుబ్రోవవే॥

(అని పాదంబులం బడుచున్నాఁడు)

ఈశా— పుండరీకాక్షా, నిష్ఠురంబులాడిన కష్టములు గట్టెక్కునా గతించినదానికై వగచిననేమి ప్రయోజనము! మీది కార్యమాలోచింపుము

విష్ణు— (ఆశ్చర్యము నటించుచు) ఎంతమాట.

సీ॥ జగములెల్ల సృజించి ♦ సత్యలోకమునేలు
నళినోద్భవుఁడు శతా ♦ నందుఁడుండ
పదునాల్గు భువనమ్ము ♦ పాలింపనిపుణుఁడౌ
యాదిత్యనాయకుం ♦ డాతఁడుండ
పాప పుణ్యంబుల ♦ పరిశీలనముసేయు
సంయమనీశుఁడు ♦ శమనుఁడుండ
వాయుదేవుఁడటుండ ♦ వైశ్వానరుండుండ
వైశ్రవణుండుండ ♦ వరుణుఁడుండ

తే. గీ. దైత్యనాయకునకుఁదగు యాతు ♦ ధానుఁడుండ
మిత్తి గొంగియ నడపగు ♦ మీరలుండ
మీదికార్యంబు యోజింప ♦ మించుశక్తి
గలదె! వటపత్రశాయికి ♦ గరళకంఠ

ఈశా — దేవా! ఎత్తిపొడుపు మాటలతో మమ్మగాఱించుట నీకు ధర్మముగాదు

విష్ణు — ఎత్తిపొడుపు మాటలాడుటకు నేనుగూడ దైత్యులచే పరాజయము గాంచి నవాడనే!

(బ్రహ్మ మహేశ్వర దిక్పాల యుతముగా నింద్రుండు చేతులుజోడించి)

దండకము

శ్రీమన్మహావిష్ణు దామోదరా నారసింహా బలిధ్వంసి విశ్వంభరా పుండరీకాక్ష నారాయణా కేశవా మాధవా పద్మనాభా హృషీకేశ కౌమోదకీనంద కాచక్రపాణీ మణీశంఖ శ్రీశార్ఙ్గధారీయు పేంద్రా ముకుందా మురారాతి గోవింద వైకుంఠ వాసార మానాథ రామాహరే మున్ను వేదంబులం బ్రోవ సంద్రంబునం జొచ్చి మత్స్యావతారుండవై సోమకుం జంప వాక్షీరవారాశి ద్రచ్చంగ దా ల్వేల్పులు న్వేల్పులుం గూడి పారిధింప కూర్మావతారుండవై నీవు మవ్వంపుఁ గవ్వంపు గట్టై పునస్స్వీ పునం దాల్పవా శ్రీవరాహావతారుండవై తొల్లి హేమాక్షునిం ద్రుంచి భూదేవినిం గావవా నారసింహావతారుండవై భక్తవాత్సల్య మేపార ప్రహ్లాదు రక్షింపవా। పూర్వకాలంబునం దల్ల చాగంపు బల్ రక్కసుండా బలీంద్రుండు స్వర్గాది ముల్లోకముల్ గొట్టి జృంభించియుఁ మమ్ము గాఱింపగా గుజ్జురూపూని మూడంజలన్వేడి పాతాళముఁ వానికిం జూపియున్ మమ్ము రక్షింపవా। కార్తవీర్యాది భూనాథులున్మత్తులై సాధులంగాసి నొంచింప రామావతారుండవై నీవు ముయ్యేడుమారుల్ కడుందిట్టవై వారలం ద్రుంపవా। నేడుమా పాలి దయ్యంబులై భూమి జన్మించినారయ్య సుందోపసుందుల్ మహాక్రూరదైత్యుల్ సహింపంగ లేమింక బాధల్ మమున్ గాచెదో లేక యీ మేరు పృథ్వీధరం బందె వాసంబు నెల్లప్పుడున్గూర్చెదో పాలలో ముంచినఁ నీటిలో ముంచినన్ నీదె భారంబటంచు న్మదిన్నమ్మి యున్నార మో దేవదేవా కృపాపూర్ణభావా నమస్తే నమస్తే నమస్తే నమః

విష్ణు — (ప్రసన్న వదనుఁడై)

తే. గీ. తలపఁ న్యుల చేనవ • ధ్యతను గాంచి
కామరూపులునల కామ • గాములగుచు
సురవిరోధులు సుందోప • సుందులలర
వారి వధియింప శక్యమే • వజ్రపాణి

అయినఁగొంచము యోచించెదఁగాక (అనియాలోచన సూచించుచు నేదియో స్ఫురించినటుల నటించుచు) కుమారా! శతానందా!

తే. గీ. ముజ్జగంబులఁగలయిందు ♦ ముఖులయొక్క
రూపలావణ్య విభవంబు ♦ లేపు మీఱ
నరసి తిలపరిమాణంబు ♦ నపహరించి
పొలఁతినొక్కర్తు కనుజగ ♦ న్మోహనముగ
సృష్టిఁజేసియు నిటనిల్పు ♦ శీఘ్రముగను

బ్రహ్మ— మహాప్రసాదము (అని నిష్క్రమించుచున్నాఁడు)

ఈశా—[బృహస్పతితో] ఆచార్యా చూచితివా గరుడధ్వజుని గడుసుఁదనము (గుండెలపై చేయివైచి) అబ్బ! ఎంతదీర్ఘాలోచన!

బృహ— గంగాధరా! తే గీ. హంసవాహనుఁడు సృజించు ♦ నప్పుడప్పు
డొక్కరిద్దరి క్రూరులౌ ♦ రక్కసులను
మనలఁగాఁచింపవారల ♦ వధమునంచి
శ్రీమహీశుఁడు నిదరీతి ♦ మొదటినుండి॥

దేవేం— ఆచార్యా: నీరజగిర్భునిపై నిందమోపెద వేల

తే. గీ. మూడుజగముల ముప్పది ♦ మూడుకోట్ల
దివ్యులను నేలుపాపియౌ ♦ దేవవిభుని
భాగ ధేయమె! యీరీతి ♦ పరిణమించె
ననుదినంబు సురులబాధ ♦ ననుభవింప॥

(ఈశానునివైపుఁదిరిగి) తే. గీ. చక్రపాణియె మనయెడ ♦ జాలిమాలి
దుష్టదైత్యుల నిపుడుఁ ♦ గుపుమనున్న
ననురసామ్రాజ్య మిఁకమీద ♦ ననుభవింపఁ
గల్గునే యెన్నడైనను ♦ గరళకంఠ॥

(అని విచారించుచు కన్నులనీరు తుడుచుకొనును)

ఈశ్వ— ఉ॥ ఇంకవిచారమేల! యమ ♦ రేశ్వర కంజదళాక్షుఁడిత్తఱిన్
పంకజ గంధినొర్తునలు ♦ వన్ సృజియింప నమ్మఁజెప్పుటన్

పొంకమడంప నోపుదితి • పుత్రులనంచు మదిందలంచెదన్

జంకెద వేల నీవిటుల • స్వర్గపురాధిప మేఘవాహనా

(అప్పుడు త్రిజగన్మోహినియగు స్త్రీతో బ్రహ్మ ప్రవేశించుచున్నాఁడు)

విష్ణు— (ఆశ్చర్యముతో నా స్త్రీనిఁ జూచుచుఁ దనలో)

శా॥ ఔరా చందనగంధి రూప మహహా • యీమోము చందంబు వ
హ్వారకెన్నవ సోయగంబు భళిరే • పాలిండ్ల బల్బింకము
ఝూరే కాంచనదేహ కాంతియరరే • జంఘోరుసౌరస్యము
య్యారె కన్నులపండువయ్యెఁగనని • యబ్జాత పత్రేక్షణన్

(ప్రకాశముగా బ్రహ్మనుద్దేశించి)

ఉ॥ ఎక్కడ నేర్చి నావుర • యీ లలనన్ సృజియింపఁగా నమీ
చక్కని మేని కాంతియును • జన్గవబింకము నాననాబ్జముల్
చొక్కపుఁ జెక్కుటద్దముల • సోయగమౌర! సిఱుంద సుందరం
బక్కజమయ్యెఁ జూచుటకు • నండజయానను హంసవాహనా॥

బ్రహ్మ— (చేతులు జోడించి) దేవా! మీకరుణా కటాక్ష వీక్షణములే యింతసఁగా
రణము

విష్ణు— [ఈశానునివైపు కన్నుగీఁటుచు] మహేంద్రా!

తే. గీ. అంగజుని గోపవహ్నిన • సంగఁజేయు
మిత్తిగొంగయె గుటకలు • మ్రింగుచుండ
తరుణిలావణ్యమును జూచి • దనుజులరయ
పారవశ్యము నందరే • వలపు మీఱి

అదియునుంగాక తే. గీ. దీనిమోహనాకారంబుఁ • జేరిచూడ
దైత్యులొండొరులనుఁబోరు • దనరకున్నె
యని పరస్పర హరణంబు • నమరకున్నె
ఏగవ నేటికి మనమింక • వజ్రపాణి

ఋషులు-బృహస్పతి— తథాస్తు! తథాస్తు!

దేవేం— పుండరీకాక్షా. మీయండనుండఁబట్టికదా! మేమీ గండంబులఁగడచుచుంటి

మి. లేనియెడ నీ విపదిన గండంబుల నుండి మమ్ము గట్టెక్కించువారెవరు? క్రీడలో మేటి మేరు భూధరంబులును మానససరోవరతీరంబులును పాలసుదిండులకు జొరఅశక్యము గాకుండుటచే నప్పుడప్పుడు మేమిందు తలదాచుకొనుటకు నెలవు గలిగినది. (కేలుమోడ్చి) దేవా! రక్షించినను శిక్షించినను మీదే భారము.

ఈశా—(తనలో) ఆహా! ఏమి యీ ఖగవాహనుని యుక్తిపాడుపుమాటలు! నే నీ కువలయేక్షణంగని గుటకలు మ్రింగుచుంటినట! మనమా! తొందరపడకుము. కాని కాలమగుటచే నోరెత్తుటకు వీలులేదు

బ్రహ్మ—సుందరీ! పురుషోత్తమునకు మ్రొక్కుము.

(అని జనార్దనుని వైపు జూపుచున్నాడు)

(విష్ణుమూర్తియు దిక్పాలయుతముగా దేవేంద్రుడును ఋషులునాసనములు డిగ్గి నిలుచబడుచున్నారు)

సుందరి—(విష్ణుదేవుని పాదములకు మ్రొక్కుచున్నది.

విష్ణు—(సుందరి తలపై జేయివైచి) విజయోస్తు విజయోస్తు.

తే.గీ. సన్నుతాంగిరో! పదునాల్గు ♦ జగములగల
యంగనా రూప విభవంబు ♦ లరసి యరుస
నజుడు తిలపరిమాణంబు ♦ నపహరించి
పూని నిర్మించె నిను జగ ♦ న్మోహనముగ॥

కావున తిలోత్తమ యను నామంబున జరామరణ వర్జితవై వర్ధిల్లుము,

(అంత కుసుమవృష్టి గురియుచున్నది)

బ్రహ్మ—అధోక్షజా! ఇంక నవశ్యకర్తవ్య మేమి?

విష్ణు—(తిలోత్తమ మెడపై జేయివైచి)

సీ॥ సుందరాంగిరో! నీవు ♦ నందనంబున కేగి
సుందోపసుందుల ♦ చందమరసి
మందానిలంబుల ♦ నందందు గానంబు
విందుగా వీనుల ♦ కందజేసి

డెందంబు చలియింప ♦ మందబుద్ధిని వారు
పొందుగా వ్యాకులం ♦ బొందజూచి
చిందర వందరై ♦ కందర్పు బారికి
పందలై వారలు ♦ సందుగొందు
తే.గీ. లందు వెదకుచు శరణంబు ♦ నందరాగ
నాకరి వలపు లెఱుంగ నీ ♦ కొకరి కీవు
దరికి జేరంగదీయుము ♦ దనుజ విభుల
కలికి నూది నాకర్షించు ♦ కాంత మట్లు॥

అంత

తే. గీ. అసుర లిఱువుర వేశ్యాల ♦ నలరు విల్తు
జారికిని ద్రోసి యొకకొంత ♦ వడికి మగుడ
నొక్కతావున వారల ♦ నుక్కడంప
మోహ పరవశులను జేయు ♦ మోహనాంగి॥

తఱువాత కాగల కార్యము గన్నులార గాంచగలవు పొమ్మ.

తిలో—మహాప్రసాదము (అని సభాసదులందఱకు నమస్కరించి నాలుగడుగులు వైచి వెనుదిరిగి)

తే,గీ. తోడులేకయె నేనెట్లు ♦ దుష్ట దైత్య
వరుల జేరంగ జనుదునో ♦ వారిజాక్షు

(నేపథ్యమునుండి మన్మథుఁడు) ఓ తిలోత్తమా!

విట విటీ సంఘములమీద ♦ వేటకాడు
వచ్చుచున్నాడు నీతోడ ♦ భయమదేల?॥

విష్ణు—(మన్మథు నుద్దేశించి) కుమారా! మీనకేతనా! ఈ కార్యమున నీవప్రమత్తుఁడవై యుండి కంటికి ఱెప్పతెఱంగున నీమెం గాచుచుండుము.

సీ॥ శూల విలోచను ♦ పౌరుషంబరచేసి
పార్వతిం గలపిన ♦ ప్రౌఢతనము

గురుసతీగమన త • త్పరత గల్గఁజేసి
చంద్రుని గుందించు • చతురవృత్తి
గౌతము పత్నిపై • కాంక్షను బుట్టించి
హరికోడిగావించు • నధిక నేర్పు
ధరణిజపై భ్రాంతి • దశకంఠునకుఁ గూర్చి
గంతు గొనఁగఁ జేయు • వింతచలము

గీ॥ ఎటుల సుందోపసుందుల • నొడఁ బ్రయోగ
మొనరఁజేసితో యీమెతో • జనియు నేడు
వారి వధియింప నీవు దే • భారమంత
గంధవహ రథారోహణ • కంజబాణ॥

మన్మ—(నేపథ్యమునుండి) సేవకుఁడందులకే నిరీక్షించుచున్నాఁడు

దేవేం— అయ్యా! గరుడధ్వజా! ఈమె స్త్రీ సహవాసము నపేక్షించుచున్నటుల గన్పట్టుచున్నది. కాన రంభోర్వసుల నీమెకు బాసటగా ననిపెద (యముని జూచి) దండధరా! తక్షణము రంభోర్వసుల నిటకు దోడ్కొనిరమ్ము!

యము— చిత్తము (అని నిష్క్రమించుచున్నాఁడు)

బృహ— ఋషులు— త్రిమూర్తులారా! మేము కాలకృత్యములం దీర్చికొనవలయు సెలవొసంగుఁడు

విష్ణు— మంచిది. పోయిరండు.

బృహ—ఋషులు— (నిష్క్రమించుచున్నారు)

(అపుడు రంభోర్వసులతో యముఁడు ప్రవేశించుచున్నాఁడు.)

రంభోర్వసులు—(త్రిమూర్తులకును దిక్పాలసమేతముగా నమరేశ్వరునకు నమస్కరింతురు)

విష్ణు— విజయమగుగాక. విజయమగుగాక.

దేవేం— రంభా! ఊర్వశీ మీరిరువురు తిలోత్తమకు బాసటలై యామె చెప్పిన చొప్పున వర్తింపుఁడు.

రంభోర్వసులు— మహాప్రసాదము.

బ్రహ్మ — తిలోత్తమా! ఆలస్య మెందులకు

(రంభోర్వశీ తిలోత్తమల నాట్యము)

నాట్యానంతరము నిష్క్రమణ

విష్ణు — శతానందా! గంగాధరా! మేఘ వాహనా!

తే. గీ. మనతిలోత్తమ నెఱజూపి • మన్మథుండు
దుష్టదైత్యుల నిఱువుర • దునుమగలడు
పగవనేటికి మనమింక • ప్రమద మెసగ
నమర నగరంబునకు వేగ • నరుగవలయు

రందుపోదము.

[అని అందఱు నిష్క్రమింతురు]

చతుర్థాంకము.

ద్వితీయరంగము-అమరావతియందలి బయలు.

ప్ర॥ బ్రహ్మ

బ్రహ్మ — (విచారించుచు)

సీ॥ అంచతేజీనెక్కి • యలరారు గజయాన
నత్తుల జూచిరే • హంసలార
వెలిచాయ కోదమరా • చిలుక నేలెడుచాన
దిలకించిరే మీరు • చిలుకలార
మొలకచందురు దాల్చు • మోహనాంగినిమీరు
రహిఁగాంచిరే చకో • రంబులార
కవిజనా వనమవః • కల్పభూరుహమును
బరికించిరే పాద • పంబులార

తే గీ. వాణి నాముగ్ధకోకిల ♦ వాణిఏల
వేణి గాంచితిరే మీరు ♦ పికములార
పద్మపీఠిక గొలువుండు ♦ పద్మగంధి
శారదను గంటిరే మీరు ♦ సరసులార

అహా! ఏమిది! ఎవరును బదులుపలుకరు నేనెంత యదృష్ట విహీనుఁడను పిపీలికాది బ్రహ్మాత్ముపర్యంతము నాయెడ కోపమే హా!

(అని మూర్ఛిలును)

(అంతట బ్రహ్మను వెదకుచు సరస్వతి ప్రవేశించును)

సర—

సీ॥ శాపవిముక్తయై ♦ సతివచ్చిన దటంచు
దెలుపరే నాధుతో ♦ చిలుకలార
శాపవిముక్తయై ♦ సతివచ్చిన దటంచు
విభునితో నాడరే ♦ పికములార
శాపవిముక్తయై ♦ సతివచ్చిన దటంచు
నజునితో నుడువరే ♦ హంసలార
శాపవిముక్తయై ♦ సతివచ్చిన దటంచు
సఖునితో జెప్పరే ♦ సరసులార

తే గీ విరహమున కోర్వలేను నీ ♦ వెలదియనుచు
రమణుతో బల్కరె చకో ♦ రంబులార
కాలయాపన సైపదీ ♦ కాంతయనుచు
పతికి వచియింపరే పాద ♦ పంబులార

(అని యిటునటుదిలకించి విభుంచినిగాంచి కౌఁగలించుకొని నేదదేవ!) నాధా! వృధా విచారమేల?

బ్రహ్మ— (సంతోషముతో సరస్వతిని గౌఁగలించుకొని) దేవీ!

కం॥ కాకవిశాపంబునఁ భవ
దాకారము వృక్షమందు ♦ నణగించి మనో

వ్యాకీర్ణ దఃఖాకరమున
నానలపడి యెట్టులుంటి ♦ వంబుజవదనా॥

సతి—నాథా! నిరంతరము మిమ్ము ధ్యానించుచు దినమొకయుగముగా గడపితిని.

బ్రహ్మ — చెలీ! నీయందొక గొప్పతప్పిదముగలదు.


తే.గీ. కవులు గవులంచు వారల ♦ గారవించి
దరికి జేగుచునుందువు ♦ తత్ఫలముగ
చిట్టచివరకు వారిచే ♦ జిక్కి నీవు
కష్టములగాంతు వీరీతి ♦ కమలనయన॥

సర—దేవా! మీరంకను మాయ నెఱుంగకున్నారు.

సీ. కడుపార శ్రీహరి ♦ గన్న యదితిదేవి
కొండలోయల నేడు ♦ గుందుచుంట
విభుని వక్షంబున ♦ విలసిల్లు జలధి క
న్యక నేడు కానల ♦ నడలుచుంట
మగని సామేన న ♦ మరు భూధర తనయ
విపిన భూముల నేడు ♦ వెతలఁబడుట
నందనవనమున ♦ నడయాడు పౌలోమి
ఘోరాటవుల నేడు ♦ గుందుచుంట

తే.గీ. విప్రు శాపోప హతినేను ♦ విటపమగుచు
భువనమునమిమ్ము నెడబాసి ♦ పొగులుచుంట
కాలగతిగాక వేఱొండు ♦ గలదె! తలప
దాని తప్పింపగానేరి ♦ తరము నాథ॥

బ్రహ్మ—మోహనాంగీ! సుందోపసుందులొండొరులకు నేడు దారుణ సంగ్రామము జరుగ గలదు. గరుడధ్వజుండును మహేంద్రాది దిక్పాలురును జూచుట కేగుచున్నారు. మనముగూడబోదమురమ్ము. సంగతులన్నియు సవిస్తరముగా నెఱింగింతు. [అని నిష్క్రమించుచున్నారు]



చతుర్థాంకము

తృతీయరంగము.

భూలోకమందలి యొకానొక బయలు,

(వస్తాదు వెంకన్న విశ్రమించియుండగా నూతన యమకింకరులు ప్రవేశించుచున్నారు.)

1 యమకిం—అరే! ఎవఁడవురా! నీవు?

వ-వెం—అరే! గిరే! నీవు రా! యని యేక తవక ప్రసంగము జేసినచో మిమ్ముము క్కముక్కలు క్రింద నఱికి కాకులకు గద్దలకు వెయజేసెదను. జాగ్రత్త!

1 యమకిం—(రెండవ కింకరుని చెవిలో రహస్యముగా) వీఁడు మన రాక్షసులమంత ను మింగిపుట్టినవానివలె నున్నాఁడు. మనకన్న గండుమానిసి. అన్నం త పని చేయగలడు. సామంబుననే వీనిని సంయమనానికిఁగొంపోదము (ప్రకాశముగా వస్తాదు వెంకన్నతో) అయ్యా! కోపింపకుఁడు. తెలి యక తొందరపడితిని, మీజాతెద్ది!

వ-వెం—గొల్లలము.

1 యమకిం—(తనలో) ఆహా! పాడుబ్రహ్మ సృష్టి! వెఱ్ఱిగొల్లనికెంత విక్రమము! (ప్ర కాశముగా) నూతనయముఁడు దీర్ఘబాహుఁడు మిమ్ముదర్శింప కుతూ హలాయత్తచిత్తుండై యున్నాఁడు. మీరటకు విచ్చేసెదరా

వ-వెం—దీర్ఘబాహుఁడా వాని పేరు. చేతులుపొడుగుగా నుండుట చేతనా వాని కా పేరు కలిగినది?

2 యమకిం—అవునండి.

వ-వెం—పాతయముఁడేమైనాఁడు?

3 వ యమకిం—ఆడవులపాలైనాఁడు,

వ-వెం—క్రొత్తయమునకు మాస్నేహ మెందులకు కావలసివచ్చినది?

1 యమకిం—భూలోకంబునగల బలాఢ్యులలో నొకరుగదా మీరు! ఏదోపనియుండి మమ్ము మీకడ కనిపినాఁడు.

వ-వెం—ఇప్పుడు సమయముగాదని చెప్పుదు

1 యమకిం—(తనలో) ఔరా! ఏమి వీనిబింకము! ఈలాఁటివాని నెన్నడును మర్త్య లోకంబున మేముజూచియుండలేదు. కానిమ్ము! మేము ముగ్వురము వీనిని బంధించికొనిపోలేమా? (ప్రకాశముగా) అయ్యా! మర్యాదగా రండు! లేకున్న బంధించియైననుగొనిపోగలము

వ-వెం—(కోపముతో)

శా. ఏమేమీ యవలీలఁబట్టినను బం ♦ ధింపంగ మీకాని! నా!
సామర్థ్యంబెఱుఁగంగఁ జేతు నిలుడో ♦ ఖండాలమాంసాశనుల్
నామాహాత్మ్యము జెప్ప క్రొత్తయమునిజ్జా ♦ నాపాలికిందెందు సు
త్రామాద్యష్ట దిగీశులొక్కటగునవె ♦ త్రన్ మీజయత్రింబశుల్॥

(అని రక్కసుల ముగ్వురంజావమోదును)

రక్క—హా! హతోస్మి! హతోస్మి! [అనిపాఱిపోవుదురు]

(అంతలోరిఘారణనేత్రుండై దండధరుండగు దీర్ఘబాహుఁడు ప్రవేశించుచున్నాఁడు)

వ-వెం—(దీర్ఘబాహునిఁజూచి తనలో)వీఁడేకాబోలు క్రొత్తయముఁడు. వీఁడు చాలా భయంకర విగ్రహుఁడే! కానిమ్ము! చావనున్ననాకు భయమెందు లకు? (ప్రకాశముగా) అరే! ఎవఁడవురా నీవు!

దీర్ఘ—(తనలో)ఔరా! కింకరులు చెప్పినట్లు వీఁడు నాకన్న బలాఢ్యుఁడే. వీనినెట్లు గొనిపోగలను! భయపడినచో నేటితో నాకధికారాంతమే. ధైర్యమవలంబించి వీని నెట్లైన బంధింపవలయు (ప్రకాశముగా) నేనుక్రొత్తయముఁడను. నీకాయువుచెల్లినది.

వ-వెం—నాకా! నీకా!

దీ— నీబింకములు నాకడసాగవు తొందరపడకుము. నిన్నుఁగొనిపోవుటకేవచ్చితిని. [అని వెనుకంజవేయుచు భయపడుచు నిలుచుండును]

వ-వెం—అదినీతరముకాదు.

గీ. పాతయముఁడెన్ని మారులో ♦ పట్టనన్ను
యత్న మొనరించి ననుఁజూచి ♦ యడలిచనియె

శ్రోత్రియుఁడవు నీవెంత • సత్తువగల
వాఁడవో. చూతమిటురమ్ము • పాఱిపోకు॥

[అని లేచి, వెరఁజిపాఱిపోవుచున్న దీర్ఘబాహుని వెంబడించుచున్నాఁడు.]

(తెరపడును)

(మఱల నొంటరిగా దీర్ఘబాహుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

దీ—అకటా! నేను రాక్షసకులంబున జనించి సుందోపసుందుల నాశ్రయించి యెట్టెటో సంయమనీ పురాధిపత్యము సంపాదించితిని. ఇదియేమి కాలవైపరీత్యమో కాని కాలుండనఁగు నాకు మహాకాలుండై భూలోకంబున నీ విస్తామవెంకఁడు జనించి నన్ను చాలవేధించి సంయమనీపురంబుఁ జొచ్చి మధ్యయముండను నామంబున తత్పురాధిపత్యము వహించెను. అయ్యో! నా భోగమీక్షణమువఱకే కాబోలు (కొంచెము యోచించి తలపంకించుచు) నేనిప్పుడు సుందోపసుందులకడకరిగి వారికీయుదంతంబంతయు నెఱుఁగఁజెప్పి వారిచే వీనికి తగుశిక్షఁ జేయింతును గాక!

(అని నిష్క్రమించును)

[తెరవాలును]

చతుర్థాంకము.

చతుర్థరంగము.

భూలోకమందలి యొకానొక పట్టణము

(తెఱకిఱుప్రక్కలనుండి యిరువురు బ్రాహ్మణులు ప్రవేశించుచున్నారు)

మొ-బ్రా—ఒరే! రామసోమయాజీ! కరణంగారి యింటిలో నిన్న సప్తాహమయినదికదా. నీవు భోజనమునకు రాలేదు. కారణమేమి?

రా-సో—నిన్న నభోమార్గంబున దేవతా విమానములు వెళ్లుచున్నవని చెప్పకొనుచు ప్రజలు పరువెత్తుచుండఁ జూచుటకు నేనుకూడ వెళ్లియుంటిని.

మొ-బ్రా—కనఁబడినవా?

రా-సో—నాయనా కృష్ణావధానులూ! చెప్పిన నమ్మెదవో లేదో! చాలా మనోహరముగానున్నవి. నిన్న నీపాట్లకువిన్నైతే మాకన్నులకు విందైనది

కృ—ఆ విమానము లెందుకుపోవుచున్నవో కారణమేమైన గనుగొంటివా?

రా-సో—ఈమధ్య దేవాసురయుద్ధములో దేవతలు పరాజయము గాంచి మేరుగుహలలో గొందఱు మానససరోవర తీరమున గొందఱు దాగియుండిరట. రాక్షసులు సకలలోకంబులు జయించి యేకాతపత్రముగా నేలుచుండిరట.

కృ—అదియంతయు నాకు తెలిసినయంశమే. తరువాత.

రా-సో—బహుశా రాక్షసుల జయించుటకై యీ విమానములు పోనోపు.

కృ—అంతేకాని నిక్కమి మీరెఱుంగవు?

రా-సో—అంతకన్న నాకు తెలియను.

కృ—ఇంకా విశేషములు చెప్పు.

రా-సో—లోకములో వందకత్తెలందఱికి నువ్వుగింజంత పుట్టుమచ్చలు బయలు దేరినవట. తెలియునా?

కృ—అది విన్నాను. ఏకారణముచేతనో.

రా-సో—నాకును తెలియదు.

కృ—పాతయముఁడు క్రొత్తయముఁడు. మధ్యయముఁడు ముగ్గురుయములు బయలుదేరినారట నిజమేనా?

రా-సో—పాతయముఁడు యముఁడే! దేవాసుర యుద్ధానంతర మొక రక్కసుఁడు క్రొత్తయముఁడైనాడు వాఁడీమధ్య మనగొల్లవెంకఁడిని యమలోకమునకీడ్చుకొనిపోవ నెంచి భూలోకమునకురాఁగా వానినిఁబట్టి చావఁగొట్టి గొల్లవెంకఁడు యముఁడైనాఁడు. వాఁడే మధ్యయముఁడు.

కృ—చిత్రము. చిత్రము. మనగొల్లవెంకఁడుకూడా చివరకు యముఁడైనాఁడా! ఈ సంగతులన్నియు నీకెటుల తెలియుచున్నవిరా!

రా-సో—వార్తాపత్రికల మూలమున

కృ—ఇఁక దేవతలు రాక్షసులను జయించినచో మధ్యయమునిగతి యేమగును?

రా-సో—ఏమగును. అప్పుడు వానికేదోగొప్ప యుద్యోగమిత్తురు.

కృ—అందుకు వాఁడంగీకరించునా

రా-సో-- అంగీకరింపకున్న వాఁడు నరకబాధ ననుభవింప వలసినదే!

కృ— మునసబుగారింటిలో తద్దినము. వచ్చెదవా! శేరుబియ్యము దొరకును.

రా-సో— శేరుబియ్యమా! నేనురాను. ధుండీపురమున పోలేరమ్మ జాతరఁట. గొప్ప జూదమాడుదురు. నేనక్కడకుఁబోయెదను.

కృ— నీవెప్పుడును జూదరివే! పొమ్ము

(అని యిరువురు నిష్క్రమింతురు)


గద్య

శ్రీ భీమేశ్వర వరప్రసాదలబ్ధ కవితావిచిత్ర దిగవల్లి వంశపయః
పారావార రాకాసుధాకర కౌండిన్యసగోత్ర పవిత్ర
చతుర్విధ కవితా ధురంధర రాజనామాత్యపౌత్ర
శివరామమంత్రి పుత్ర సహజపాండిత్య సూర్య
నారాయణ నామధేయ ప్రణీతంబగు శ్రీ
తిలోత్తమయను నాటకపుష్పం
బున చతుర్థాంక దళము
సంపూర్ణము










శ్రీ

తిలోత్తమ.


పంచమాంకము



ప్రథమరంగము

నందనోద్యానవనము

ప్ర॥ రంభోర్వశీతిలోత్తములు



వృషభగతిరగడ

రంభ — చూడుమీదెస నోతిలోత్తమ ♦ సొంపు మీఱెడు చింతగున్నలు
వేడుకన్ గడుఁదావి నిచ్చెడు ♦ వింతవి. తల పూలపొన్నలు

ఊర్వశి — రాజవదనరో! బొండుమల్లెల ♦ రాశిరాజిలుచుండెఁ గాంచుము
జాజి జాజుల సౌరభంబెవ ♦ సారసారెకు నెంచు మెంచుము

రంభ — చారుసంపెగ పూలగడకను ♦ సారసంబుగఁ దోచుమదికిని
పారిజాతపు భూజమల్లదె ♦ వన్నెలొల్కెడు నయనములకును

తిలో—చెలియ నీదగు పేరుతో విల ♦ సిల్లునుండుగ నీయనంటులు
భళి భళీ! యటుఁగన్గొనంగదె ♦ బొరులంజను తేటిజంటలు

రంభ—భామవరుసగ దెల్పెదన్గను ♦ ఐకుళిమరుషీక కురువకంబులు
రోమశా, నఖరంజనంబులు ♦ రోహిణీ, యటరూషకంబులు

ఊర్వశి—మగువమదమునఁ జూడుకర్రిమముగ ♦ మాలతీ, సురసా, ప్రియాళిము
జగతిఁగోరిక వెల్ల వోసగెడు ♦ చారుసుందర కల్పసాలము॥

(తెరలో)

ఉ. అమ్మక చెల్ల! మందమల ♦ యానిలురాకకు మారుఢాకకున్
తమ్ములతోఁ బగంగొను సు ♦ ధాకరు కాకకు ప్రొద్దుపోకకున్
కొమ్మలఁజేరి తేనలు ♦ కోయిలమెక్కుచు వేయుకేకకున్
బమ్మరనైన జంకని స్వ ♦ భావము నేడిటు జంకనేటికో॥

తిలో—ఊర్వశీ! ఆ ధ్వని యెవ్వరిదే!

ఊర్వ—సుందుఁడో! ఉపసుందుఁడో. మన్మథుని బాంకిఁ దాళఁజాలక నిటు వచ్చుచున్నాఁడు.

తిలో—ఎందులకు?

రంభ—నిన్నాశ్రయించుటకు.

తిలో—(భుజములతో రంభను త్రోయుచున్నది)

(“అమ్మక చెల్ల” అను పద్యముచదువుచు సుందుఁడు ప్రవేశించుచున్నాఁడు)

(రంభోర్వసులు పూపొదరింట్ల డాగుచున్నారు)

తిలో—(రంభోర్వసులకై వెదకుటనభినయించును)

సుం—(తిలోత్తమన్గాంచి మోహాశ్చర్య నిమగ్నమానసుండై) ఆహా! ఏమియీ మంద యాన సౌందర్యము!

సీ॥ నిష్కళంకంబైన ♦ నీరజబింబమే
మోకాని యదికాదు ♦ ముదితమోము
చెన్నారుకాముక ♦ శృంఖలంబులో! కాని
యోజింప నవికావు ♦ యువిదకురులు

ఘన సుధా సంపూర్ణ ♦ ఘటములే మోకాని
తలపగా నవికావు ♦ తరుణిచనులు
పసమించి మెఱుఁగారు ♦ పద్మ ద్వయమె! కాని
చర్చింప నదికాదు ♦ చరణయుగము

గీ. సొగసుఁగుల్కెడు బంధూక ♦ సుమమె! కాని
చిత్తమున నెన్న నదికాదు ♦ చెలువ మోవి
ఔర! యీనారి సతిఁగాఁగ ♦ నందువాని
భాగ్యమెన్న వశమె! పద్మ ♦ భవునికైన॥

కం. కంబువు నేలెడు కంఠము
కంబువు నిరసించు నడక ♦ కంబముతో పయుగ్
కంబసిడి కాంతి దేహము
కంబుగదా దీనిపొందుఁ ♦ గలిగిన నాకున్॥

ఒకమారీమెను బలుకరించి చూచెదంగాక. (తిలోత్తమను సమీపించి ప్రకాశముగా)

ఉ. ఎవ్వరి దానవీవు హరి ♦ ణేక్షణ నీయభిధేయమెద్ది? నీ
వెవ్వని మేలుదాన విట ♦ కేటికి నీదగురాగతంబు నీ
వివ్వలనవ్వల న్వెదకె ♦ దెవ్వరికోసము చంచలాక్షు లిం
దెవ్వరుఁగానరాగు విన ♦ నెంతయుఁ గౌతుకమయ్యెఁ దెల్పవే॥

తిలో—(సిగ్గునటించుచుఁ దలవాంచి)

కం. చిత్తజుకై నెమకెద పురు
షోత్తము విధి విధిసృజింప ♦ సొగసుఁగులుకు నే
నుత్తమకాంతల లోనఁ ది
లోత్తమనా నొప్పుచుందు ♦ లోకాధీశా॥

సుందు—(తనలో) ఏమేమీ! చిత్తజునికై యీమె వెదకుచున్నదా? చిత్తజుఁడెవరు? మేము దిగ్విజయముసేయునపుడు వీఁడెటనుండెను? [ప్రకాశముగా] తిలోత్తమా! చిత్తజుఁడెవరు?

తిలో—[తనలో] వీఁడెంత బుద్ధివిహీనుఁడు. తన్నుఁదానే యెఱుంగకున్నవాఁడు. (ప్రకాశముగా) మనస్సునందు పుట్టినవాఁడు.

సుం—(తనలో) ఈమె చమత్కారముగా మాటలాడుచున్నదే! మనస్సునందు పుట్టినవాఁడెవఁడు? (ఆలోచించి) మనస్సునందు పుట్టునది కోరిక. కోరికయుఁ గామము నొక్కటే. ఔరా! ఏమి యీమె కుశాగ్రబుద్ధి! ఈ మందయాన నాయందు డెందమునిల్పి యానందనంబునకు రానొప్పు. (ప్రకాశముగా) తిలోత్తమా! ఇటురమ్మా. [అని చేయిఁబట్టుకొనఁబోవును]

తిలో—(తప్పించుకొనుచున్నది.)

సుం—(వెంబడించుచు)

సీ. పద్మసంభవుచేత • వరములందితి నేను
అత్యుగ్రతర తపం • బాచరించి
నిఖిలలోకంబుల • నిర్జితి దనుజుల
నాయాజ్ఞఁ బాలింప • నయము మీఱ
దిక్పాలయుతిముగా • దివిజేశ్వరునిఁ గొండ
గుహలకుఁ దోలితి • గొల్లనంగ
ధనమని పాతరల్ • ద్రవ్వించి నింపితి
బొక్కసంబుల నెల్ల • పుష్కలముగ
గీ. నసుర గంధర్వ కిన్నర • యక్షభుజగ
సిద్ధ సాధ్య విద్యాధరుల్ • జేరి కొలువ
జగము లీరేడుఁ బాలించు • శౌర్యధనుఁడ
నాసు నీడెవ్వరును లేరు • నళినవదన॥
శా. బాలా నిన్ను మదీయప్రాణముగనే • భావించి ప్రార్థింతు నిం
కేలా జాలము సేయఁ జూచెదవు నీ • వీరీతి శంకించుటల్
మేలా! తెల్పవె నీదు సందియము నే • మ్మింపగీర్తు దాసుండనై
తాళంజాల స్మరాగ్ని కీలలకిఁకన్ • తన్వీ! జగన్మోహినీ॥

సాంగు

సందియమేలా । ఓ బాలా ననుఁజేకొననీఁక ॥ప॥
కుసుమ సాయకు కోదండము చిల్క । కోపుల కర్పూర తిలక
చిగి కౌఁగిట వడివడి నను • బెదరు డిపియుఁబోవఁగదవె ॥ప॥

కమనీయాద్భుత గాత్రి ♦ కంజదళా యతనేత్రి
మరుమూలుపుల కోర్వఁజాల ♦ మద్దయాన పల్కవేల ॥సం॥
స్వర్గమర్త్య పాతాళంబుల నిన్బోలు మోహన గాత్రినిఁ గాంచితినే ముగ్ధగుమ్మా
చయ్యన కౌఁగిటఁ జేర్చిరతుల నన్నేలు కొమ్మా । నిలువవె । పలుకవె । నను దరిఁ జేర్పవె ॥సం॥

(అని చేయిఁబట్టుకొనఁ బోవును)

తిలో — (తప్పించుకొని దూరముగా నిలుచుండును)

సుం — (మరల వెంబడించును)

సీ. నందనోద్యాన సం ♦ తాన వృక్షచ్ఛాయ
విశ్రమింతము రావె ♦ బిసరుహాక్షి
మందాకినీ నదీ ♦ మహిత జలంబుల
క్రీడింత మిటురావె ♦ కీరవాణి
చింతామణీ భద్ర ♦ సింహాసనంబున
నధివసింతము రావె ♦ యబ్జవదన
వైజయంతస్థిత ♦ భర్మడోలికలందు
నూఁగుద మిటురావె ♦ యోలతాంగి
గీ. తెల్లయేనుగు పైనెక్కి ♦ వేల్పు వీటి
యందు విహరింత మిటురావె ♦ హంసయాన
వ్యోమ యానంబు నధిసించి ♦ భూప్రదక్షి
ణంబుఁ జేయుద మిటురావె ♦ కంబుకంఠి॥

కళ్యాణివృత్తము.

1. సారసేక్షణా । యిఁక । జాలమేలనే
కరంబుఁదాళఁజాల పడిన్ । గౌఁగిలీగదే॥

(అని మరల చేయిఁబట్టుకొనఁబోవును)

తిలో — 2. శూరశేఖరా । కతిఁ । జూడవేమిరా
కరంబుఁ గూర్తు మల్లియలన్ । సంతసింపరా॥

(అని తప్పించుకొని పూలుగుచ్చుచున్నది.)

సుం—(నిలచి పట్టరాని సంతోషముతోఁ జూచుచు) ఆహాహా. నేడుఁగదా ధన్యుఁడ
నైతిని!

తిలో—(పూలహారమును మెడలో వేయుచున్నది.)

సుం—వహ్వా! వహ్వా! వహ్వా!

3. మారుధాకసన్ | విను | మందయ్యానన్నే
భరింపఁజాల నింక నహా! ♦ బాధమాన్పవే॥

(అనిఁగదియఁబోవును)

తిలో—(నవ్వుచు)

4. రారసుందరా | నిల | తాలఁజేర్చవే
సురాంగ నా మనోధనమున్ | చూరఁగొన్నదే॥
(అని కన్నుఁగ్రామి ముందునడచి పూఁపొదరింటఁ డాగును)

సుం—[వెదకుచు నిష్క్రమించును]

[ప్ర॥ రంభోర్వశీ తిలోత్తమలు.

రంభ—చెలీ! ఊర్వశీ! మన తిలోత్తమ సుందని బుట్టలోఁ బెట్టినది.

ఊర్వ—ఇంకనెందరినిఁ బెట్టఁ గలదో!

తిలో—(రంభోర్వసులను భుజముతో గెంటుచున్నది)

[తెరలో]

సీ. పాంచ జన్యమువిని ♦ భయమంది యుండఁగను
పికరవంబున కేను ♦ వెఱచుచుంటి
శరపరం పరలకు ♦ జంకి యుండంగను
చల్లగాలికి నేను ♦ జంకుచుంటి
చండ భానునికైన ♦ చలన మొందియుండంగ
పండు వెన్నెలకు నే ♦ వగచుచుంటి
హరుని తేజమునకు ♦ నడలి యుండంగను
మరుని బారికి నేను ♦ బెఱచుచుంటి
గీ కత్తులకు నుల్కి యుండఁగ పూ ♦ గుత్తులకును
భీతిఁ జెందుచు నుంటి నా ♦ భీలగతిని

వింత కాలంబు ప్రాపించె ♦ చింతవొడమె
కాల మెల్లప్డు నొకరీతిఁ ♦ గడచునొక్కొ॥

తిలో—రంభా! ఈతఁడెవ్వరదే?

రంభ—ఉపసుందుఁడు గాఁబోలు.

("పాంచజన్యము" అను పద్యముఁ జదువుచు నుపసుందుఁడు ప్రవేశించుచున్నాఁడు)

రంభోర్వశులు—(పొదరిండ్ల డాగుచున్నారు)

తిలో—(పూలుగోయునట్లు నటించుచు)

ఉపసుం—[తిలోత్తమం గాంచి మోహాశ్చర్యములతో]

సీ. ప్రొద్దు జంటయు మించు ♦ టద్దమో ముద్దుల
మూటయో లేక నె ♦ మ్మొగ్గు మొగము
తమ్ములో మారుబా ♦ ణమ్ములో గండు మీ
నమ్ములో లేక నే ♦ త్రమ్ములొక్కొ
కావియో పవడంపుఁ ♦ దీవయో యమృతంపు
బావియో లేక కె ♦ మ్మోవియొక్కొ
చెండులో యపరంజి ♦ కుండలో గజనిమ్మ
పండులో లేక పా ♦ లిండులొక్కొ

గీ. భళిర! యీ నునుతళుకులు ♦ బెళుకు కులుకు
లీ బిగువు! యీ సువృత్తత! ♦ యీరసికత!
యీయొయ్యారము! యీసొగసు ♦ యీవికాస
మీ విలాసంబు లీకాంతు ♦ లెందుగలవు?

గీ. బోటిగాదిది సుగుణాల ♦ పేటిగాని
పేటిగాదిది రతనాల ♦ మూటగాని
మూటగాదిది సుమశరు ♦ ఘోటిగాని
ఘోటిగాదిది క్రొమ్మిమ్రించు ♦ తేటగాని॥

ఔరా! ఏమి యీమె చక్కఁదనము! [సమీపించి]

ఉత్సా—వారిజాక్షి నీదు పేరు ♦ వర్ణమెద్ది చెప్పుమీ
వేరి మేలుదాన విట్టు ♦ లేల నీవు రాగతం

చేకోసరంబుఁ బూతు ♦ విధువదన యిటువటన్
బారఁజూపఁగానరాదు ♦ పంకజాక్షు లేరుపక్ష॥

తిలో — [సిగ్గుతోఁ దలవాంచి]

ఉ॥ ఒకనజాడ్యనాథపురు ♦ షోత్తము పంపున వారిజాసనుం
డావటనన్సృజించెనిను ♦ నర్మిలిఁ గూర్పఁగ నేఁ దిలోత్తమన్
నీదయఁ గోరవచ్చితిని ♦ నేమముతోడ భజింపనిన్ను నీ
పాదములాన నన్నుఁ బుపు ♦ పాపుఫుఁ జేరిచియాదరింపవే॥

ఉ-సుం — ఆహా! ఏమి నాయదృష్టము! గరుడవాహనుఁడు విధింపహంసవాహనుఁడు నాకొఱకు నిన్ను సృజించెనా. [కొంచెము యోజించి] ఓహో! ఎట్లైన నమ్ముల సమాధానపరచుకొని మాయండనుండి పొట్టఁబోసికొనట కాపురుషోత్తముఁడు పన్నిన పన్నుగడగానోపు. అదియు మా కానందమే!

తిలో — [తనలో] మీయండ నుండుటయేఁ గాదు మీయంతముఁ జూచుటకే.

ఉ-సుం — సఖీ! తిలోత్తమా!

సీ. అమరేశ్వరుని భోగ ♦ మంతయు హరియించి
అగ్నిహోత్రుని శక్తి ♦ నవఘళించి
యమునధికారంబు ♦ నంతంబుఁ గావించి
సోకుమూకల జేరి ♦ ప్రుక్కఁబట్టి
పసమటిదొరకును ♦ భంగంబుఁ గల్పించి
గాలిదేవునిఁ గడుఁ ♦ దూలఁగొట్టి
నిధినాయకునిఁ బట్టి ♦ నిర్భాగ్యు నొనరించి
యష్టమూర్తిని సగ ♦ మబలఁజేసి

గీ. హంసవాహను వడవుల ♦ కనిపి విష్ణు
మూర్తిని సతంబు వటపత్ర ♦ మున వసింప
గా నొనర్చి యదేవ్వ జ ♦ గంబులేలు
పురుష సింహుఁడ నవ్వేళఁ ♦ బొగడనేల॥

గీ. మూడు జగముల ముప్పది ♦ మూడు కోట్ల
దివిజులను జయించిన మహా ♦ ధీరుఁడనగు

నాను చెట్టఁబట్టితి వేని § మోదపులరఁ
గొఱంతయుండునె నీకిఁకఁ § గోమలాంగి॥

గీ మారుతుఁడో సరింప స § మ్మార్జనంబు
అంబుధీశ్వరుండే కల § యంపిఁజల్ల
యముఁడు కావలిఁగాయు నీ § హర్మ్యతలము
నన్నుఁ జేపట్టితేనియు § నళినవదన॥

(అని చేయిఁబట్టుకొనఁబోవును)

తిలో—(తప్పించుకొనుచున్నది)

శు-సుం—(వెంబడించుచు)

శా. రావే సుందరగాత్రి పద్మనయనా § రాకేందు బింబాననా
రావే! సారస కుట్మలస్తని! సఖీ! § రావేల బింబాధరా
రావే! చంపకనాసి! హంసగమనా! § రాజత్పదాంభోరుహా
రావే! కౌఁగిటఁ జేర్పవే! రతులనన్ § రంజింపవే! కోమలీ॥

సాంగు

కోసమేల నాయెడ | నోసి తిలోత్తమ
గాసిల నన్నిటు | గాఁజేయఁబెట్టెదు ॥కో॥
ఒక నిముసంబైన | నోర్వఁగఁ జాలనె
వికచసరోజ వి | శాల విలోచన ॥కో॥
ముద్దియ నిలువవె | మోమిటుఁద్రిప్పవె
నిద్దపు చెక్కిట | ముద్దొకటియ్యవె ॥కో॥
కట్టడి నేనని | కాంతదలంచిన
గట్టిగ నీబిగి | కౌఁగిటనొక్కవె ॥కో॥

గీ. ఓకనకాంగి సందియము § నొందెద వేటికి మానసంబునన్
నాకుల కాంతలెల్లను న § నారతమున్ గడుసంతసంబునన్
నీకనుసన్నలన్ మెలఁగి § నీకుపచారమొనర్ప నెంతయున్
పాకటలీల నేఁబనుతు § వారినినీకడ కీక్షణంబునన్

(అనిమఱల చేయిఁబట్టుకొనఁబోవును)

తిలో — తప్పించుకొని దూరముగా నిలుచుండును)

ఉ-సుం — త్రిశ్రగతి వృత్తము.

[1] మదగజగమనరో | పదునిడితివి శరములు | హృదయము నేయఁగఁ జొచ్చెన్
మరుఁడిచ్చెన్ | పంతము హెచ్చెన్‖
(అని గదియఁబోవును)

తిలో — (2) ఎదురఁగఁదగదు | గదియఁగఁ జనదుర | మదపడ! నీకిది వేగా?
గనవేలా | బాలురతా? ‖
(అని తప్పించుకొనును]

ఉ-సుం — (3) సుదతిరొదయఁగను | పదయుగము నంటెడి! యెదమదనానల మార్పన్
తమిఁదీర్పన్ | కౌఁగిటఁ జేర్పన్|
(అని పాదములం బడుచున్నాఁడు)

తిలో — (4) వదన విడువుమిఁక | పదములు తడయక | ముదమున రమ్మిఁక నేలన్
నెలఁతాలన్ | జేర్పను లీలన్‖
(అని ముందు నడచుచున్నది)

ఉ-సు — తిలోత్తమను వెంబడించుచున్నాఁడు)

ప‖ సుందుఁడు.

సుం — (తిలోత్తమకడ్డముగా నిలచి)

ఉత్సా — సారసాక్షి కంటఁబడక ♦ సంకటంబుఁ బెట్టఁగ
నేరమేమి చేసినాఁడ ♦ నెయ్యమొదవఁ దెల్పవే
మారుబారిఁ ద్రోయనన్ను ♦ మగువ నీకు న్యాయమే
వైరమూనియున్న నీవు ♦ బ్రతుకఁగలనె! నేనిఁకన్‖
(అని కౌఁగిలించుకొనఁబోవును)

ఉ-సుం — (క్రోధముతో సుందుని గెంటుచు)

ఉ. ఓరి మదాంధ! నీవిటుల ♦ నుచ్చము నీచ మెఱుంగకే మదిన్
చూఱఁగొనంగ నెంచెదవె! ♦ సోదరు పత్ని మనోధనంబు నె
వ్వారలు మున్నొనర్చిరిటు ♦ బాలిశ! నీకిది శాస్త్రచోదితా
చారము కండకావరము ♦ చయ్యనఁ దెల్పర దానవాధమా‖

సుం — (క్రోధాశ్చర్యములతోఁ దనలో) ఏమి వీనికావరము! నేనువరించిన కాంతను మదోన్మత్తుఁడై తాను వెంబడించుటయేకాక మీఁదుమిక్కిలి నన్ను కొఱల బఱచుచున్నాఁడు! కొంచెము మందలించి చూచెదంగాక. (ప్రకాశముగా)

ఉ. తమ్ముఁడ వింటిగాదె మును ♦ తండ్రి సమానుఁడు జ్యేష్ఠుఁడంను నీ
విమ్మెయి నీతిమాలి యిపు ♦ డిచ్చెలి మత్సతి మాతృతుల్య నా
తమ్ముల విల్తు మాయలకుఁ ♦ దద్దయుఁజిక్కి కలంతు వేటి న్యా
యమ్మిది! శాస్త్రచోదిత మె ♦ యారసు వింతయు మానసంబునన్॥

ఆ.వె. కామమెంతయున్నఁ ♦ గాంచ వేవావియు
వరుసఁగనులుఁదఱచి ♦ పౌరుషంబు
వీడు మింక నీవు ♦ వీసకు ధర్మంబు
మన దిగంత కీర్తి ♦ మాపకయ్య॥

ఉ-సుం — (తనలో) ఆహా! వీని క్రూరంగనీతులు! నేను వరించిన కాంతనెల్లైన హరింపఁదలంచుటయేకాక వావివరుసలనెన్నక యధర్మవృత్తిని సంచరించు చుంటినని నన్నుమందలించుచున్నాఁడు. (కొంచెము యోజించి) కానిమ్ము. సోదరుండగుటచే వీనిని సామోపాయంబుననే మఱలింపవలయు (ప్రకాశముగా) అగ్రజా!

తే.గీ. వావి వరుసలుఁ దలపక ♦ పోవలేదు
ధర్మమార్గంబు నెప్పుడుఁ ♦ దప్పలేదు
మనదిగంత యశంబును ♦ మాపలేను
వనిత నవివాహిత నుదీని ♦ వలచినాడ॥

దీని దోషమేమిగలదు? మఱియు

ఉ. అన్నవు తండ్రిసామ్యుఁడవు § నారయ తమ్ముని బుత్రుకైవడిన్
మన్నన సేయు చుండుటయె § మర్యాదఁబ్రోచుటో యొప్పఁగాని నీ
వెన్నఁగ నీతిమాలియిటు § లేను వరించిన సన్నుతాంగి నీ
కన్నను గోరధర్మమునకో § కాముకివై తలపోయ వింతయౌన్॥

సుం — తమ్ముఁడా మున్ముందీమెను నేను వరించితిని. నీకు వదినెకాఁగలదు.

ఉ-సుం — అగ్రజా! మున్ముందీమెను నేనే వరించితిని మీకు మఱదలు కాఁగలదు.

సుం— (కోపముతో) ఛీ! మూర్ఖా!

పంచచామరము.

దురాత్మ నీతిమాలి నీవు • దోషమంచు నెంచకే
వరించి సుందరాంగి జెట్టఁ • బట్టఁ గోరుచుంటివా
శరంబుఁ జూడు దీననిన్ను • సంగరాంగణంబునన్
శిరంబు నూడఁ గొట్టి డొక్కఁ • జీల్చి వైతుఁ జూడరా॥

ఉ-సుం— (కోపముతో)

పంచచామరము.

శరంబుఁ బూనివింట నీవు • సంగరాంగణంబునన్
శిరంబు నూడఁగొట్టి డొక్కఁ • జీల్చి వైతువౌర! ము
ద్గరంబుఁ జూడు దీననిన్ను • గండడంచు వాఁడనే
దురంబునందు నిల్చి నీదు • దోర్బలంబుఁ జూపరా॥

సుం—ఛీ! మూర్ఖా! "కామాతురాణాం నభయన్నలజ్జా" అను నార్యోక్తి ననుసరించి లజ్జాభయంబులు వీడియున్నాడవు

మత్తకోకిల.

సోదరుండవటంచు నెంతయుఁ • జూచు చుండఁగ నీక్రియన్
మీదుమిక్కిలి ప్రేలుచుంటివి • మేనలుంగక యీవృథా
వాద మేలర! నిల్చిపోరర • వహ్వరే యన లోకముల్
నీదు పౌరుష మేదిచూపర • నీతిమాలిన రక్కసీ॥

ఉ-సుం—ఏమేమీ!

సుగంధి—నీతిదూరుఁడంచు నన్ను • నిందసేయు చుంటివా
భీతిలేక నీవు నాదు • విక్రమంబుఁ జూతువా
మాతిమీద మీసమున్న • ముందు నిల్చి పోరరా
చేతఁగాకయున్న వేగ • సిగ్గుఁజెంది పాఱరా॥

సుం—నీచా! చచ్చితివిరా!

[అని బాణము విడుచు చున్నాఁడు]

ఉ-సుం — తుచ్ఛా! చాలితివిరా.

(అని ముద్గరంబు విసరుచున్నాఁడు)

(సుందుఁడు మూర్ఛితుఁడై నేలఁగూలుచున్నాఁడు)

ఉ-సుం — (విచారముతో సుందుని మేనిపైఁబడి)

సాఁగు

ముఖారి

అగ్రజా। గతించితే। అకట నన్ను వీడితే। అకటనన్ను వీడితే।

నీ వకటనన్ను వీడితే ॥అ॥

నీకు స్వల్పాయువు। నీచుఁడజుఁడు కపటవృత్తి। నేకతమున

నొసఁగినాఁడో। యేఁగనుఁగొందుఁన్ ॥అ॥

చేతులారఁజంపుకొంటి। చెనటినగుచు నిన్ను నేను

నీతి విడిచినాతికొరకు। పాతకుండ నైతిహా ॥అ॥

[లేచి కన్నులనీరుఁదుడుచుకొనుచు తిలోత్తమ నవలోకించి] ఓసీ! తిలోత్తమా! పాపాత్మురాలా! నీకతంబున నాసోదరునిఁ జేతులారఁజంపుకొంటి నిపుడైన నాపైనీకు పరిపూర్ణకటాక్షముదయించినదా! (అని తిలోత్తమనుగదియఁబోవును)

సుం — [క్రోధముతో దిగ్గునలేచి యుపసుందునిగాంచుచు]

ఉ ఓరి కిరాతి! తుచ్ఛ! జడ! యోరి మదాంధుఁడ! యోరిద్రోహి! న
న్నీవ రణంబునన్గెలువ నీకగునే! తలపోయ, తొయ్యలిన్
జేరఁగ నీకు శక్యమొకొ జీవముబొందిని నుండ నాకు నో
కూరిరమదీయ ప్రాణహతిఁ గూలఁగ నేసెదఁగాచుకొమ్మికన్॥

ఉ-సుం — (తనలో) వీఁడులేచి మఱలశాకర్షుఁగల్పించుచున్నాఁడే! అయ్యో! కొట్టిన దెబ్బ మఱల లేవకుఁడనైనఁగొట్టనైతినిఁగదా! [ప్రకాశముగా] సోదరా! వృథాప్రాణంబుల నేలఁబోఁగొట్టుకొనియెదవు! నీతిఁగలిగి యావలకుఁబొమ్ము.

సుం — ఛీ! దురాత్మా! చచ్చితివిరా (అనిబాణమును విడుచుచున్నాఁడు)

ఉ-సుం — హా! (అని మూర్ఛితుఁడై నేలఁగూలుచున్నాఁడు)

సుం — (విచారముతో నుపసుందుని మేనిపైఁబడి)

చ. ఘనభుజ! నీవు నేను చిన్న • కాలము క్షీరము నీరవట్టు లన్
దనరఁగ నేకతన్ మెలఁగి • తామరసాక్షు ముఖావరాళిన్
అని మొనఁబోరఁ దోలి విభు • ధాయులు మెచ్చ జగంబు నేలుమన్
కొనకొక యాడుదాని మిష • కూలిమి బాసితి వయ్య తమ్ముఁడా॥

ఉ. ఆలము సేయ నేల మన • మాగ్రహమందియు నొక్కరొక్కరై
జాలి వహింపకే నిను బ్ర • చండ క్రుధావలితుండ నౌచు శా
గాలినిఁ గొట్ట నేలఁ దగు • నయ్యెను మున్ గనకుండ నేలపై
వ్రాలియు నీవు పెద్ద నిదు • రన్ గని యుండుట ముగ్ధతమ్ముఁడా॥

చ. పొడమితి మొక్క గర్భమున • భూరిభుజా బల కోపి సన్నుమన్
బడిసితి మొక్క యొజ్జకడఁ • బండితు మెప్పడు నొక్క రయ్యనే
గుడిచితి మొక్క కంచమునఁ • గూడి చరించితి మొక్క రీతిగా
విడువఁగ నొంటి వన్నిపుడు • వేడుకఁ బుట్టెనె నీకు తమ్ముఁడా॥

(అని కన్నుల నీరు తుడుచుకొనుచు) అకటా! పాపురాలి యెంత మోసగించెను! (క్రోధముతో) ఓరీ! శతానందా! మాకు చావులేకుండ వరంబొసంగితివే! ఏమిరా యీ మోసము! నిన్నుఁ బట్టి కట్టి తెచ్చి చావఁగొట్టి నా తమ్ముని పునర్జీవితుఁ జేసికొనక మానుదునా (తిలోత్తమ నవలోకించి) ఓసీ! వెలటా! మాయిరువురను గన్నఁ బ్రేమి వశీకృతులం జేసికొని మాకు పరస్పర వైరము పాదించితివా! చేతులార నా తమ్ముని నేఁ జంపుకొంటి నిప్పుడైన నాకోరిక దీర్పకున్న నిన్నుఁ గూడ యమసదనంబున కనిపి నేఁ గూడ నిన్నటఁ గలసికొందును.

(అని తిలోత్తమను సమీపించుచున్నాఁడు)

ఉ.సుం — (క్రోధముతో దిగ్గున లేచి)

డైలాగ్

ఉ.సుం — జో-రా

రా-రా! అని మొననిను । నతికెద
నగ్రజ-ఖడ్గమునన్
దురంబునను నీ । శిరంబు నడి సం
హారం చెదన్ ఘోరంబునగను నేన్॥

సుందు— రా - రా - క్రూరా

ఉ-సుం— నిలుమీ | యెదుట౯

సుందు— కూళ! మదాంధుఁడ | జాలము సేయక

ఆల మొనర్పఁగ | గడఁగుము రా

ఉ-సుం— శీల మె తమ్ముని ! యాలినిఁగోరట

బాలిశ! నీకిఁక | కాలము చెల్లెను

సుం— నిలుమీ | తులువా | మదమడఁతు౯

ఉ-సుం— పలువా | పలుకఁగ | సులభమురా

సుం— చోరా! రా రా

ఉ-సుం— పోరా | క్రూరా

సుం— సమరం | బొనర్పన శక్తుఁడవా

ఉ-సుం— సమసితి వీవిఁక | సమరమున౯ ||

సుందు— నీచా! చచ్చితివిగా (అని బాణము విడుచుచున్నాఁడు)

ఉ-సుం— తుచ్ఛా! కూలితివిరా! (అని ముద్గరంబు విసరుచున్నాఁడు)

(ఇరువురు నేలఁగూలుచున్నారు)

(పుష్పవర్షము కురియుచున్నది.)

రంభోర్వసులు— (పూపొదరిండ్లనుండి గడగడవడంకుచు బయటికివత్తురు)

తిలో— రంభోర్వసులారా! మనకార్యము నెఱవేరినది. ఇంకఁబోవుదమా!

రంభ— తిలోత్తమా! పాపము! సుందోపసుందుల వలపించి యిరువురకు పరస్పర వైరమాపాదించి చిట్టచివరకు వారిప్రాణంబులుఁగూడ నీపొట్టనుఁ బెట్టుకొంటివిగదా! ఎంతపాపమొడిఁగట్టుకొంటివి!

ఊర్వ— రంభా! పైశాచగణంబులఁ జేరైన వారి మేనుఁబొందకమానరుసుమా!

తిలో— (గెంటుచు) ఛీ! నారాయణుఁడు త్రిమూర్తులిటువచ్చుచున్నారు.

(ప్ర॥ త్రిమూర్తులు, దిక్పాలురు, జయంతుఁడు, బృహస్పతి)

తిలో— (విచారముతో విష్ణుదేవుని పాదములంబడి)

తే. గీ దేహము పవిత్రమైయెడ ♦ దిగులువోవ

సోఁగ సుందోపసుందుల ♦ స్పర్శనమున

నెవరిఁ జేసట్టు దాననే ♦ నీ ప్రసాదంబుఁ
గలుగఁ జేయుడు నేరికి ♦ కలుష హారణ॥

ఉ. ఎక్కడికేగుదాన నిఁక ♦ నెవ్వరు నాకిఁకఁ గల్గుదిక్కు నే
రక్కటికంబుఁ జెందిన నను ♦ నాదరమొప్పఁగఁ జూచువారు న
న్నక్కునఁ జేర్చి ముద్దుఁగొను ♦ నమ్మయు నయ్యయు నీవెగావె! నా
దిక్కును బ్రోవఁ గావఁ గదవే ♦ దీనజనావన పక్షివాహనా॥

విష్ణు — (లేవనెత్తి) తిలోత్తమా! ఎందులకీ విచారము.

తే. గీ. అచ్చరల లోన నీ విఁక ♦ నగ్రగణ్య
వగుము నలరారుచుందువు ♦ యబ్జవదన
నిన్నుఁ దలఁచిన యంతనే ♦ నిర్జరులకు
దుష్ట రాక్షసబాధలు ♦ తొలఁగి పోవు॥

(ఈశానుని వైపుఁ దిరిగి) శంకరా! శత్రువులు నశించిరి. మనకోర్కెలెల్ల నీడేరినవి. ఇంకఁ గావలసినదేమున్నది?

శంక — (విచారము సూచించుచు)

తే. గీ. దిగ్గజము లాయుధంబులు ♦ తేజులకట
పట్టనిడికొని నారయ్య ♦ పాలసుదింత్లు
మాపురంబులు శిథిలమై ♦ కాపురములు
గ్రద్దలకు కాకులకు జంబు ♦ కముల కసఘు॥

విష్ణు — మహేశ్వరా! అన్నియు నెప్పటియట్ల నుండుఁగాక. తరువాత

శంక — అధోక్షజా! చతుర్దశభువన నాయకుఁడవగు నీచరణారవింద మరంద సేవ నానందముదప్ప మాకేమికావలయు. అయిన నిట్లగుఁగాక.

తరల — జగములేలెడు భూరిసత్త్వులు ♦ సర్వసంపదలందియే
వగనుఁ జెందక ధర్మవృత్తిని ♦ బాలనం బొనరించుతన్
నిగమవేదులు మానిసర్యులు ♦ నిండుమోదముతోడుతన్
దగభజింపుడు మిమ్మునెప్పుడు ♦ తద్దయున్ సుఖియించుతన్

విష్ణు — తథాస్తు తథాస్తు!

భరతవాక్యము

మంగళమహాశ్రీవృత్తము


బ్రహ్మ—శ్రీవిభుఁడు దుర్జనులఁ । బెండికృపసజ్జనుల । చిక్కులెడబాపెడును గాతన్
భూవరులయాజ్ఞలను । బొంగుచు మెలంగుచును । భూజనులు వర్ధిలెడు గాతన్
భావమున నెంతయున । పారముదమందఁ బ్రజ । పాలనము సేయుత మహీశుల్॥
శ్రీవనిత పేదలను । జేయుదరిఁ జేరిచిఱ । జీవులుగ మంగళమహాశ్రీ॥

అందరు — తథాస్తు! తథాస్తు!

గద్య

ఇది
శ్రీ [illegible]శ్వర వరప్రసాదలబ్ధ కవితావిచిత్ర దిగవల్లి వంశపయః
[illegible]పారావార రాకాసుధాకర కౌండిన్యసగోత్ర పవిత్ర
చతుర్విధ కవితా ధురంధర రాజనామాత్యపౌత్ర
శివరామమంత్రి పుత్ర సహజపాండిత్య సూర్య
నారాయణ నామధేయ ప్రణీతంబగు శ్రీ
తిలోత్తమయను నాటకపుష్పం
బున పంచమాంక దళము

సర్వము సంపూర్ణము



BCI



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA110B155
పుస్తకం పేరు	తిలోత్తమ
తారీఖు	26/10/24
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	111
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CI, BCI
లేని పేజీలు	NO
తయారు చేసినది	Haseema
పేజీలు విడదీసినది	Haseema
స్కాన్ చేసినది	Heena
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good